REGISTERED No. 1118.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౨ Vol. 22

చెన్నపట్టణము 1935-వ సం॥ జూన్ నెల 7-వ తేది శుక్రవారము
(యువనామసంవత్సరము జ్యేష్ఠమాస శుద్ధ షష్ఠి)
MADRAS FRIDAY 7th JUNE 1935

సంచిక ౫౭ No. 57

ఆంధ్రదినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పాఠకులవారికి		
సంవత్సరమునకు	24	0	0
అఱుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
అఱుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీవారిద్వారా తీసికొనువారికి నెల 1-కి రు. 2 మాత్రమే

వారపత్రిక
సంవత్సరపు చందా [illegible]
వారపత్రిక సంవత్సరములు [illegible] చందాదారు కంపబడును

సంవత్సరాదిసంచికలు

దినపత్రిక చందాదారులకు	1 0 0
వారపత్రిక ,,	1 0 0
చందాదారులు కానివారికి	2 0 0
సంచికల నంపుటకు తపాల ఖర్చులు ప్రతి 1-కి	0 6 0

బారతి
సచిత్రమాసపత్రిక

సంవత్సరపు చందా	6 0 0
అర్ధసంవత్సరపు చందా	3 0 0
విడిపత్రిక	0 8 0

మోహినీతైలము

5 తులా నూనె గల సీసా 1-కి 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది మనఃపరిశ్రమము చేయువిద్యార్థులు స్త్రీదర్శ ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహలావణ్యములకు ప్రాపకులకు మనోహరముగ పెంచి కాపాడును. ఈ తైలమునందు గల రమణీయమగు సువాసన చెప్పనలవిగాదు. తలకు రాచి దువ్వుకొనిన, ఇరుగుపొరుగు వారలకు కూడ పరిమళము వ్యాపించును. తల లో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారుచేయించి వేలకొలది సీసాల విక్రయించి మెప్పు బడసియున్నాము. వేయేల, ఒకసారి పరీక్షించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో
బొంబాయి—మదరాసు

అమృతాంజనం డిపో

తామరమందు

ప్రస్తుతపు "రాజారాణి" గుర్తుల గల మందులను జూచి మా మందే యని పొరపడకుడు.

ఇదివరలో "రాజారాణి" గుర్తు గల మా తామరమందును మనదేశములో నెఱుంగనివా రుండరు. అట్టిదానిని ప్రస్తుతము మా నూతన "సూర్యోదయము" గుర్తు మూడురంగులతో ముద్రించి అమ్ముచున్నాము. పై ట్రేడ్‌మార్కు గుర్తులలో మార్పేకాని మందులో మార్పేమియు లేదు. మామందు నుపయోగించువా రందరు ముఖ్యముగ గమనింపవలసిన దిదియే.

అమృతాంజనం డిపో. బొంబాయి, మద్రాసు, రంగూన్, కలకత్తా.

వారపత్రిక చందాదారులకు తప్పక చందా పంపబడును

సంవత్సరపు చందా రు. 1-0-0

తేలుమందు

వెల సీసా 1 కి రు 0-8-0

తేలుకాటువలన అపాయము లేకపోగాని విశేషబాధ గలదు. తేలుకాటువలన విషము నత్తురులో ప్రవేశింపదు. బాధ నరములవెంట పెద్దసరముదగ్గరనుండిలాగుట ప్రారంభించును. కుట్టినచోటును బండపోరునటులు చేసిన, బాధ తగ్గును; ఈ చూపకము నశేషులు పరిశీలించిరి. ఇది మిగుల ఘాటు గలిగి నీటిపలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరువిరడా గల సీసాలో మందు పోయబడినది. కుట్టినచోట కొంచెము మందు పోసిన, బాధ మాయ మగును. మందును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనగలచున్నను, ప్రతియింట నుండవగినది.

అమృతాంజనము డిపో,
మదరాసు, బొంబాయి.

ఔషధములు

ఆర్షరసాయనశాల, ముత్యాల ఆయుర్వేదవైద్యశాలకునిలయము

ఈశ్వర్సు రత్నపురుష
(రిజిష్టర్డు)

శుక్లనష్టము తగ్గించి కండపుష్టి, బలము, రక్తము, వీర్యము వృద్ధిచేయును. 20 రోజులకు రు 1 కట్లాగుచితం.

(ఈశ్వర ఫార్మసీ, పాలకొల్లు)
(22-2)

పాలసుగంధిలేహ్యము

సవాంతేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, క్లీబత్వములు మొదలగువాటికి రామబాణము. 20 తులముల డబ్బి రు. 1—4—0. వి. పి. ఛార్జి వేఱు. 2 డబ్బీలు చాలును.

పి.సి.ఏ. అండ్ కో, ఆయుర్వేదసమాజం,
(6-2) పెరిదేపి—నెల్లూరుజిల్లా. 2

మానసోల్లాసినీ మాత్రలు

30 మాత్రలు 0-10-0
(పది అణాలు)

బలం కలుగును! మనః సుఖమగును!!
(పోస్టుఖర్చులు ప్రత్యేకము)

శరీరములో ఉష్ణాధిక్యమునకు కలిగిన వైత్యకారలకు తూర్పులు దివ్యౌషధము. అజీర్ణము, అరుచి, అపులింతలు, అగ్నిమాంద్యము, అతిదాహము, వెక్కిళ్లు, పర్యాయములయందు జలగుడుము, నెత్తిజలం, పార్శ్వశూలలు, తిరస్సు, గ్రేష్మ, అస్థులు మొదలగు వానియందు గలిగిన బాధలకు బాధలకు దేహమును నుంచి అరోగ్యమునకు తెచ్చును.

తూర్పులు తేయాకులతోడ్కలను పెంచి తూర్చును. ఇందు ఆరోగ్య కీటములు చేరక, బలుకుట కొరకు మనుటచేతను తరచు కొంచుకయు ఈవి నెమ్మదిగా, అకస్మాత్తుగా దాడిచేయుచు నిజము తెలియగలదు.

ఆయుర్వేద వైద్యనిలయము
ఎలమర్రు పోస్టు, నిడుదవోలు (తంజావూరు జిల్లా)
(150-2)

శ్రీ లక్ష్మీ జ్యూయెలరీ కంపెనీ
ఎన్నెని, లక్ష్మీనారాయణబాబారి
ప్రొప్రైటరు, బెజవాడ.
(7-2)

ది జనరల్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., అజ్మీర్

మద్రాసు బ్రాంచి ఆఫీసు

నోటీసు

మద్రాసులోని పదరు బ్రాంచి ఆఫీసు మద్రాసు జార్జిటౌన్ లింగ చెట్టివీధి యందలి 278 నెంబరుకు మార్చబడినదని యిందుమూలముగా అందరికీ తెలియజేయుడమైనది.

మద్రాసు. 15—5—1935
ఏ. రామచంద్రరావు, మేనేజింగ్ డైరెక్టరు.
[167-35]

జి. కన్నయ్య కంపెని,
ఇనుపపెట్టెల వ్యాపారం,
నెం. 137, బ్రాడ్వే, మణ్ణడికి సమీపం, మద్రాసు.

మా పెట్టెలన్నియు మేలైన ఇనుప రేకువేయబడి నిప్పుకు భయము లేక యుండుటకు ఫయర్ ప్రూఫ్ పెట్టెలున్ను, వివాహకాలములకు ఊపరేతొగమను ఇనుపబీరోలు, లోనిలర రేకుమాను పళకలు ఇమిడ్చి కాపలసినవారి ఇష్టప్రకారం తయారుచేసి సరసమైన ధరకు ఇవ్వబడును. మేము గవర్నెంటు బ్యాంకీలకున్ను, కోఆపరేటివ్ డిపార్టుమెంటు ఆఫీసులకున్ను, రైల్వే డిపార్టుమెంటు ఆఫీసులకున్ను, నాటుకోట నగరపు ధనవంతులకున్ను, ఇతర ధనవంతులకున్ను ఇంక అనేక ఆఫీసులకున్ను సప్లయిచేయుచున్నారము. (169-35)

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి బెజవాడ

పసిపిల్లలకు సమస్తవ్యాధులకును నిజముగ అమృతముతో సమానమైనట్టియు ఇదివరలో అనేక వేల పసిపిల్లలకు వాడబడి అమోఘములయిన గుణములను యిచ్చినట్టియు, "బాలసుధ," "రిజిస్టర్డు" అందరును వాడుట మంచిది. మూడు ఒకసెలకు పరిపోవు 50 మాత్రల సీసా 1 కి రు. 1-0-0 (2)
(5-2)

బసవపురాణము వెల 2-8-0

గ్రంథకర్త:-పాల్కురికి సోమనాథకవి పరిష్కర్త:-వేటూరి ప్రభాకరశాస్త్రి

పండ్రెండవ శతాబ్దమున వెలసిన శైవమతప్రతిపాదక మగు ద్విపదకావ్యము. ఇందు శైవమతోద్ధారకు డగు బసవేశ్వరునియు, తత్పూర్వులు తత్సమకాలీనులు నగు శివభక్తులయు చరిత్రములను సరసముగను, పాఠకులు మనసు కరగి తన్మయు లగునట్లుగను, కవి వర్ణించినాడు. గ్రంథమున మృదుమధురము లగు జానుదెనుగు పలుకుల జాలువార్చి రచనమున ముద్దులు గరియించినాడు. గ్రంథము భిన్నభిన్నమండలములకు జెందిన పెక్కుతాళపత్రమాతృకలతో పరిచూచి పరిష్కరింపబడినది. పాఠాంతరములు సూచింపబడినవి. పరిష్కర్త రచియించిన అమూల్యమగు పీఠిక (129 పుటలు) ఇందు గలదు. ఆకాలపుటపూర్వసారస్వతచారిత్రకవిశేషముల లెక్కకు మిక్కిలిగ నందు పరిష్కర్త యేర్చి కూర్చినారు. ఆధునికకవిపుంగవులకు కిది యత్యంతోపకారకము.

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల, నెం 7, తంబుచెట్టివీధి, మద్రాసు.

జ్యోతిషము

లకోటాప్రశ్నలు:- సీల్డ్ కవరు లోని 5 ప్రశ్నలకు ఫలితములు జీవితమీమచేవ్రాసి పంపుటకు రు. 1-5-0, సూక్ష్మ ఫలితం, సెలవారీ రు. 1-8-0.

నేమాని సోమేశ్వరశర్మ,
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, బాకిపాడు.
(12-2)

ఆయుర్వేదాంగశారీరశాస్త్రసంగ్రహము.

ద్వితీయఖండము ముద్రణమైనది.
వివరములకు:—
శ్రీమాన్ కవిరాజ ప్రతివాది
భయంకర కృష్ణమాచార్యులుగారు
ఆంధ్రవైద్యగ్రంథమాల
గవర్నరుపేట, బెజవాడ
(58-2) అని వ్రాయవలెను.

ఎం.ఎస్.ఎం.రైల్వేకంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లాండులో యిన్‌కార్పొరేటు కాబడినది.)

ఈ లైనుయొక్క దగువపెక్షలలోని స్టేషనులకు తమ సరకులను రవాణాచేయునట్టి వర్తకులకును, రైల్వేవారికిని, ఎక్కువ సన్నిహితసంబంధము యేర్పడియుండుటకుగాను, ఇప్పుడు క్రొత్తగా ఆసిస్టెంటు కమర్షియల్ మేనేజరుగాను నియమింపబడియున్నారు. వీరి హెడ్ క్వార్టర్సు బెజవాడలో నుండును.

మెయిన్ లైన్: మద్రాసునుండి విశాఖపట్టము బ్రాంచి లైనులు:
1. తెనాలి-చీరాల
2. తెనాలి-గుంటూరు
3. బెజవాడ-మచిలీపట్టణము
4. నడికుడి-భీమవరము
5. నిడదవోలు-నరసాపురము
6. నాగర్లకోట-కాకినాడ-కోటిపల్లి

కాబట్టి, ఈస్టేషనుల సమీపమందున్న వర్తకులు తమసరకులు, ఎగుమతి దిగుమతుల గురించిన విషయములో లోకల్ స్టేషనుమాస్టరుల ద్వారాగాని లేక స్వయముగాగాని బెజవాడయందున్న పదరు ఆసిస్టెంటు కమర్షియల్ మేనేజరుగారితో సంప్రదింపవచ్చును. కోకినాడలో ఆసిస్టెంటు కమర్షియల్ మేనేజరుగారి ఆఫీసుఉద్యోగులలో నొకరు వర్తకులవద్దకువచ్చి మాట్లాడెదరు.

సి. జి. డబ్ల్యు. కార్డన్,
చీఫ్ కమర్షియల్ మేనేజరు.
మద్రాసు, 30-5-35.

ముచ్చటైన 3-వ వారము

శ్రీ దుర్గాకళామందిరము, బెజవాడ

సాయంత్రం 6-45] ప్రతిదినము రెండు ప్రదర్శనములు [రాత్రి 9-45

1935 సం. జూన్ నెల 4 తేదీ మంగళవారము మొదలు

భారత లక్ష్మీపిక్చర్సువారిచే తయారు చేయబడిన తెలుగుటాకీ

సతీ-సక్కుబాయి

నటీనటులందరు అరితేరిన ఆంధ్రులు:—

1. మిస్. దాసరి కోటిరత్నం	సక్కుబాయి	4. వోప్పల్లి సూర్యనారాయణ భాగవతులు	పిరికోరి కృష్ణుడు
2. సూరవరపు వెంకటేశ్వర్లుగారు	అత్తగారు	5. తుంగల చలపతిరావుగారు	
3. కుంపట్ల సుబ్బారావుగారు	సక్కుబాయి భర్త	డా॥ సి. హెచ్. బి. వెంకటాచలం.	

మిస్. చిత్తజల్లు కాంతామణి, అంజనీబాయి, రంగపుష్ప చిత్ర.

మున్నగు ఆంధ్ర నటీ నటావతంసు లందరును యీ ఫిల్ములో అభినవచాతుర్యముతో అభినయించిరి.



ఫ్రాక్టిక్టులు—
అప్పా అండు కో
కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు, మదరాసు

శ్రీ భగవద్గీత

(సంస్కృతము— తెలుగులిపి)

శ్రీ చెల్లంకొండ రామారావుగారి భాష్యార్క-ప్రకాశవ్యాఖ్యానముతో, నాలుగుసంపుటములు, దాదాపు 1420 పుటలు, రాయలుసైజు, చక్కని కాగితములు, ముచ్చటలుగొల్పు అచ్చు, అందమైన అట్టబైండు. వెల సంపుటము ౧-కి రు. ౧-౮-౦.

గుంటూరుమండలములోని బమిడిపాడు గ్రామవాసులు శ్రీయుతులు కీ. శే. చెల్లంకొండ రామారావుగారి భాష్యార్క-ప్రకాశమను వ్యాఖ్యానము ప్రామాణికమైనది. ఈభాష్యార్క-ప్రకాశము శంకరభాష్యమునకు మరుగు పెట్టునదై యున్నది. వీరు, శంకరాచార్యులు వ్యాఖ్యానము చేయక వదలివేసిన భాగమునకు వ్యాఖ్యానమును, వారు వ్యాఖ్యానముచేసిన భాగమునందు పదాన్వయమును గాంచిరి. సంస్కృతమున కొంచెము ప్రవేశమున్నలవారు గూడ సులభముగ నర్థముచేసికొనవగునంత సులభశైలిలో నిర్వ్యాఖ్యానము వ్రాయబడియున్నది. అంచరుసు ఈ గ్రంథమును జదివి గీతల పరమార్థమును దెలిసికొని యానందింతురుగాక!

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

ఆంధ్రపత్రికాకార్యాలయమునందు దొరకు గ్రంథములు

ఆంధ్రగ్రంథమాలలోని పుస్తకములు

శతకమంజరి	రు 1 8 0
జనపురాణము	రు 2 8 0
చెల్లాము కాంగ్రెసు అధ్యక్షోపన్యాసము	0 4 0
ధమ్మపథము	రు 0 10 0
శిథిల విజయనగరచరిత్రము	రు 1 0 0
భీష్ముఁడు	రు 1 0 0
ఆత్మకథ (మొదటిభాగము)	రు 0 12 0
ఆత్మకథ (రెండవ ,,)	రు 1 0 0
ఆంధ్రవాఙ్మయసూచిక	రు 1 0 0
ఆంధ్రభారత కవితా విమర్శనము	రు 2 0 0
భారతీయ చిత్రకళ	రు 1 0 0
జీవనప్రభాతము	రు 1 8 0
మేఘదూత	రు 0 12 0
తంజావూరు ఆంధ్రనాయక రాజచరిత్ర	రు 2 0 0
గీతాబోధ	రు 0 4 0
సబర్మతి ఆశ్రమ నియమములు	రు 0 4 0
ఆలియరామ భూపాలుడు	రు 1 8 0
నందనారు	రు 0 8 0
ఆత్మచరిత్ర	రు 1 0 0
ఆంధ్ర ఋతుసంహారము	రు 0 8 0
ప్రార్థన గీతావళి	రు 0 4 0

ఇతర పుస్తకములు

హిందీ తెలుగు బాలశిక్ష	రు 0 6 0
హిందీ తెలుగు మొదటివాచకము	రు 0 6 0
ఏకభాషాలిపిప్రశంస	రు 0 4 0
ఆరోగ్యసాధనము	రు 0 4 0
ఆంధ్రశబ్దచింతామణి	రు 0 12 0
స్త్రీహితోపదేశిక	రు 0 8 0
శ్రీరామవిజయము	రు 0 4 0
రాష్ట్రభాషా హిందీకా-ప్రథమపుస్త	రు 0 3 0
అవిమారకము	రు 0 10 0
గురుబోధామృతము	రు 0 4 0
ఆంధ్రశిశాలు; విద్యాప్రవృత్తి	రు 0 4 0
సముద్రయానము	రు 0 1 0
ఇందిరాసుందరము	రు 0 2
కాదంబ	రు 0 2 0
మనశ్శరీరములపై పరిసరముల ప్రభావము	రు 1 0 0
నవచోళచరిత్రము	రు 0 12 0
సకలనీతిసమ్మతము	రు 1 8 0
శ్యామసుందరము	రు 0 4 0
సత్యవత్యుపాఖ్యానము	రు [illegible] 0
సంపూర్ణభాగవతము	రు 0 [illegible] 0
శతకకవులచరిత్ర	రు 1 4 0
భగవద్గీతలు-సంస్కృతము (తెనుగులిపి) నాల్గు పుటకములుప్రతి ఒకటి.	రు 1 4 0
మల్లికాంబ	రు 0 4 0
ఆత్మజిజ్ఞాసాసంఘము	రు 0 4 0
శ్రీసోమశైలేశ్వరీయము	రు 1 4 0
జాతకఫలమణిమంజరి(మొదటిభాగము)	రు 1 0 0
విశ్వర్యచింతామణి	రు 0 6 0
అక్బరునాఁటి ఢిల్లీసామ్రాజ్యము	రు 1 8 0
ఆంధ్ర అధ్యాత్మరామాయణము	రు 3 8 0
మహర్షి నిఘంటితయోగశాస్త్రము	రు 2 8 0
రామపట్టాభిషేకనాటకము	రు [illegible] 0 0
మతోద్ధారకుడు	రు 0 1 0
శ్రీమహాభాషితరత్నాకరము	
శ్రీగాంధిమహాత్ముఁడు చేసిన ఉపదేశములు	0 4 0
మానవసత్వములు	రు 0 6 0
నిరుద్ధ భారతము	రు 0 4 0
అడవిపువ్వులు	రు 1 0 0
మహేశ్వర సూత్రాణి	రు 0 8 0
బింబదర్శిని	రు 0 8 0
విద్యాగురు (2 వ భాగం)	రు 0 8 0
ఛాయాగ్రహణతంత్రము (మొ॥ భాగం)	రు 0 8 0
ఛాయాగ్రహణతంత్రము (2 ,,)	రు 0 8 0
సౌందర్యమంజరి	1-0-0
వాల్మీకి నాటకము	1-0-0
వసంతసేన	0-14-0
అపూర్వసంఘసంస్కరణము	0-12-0
నీతికథా సంగ్రహము	0-4-0
చంద్రరేఖా విలాపము	0-14-0

గ్రంథములు కావలసినవారు ముందుగా రు. 5-0-0 అడ్వాన్సు పంపవలయును.

ఆంధ్రపత్రికాకార్యాలయము, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

ఆంధ్రపత్రిక యువనామ సంవత్సరాది సంచిక

విన్నపము

సంచిక కావలసిన చందాదారులు ముందుగా 1-6-0 (ఒకరూపాయ ఆఱు అణాలు మణీఆర్డరుద్వారా పంపినను లేక పోస్టుకార్డుద్వారా తమ చందా నెంబరుతో సహా సంచికను పంపమని వ్రాసినను సంచిక పంపబడును. కొలదిప్రతులే ముద్రించబడియున్నవి. కావలసినవారు వెంటనే వ్రాసి తెప్పించుకొన ప్రార్థితులు. ఇందు 9 త్రివర్ణచిత్రములును, పెక్కులు ఏకవర్ణ, వ్యంగ్య, ప్రకృతి, శిల్పచిత్రములును గలవు. ఇవిగాక ఆంధ్ర, ఆంధ్రేతర ప్రముఖులయు, ప్రజోపయోగసంస్థలయు చిత్రము లెన్నియో కలవు. అనేకములైన వ్యాసములు, పద్యములు, కథలు మొదలగునవి గలవు. వ్యయప్రయాసములకులోనై ప్రచురించిన యీ సంచిక నాంధ్రమహాజను లెల్లరు నాదరించి స్వీకరింప ప్రార్థితులు.

N. B. మా యేజెంట్లు గల స్థలములకు సమీపమునందున్నవారు మా యేజెంట్ల యొద్దనుండి పుచ్చుకొనిన వారికి తపాలాఖర్చు మిగులును. చందాదారులకు ప్రతి 1 కి రు 1—0—0 కు ఇతరులకు రు 2 లకు యిచ్చుటకు తగుయేర్పాటు చేయబడియున్నది.

సంచిక కావలసిన వారు తక్షణమే యీదిగువ ఫారమునందు వివరముగా పేరును, పూర్తివిలాసమును వ్రాసి, సదరు ఫారమును చింపి, మాకు పంప ప్రార్థితులు. కొలది ప్రతులుమాత్రమే యున్నందున తక్షణమే ఆర్డరును పంపి తెప్పించుకొన కోరెదము.

అయ్యా, నేను మీదిన, వార్ష తిక, లేక భారత చందాదారుడను.

మీ 1935 సం॥రం ఉగాది సంచికను యీ దిగువ విలాసమునకు రు 1-6-0 లకు వి. పి. గా తక్షణమే పంపగోరెదను.

పేరు .....

పూర్తి విలాసము.....

ఆర్డరు పంపువారి సంతకము.....

ప్రచారక విద్యాలయము

ఆంధ్రగీర్వాణ విద్యాపీఠమున జూలై 8 వ తేదీనుండి ప్రారంభము

కొవ్వూరు, మే 31:—

భారతదేశము నేడు యుగసంధిలో నున్నది. పల్లెటూరులు ఛిన్నభిన్నమగుచున్నవి, దేశముయొక్క ముఖ్యముగా ఆర్థిక రాజకీయ సర్వతో పునర్నిర్మాణమును కోరుచున్నది. ఈ వాక్యములోనే కార్మిక అర్థకులయొక్కయు, తదితరవృత్తులయొక్కయు దుస్థితియు, దేశముయొక్క అనారోగ్యత, కల్పయోగ్యతయు, అవిద్య మున్నగు ప్రస్తుత లోటుపాట్లు యిమిడియున్నవి.

భారతదేశము ప్రాచీననాగరకతకు నిలయమైనది. సంఘపరిణామములో ఆయాచరిలయందు బయలుదేరుచుండిన సమస్యలను ప్రజ్ఞానిధులై యెదుర్కొని జీవకళావంతముగా సంఘవ్యవస్థను నిర్మించగల్గిన నిర్మాతలు, శాస్త్రకారులు, జిజ్ఞాసువులకును గూడ యీ దేశము నిలయము. అట్టి వారి సంతతివారైన నేటి భారతదేశములో వర్తమాన భారతజాతీయ పునర్నిర్మాణమునకు సర్వవిధముల అధికారులు. నేడు దేశమునకు కావలసినది కేవలము వేదాంతులు కాదు. సిద్ధాంతులున్ను కాదు. వాస్తవ జగత్తులో మనదేశమును - ముఖ్యముగా మన గ్రామములను యెదుర్కొనుచున్న మన సమస్యలను సంఘకల్యాణపరముగా పరిష్కరించి గ్రామజీవనమును, ప్రస్తుతవ్యక్తికక్షులు, ఆర్థికదుస్థితి, రాజకీయభావదాస్యత, నిరాశనుండి తొలగించి - గ్రామ మనగా పొరుని ఆర్థిక వైజ్ఞానిక రాజకీయ వికాసమునకై ఏర్పడిన ప్రథమసంస్థ అనే నూతన సందేశముతో గ్రామజీవితమును తేజోవంతముగా చేయుట కర్తవ్యము. నూటికి 86 గురు చొప్పున గ్రామజీవితమును గడపు యీ దేశములో పురజీవితము అనేది కూడ యింకు యిమిడియున్నది.

ఇట్టి కార్యమునకు ప్రపంచపరిస్థితులు, ప్రపంచదేశముల పునర్నిర్మాణవిధానములు, భారతవిజ్ఞానము దేశపరిస్థితులు, ముఖ్యముగా గ్రామపరిస్థితులు, వాటి సమస్యలు, వాటియొక్క పరిపాకరపూరకమైన పునర్నిర్మాణవిధాన పరిశీలనము ముఖ్యావసరము.

మన ఆంధ్రదేశమున ప్రజాసేవ చేయదలచుకొనినవారి సంఖ్య వృద్ధిచేయుట, అట్టివారిలో గతమునుగూర్చిన విజ్ఞానము, భావిని గూర్చిన నిర్మాణభావాలున్ను పెంపొందించవలసిన ఆవశ్యకత నేడెంతయు గలదు. ఇట్టి ప్రచారకగణముపైననే దేశపు భావిభాగ్యోదయ మాధారపడియున్నది.

అందుచే జాతియొక్క-అనగా ముఖ్యముగా గ్రామజీవితముయొక్క సర్వతోచనాత్మకమైన సంఘసాధనయే నేడు మనకు ధర్మక్షేత్రము. ఇక్కడనే మన వేదాంతమున్ను, సిద్ధాంతములున్ను మూర్తివంతము కావలసి యున్నవి.

ఇట్టి పవిత్రాశయములు గల్గిన శిక్షణాసంస్థలు దేశములో చాల కావలసియున్నవి. ఇటీవల ఆంధ్రదేశములో నిట్టి యుద్యమము బయలు దేరుట శుభకరము. పై ఆశయములతో కొవ్వూరులోని ఆంధ్రగీర్వాణ విద్యాపీఠపక్షమున యీ సంవత్సరము 1935 సం॥ జూలై 8-వ తేదీన స్థాపించబడి రెండు మాసములకాలమునకు తక్కువ లేకుండ ప్రస్తుతము నడుపబడును.

ఇందు 1. ప్రపంచ దేశాల చరిత్ర, 2. భారతదేశచరిత్ర, 3 ఆంధ్రుల చరిత్ర, 4. రాజ్యాంగ శాస్త్రము, అందలి సర్వసిద్ధాంతములు, 5. ప్రపంచ రాజ్యాంగవిధానములు, 6. గ్రామ సమస్యలు, - రైత్వారీభూమిపన్ను, సెటిల్ మెంటు, రి సెటిల్ మెంటు సహా — విధానములు, — జమీందారీపద్ధతి - గ్రామ వ్యవసాయపద్ధతులు-వృత్తులు-సహకార పద్ధతి - బ్యాంకింగు-కరెన్సీ విధానము-గ్రామపునర్నిర్మాణమును గూర్చి గల ప్రణాళికలు.

ఈవిషయములో (ప్రధానముగా) ఉత్సాహవంతులైన దేశప్రచారకులకు ఆయావిషయములందు పరిజ్ఞానము అనుభవశాలురగువారిద్వారా బోధన యొసంగబడును. ఉత్సాహవంతులైన యువకులు యీఅవకాశమును పూర్తిగా వినియోగించుకొనెదరని నమ్ముచున్నాము.

విద్యార్థులకు గమనిక

ఇందువిద్యార్థులుగా చేరదలచువారు యీసంస్థప్రారంభించినవి మొదలు తుదివరకు శిక్షణపొందుటకు సంసిద్ధులై యుండవలెను. ఈసంస్థ పక్షమున బసయు, తాత్కాలికముగా గ్రంథములు కొన్నియు యివ్వబడును. శిక్షణఈచితము. విద్యార్థులు భోజనపుఖర్చు తామే భరించవలెను. భోజనము చదువాయముగాను మామూలుకంటె తక్కువవలెనుకను ఏర్పాటుచేయబడినవి. సె 1 కి రు 6/- ప్రతివిద్యార్థికిన్ని అగును. కాని 8 మందికివించని వీజనార్థులకు యీ సంస్థవారు ఒకొక్కరికి సె 1 కి రు 8/- చొప్పున భోజన వ్యయములో భరించవలచిరి. అభ్యర్థులు అర్హతలను యోచించి అధ్యాపకవర్గమువారు యింటర్వ్యూ గూర్చి నిర్ణయించెదరు. ప్రతివిద్యార్థియు 8 కి తక్కువగాని నోటుపుస్తకములు, పాఠ్యపుస్తకములు, పడకసామాను తెచ్చుకొనవలెను. ఈదీర్ఘకాలమంతియు అధ్యాపకవర్గమువారి నిబంధనములను ప్రతివిద్యార్థియు మన్నింపవలెను. ఇందు విద్యార్థులుగా చేరదలచువారు తమకు యిచ్చిన వరలోగల స్కూలు లేక తదితరవిద్యాజ్ఞానము, తాము చేయుచున్న కృషి, చిరునామా, (సంస్థవారి ఆర్థికసహాయమును పొందదలచినయెడల) తమ ఆర్థికస్థితి, మున్నగు వివరములతో జూలై 25 తేదీలోగా తమచరఖాస్తును శ్రీయుత రెబ్బాప్రగడ మండేశ్వరశర్మ స్థానిక అధ్యాపకవర్గము

అండమానులలోని విప్లవ నిర్బంధితులు

క్రొవ్విడి లింగరాజుగారు

అండమాన్‌దీవులలోని భారతీయ విప్లవకారుల స్థితిగతులను విచారించుటకై పోయిన ఆనరబిల్ దివాన్ బహద్దూర్ గోపతి నారాయణస్వామిచెట్టిగారి అభిప్రాయములు సిమ్లా నుండి ప్రకటింపబడినవి. శ్రీచెట్టిగారి రాజకీయజీవితములును, రాజకీయ నిర్బంధితు, గూర్చి వారికి గల అభిప్రాయములతోను పరిచయము గల మద్రాసు రాజధానివారికి వారి అభిప్రాయములలో విశేషము కనబడకపోవచ్చును. ప్రభుత్వము వారి అభిప్రాయములకో చెట్టిగా రెప్పుడు భేదించుట తలస్థించదు. అసంభవము. అందుచేతనే వారు చిరకాలమునుండి రాజధాని జైలువిజిటరుగా నున్నారు. మోహన్‌లాలు శాక్సనావంటి శాసన పక్షములు అండమాన్‌దీవులకుపోయి ఖైదీలస్థితి విచారించుట కనుమతివ్వని ప్రభుత్వము, నారాయణచెట్టిగారిపల్లనే తపని నెరవేర్చుకొనినది.

వీరి ప్రకటనములోని సంగతుల విచారించెదము. అండమానులలో 238మంది విప్లవనిర్బంధితులున్నారట. వారందరు సెల్లులర్ జైలులో మూడు బ్లాకులలో నున్నారట. వారి ఆహారము నీయన పరీక్షించినారట. ఇచ్చటి జైళ్లలోకన్న చాల బాగున్నదట. విజిటర్లు ఆహారమును చూడమంటే ఏమిటో జైలుఅనుభవము కలవారందరికిని తెలుసును. ఈయన పరీక్షచూడ అంతటిదే. చెట్టిగారికి పూర్వపరిచితుడైన అప్పన్‌దొర అక్కడ సూపరెంటు. బహుశా ఆయన ఆనాడేర్పాటుచేసిన విందు చూచినారేమో. వంటశాలలో విజిటర్లు వచ్చేరోజున ఎక్కడలేనిమూరగాయలు ప్రదర్శించుట పోషుకుసుమలాడించుట ఎవ్వరెరుగనివిషయం? ఆనాటికోసం ఎన్నినాళ్లనుండి ఖయిదీలచేతులలో కోలిబడినదో? నాల్గుముక్కల కక్కడ పెట్టినంతమాత్రమున భోజనము చాల బాగున్నదనుట సాహసము. పదిగంటలకు జైళ్లకు వచ్చి తొలింపుగా ఏన గుగుగు చూచి జైలు బాగానే ఉంటుందని భ్రమపడిన ఉద్యోగస్థులు విజిటర్లు జెళ్లపోతేను. ఆదేశాతాపులుసుతో ఆకగింపవలసి వచ్చిన ప్పుడు గదా దాని బాధ తెలియును. చెట్టిగారికి దూరమున నుండిచూచిన అనుభవమేగాని పట్టునుని పదిరోజులు దానిమీద బ్రతికి ఎరగరు. అండమానులలో జైలువాళ్లే చేపలుపట్టుచున్నారట. తోటలు పెంచుచున్నారట. మొదటివిషయములో ఆశ్చర్యమేమి? అక్కడ చేపలే అతిచౌక. ఇక తోటలవిషయం "సాయేబుసుబా ఎంతఏలినా బీబీకి కట్టుపోసులే" తోటలలో ఏహురగాయలు పండినా అధికారులతర్వాతకదా ఖైదీలకు. ఖైదీలదగ్గరకొచ్చేసరికి విటమినుపదార్థమైన తోటకూర ముల్లంగి ఆకు. రాజమహేంద్రవరములో తోటలకేకన్నా, ఆదేర్భాగ్యపు పులుసు? ఖైదీలు చాల ఆరోగ్యముగానున్నారనియు, బోర్డులను చూడగా తూకము పెరిగినారనియు ప్రకటించినారు. ఆ తూకపు బోర్డులవిలువ ప్రజలకు తెలియకపోలేదు. ఇంతవరకు ప్రకటింపబడుచువచ్చిన వార్తలలో అచ్చట చాల ఆనారోగ్యకరముగనున్నట్లే తెలియవచ్చినది. అందుచేతనే కొందరు మరల బెంగాలు జైళ్లకు పంపబడినారు. ఆహారమువిషయమై చెట్టిగారు బాగున్నదని ప్రకటించుటకన్న ఏవిధముగా ఇండియా జైళ్లకన్న బాగున్నదో విపులముగా తెలిసిన బాగుండెడిది. ఈ దేశములోని జైళ్లలోని ఆహారము అసమ్యక్కరము అసంపూర్ణమని గోలపెట్టుచుండ ఇచ్చటికన్న అచ్చట చాల బాగున్నదనుట అర్థరహితము. కేవలము సాహసము.

లైబ్రరీల విషయముకూడ ఇట్టి ప్రకటనమే గావించినారు. మద్రాసు రాజధానిలో మద్రాసు జైలులైబ్రరీ ప్రశస్తమైనదని వాడుక. అందులోని ఇంగ్లీషుపుస్తకములు బ్లాకీరీడర్ల ఈ పప్పు ఫేయిల్సు, బైబిలు గ్రంథాలు తెలుగులో రామాయణ, భారతభాగవతాలు మినహా, కాశీమజిలీలు, మదనకామరాజుకథలు తప్పితే పాతాళభైరవి, బడాదార్. ఇటువంటిగ్రంథాలయంకన్న పట్టభద్రులను విప్లవనిర్బంధితుల ఉపయోగార్థమైనటి గ్రంథాలయమున్నదనుట హాస్యాస్పదమే కాదా? ప్రపంచమరిణామమును కూర్చి ఇటీవల ప్రచురింపబడిన గ్రంథములుకాని, విజ్ఞాన గ్రంథములుగాని ఆశ్రుకు యాదాసంతరకాలపు చారిత్రక గ్రంథములుకాని వారి కందుబాటులో నున్నవేమో తెలియదు.

ఈ సౌకర్యములన్నా టటుండనిండు. ఎన్ని సౌకర్యములైనను మాతృభూమికన్న అధికమైనవి కావు. ఆ మాతృభూమికొరకై వారిట్టికష్టముల పాలగుచున్నారు. వారి మార్గములు గర్హణీయములే కావచ్చును. కాని వారు దేశభక్తులు కారనుట కెవ్వరును సాహసింపరు. అట్టివారిని సముద్రమధ్యమున మాతృభూమి కత్యంతదూరమున, రక్షస్పర్శగల బంధుమిత్రుల దర్శనమైన లేకుండ ప్రవాసమునందుంచుట చాలా బాగున్నదని ప్రభుత్వము నభినందించుటమాత్రము అణుమాత్రమైన దేశభక్తికల మానవుడు చేయలేనిపని. అది చెట్టిగారికే చెల్లినది కార్డ్యుకమిషన్‌చే ఖండింపబడిన అండమాన్‌దీవులు బహువాసయోగ్యముగ నున్నవట భవనము లెంతో బాగున్నవట. ఆవరణ ఎంతో చక్కగా నున్నదట. ఇంకను ఈదేశములోను విప్లవజైదీలనందరి నచ్చటకు పంపవలెననుట బహుశా ఇది ప్రభుత్వము వారి ఆలోచనే కావచ్చును. ప్రభుత్వము చేయదలచినపనిని తమ ఉద్యోగేతర మిత్రులచే ముందు ప్రకటించుట ప్రభుత్వమున కాచారమే. ఏస్టేట్సుమన్ పత్రికో చేయవలసినపనిని చెట్టిగారు చేసినారు. చెట్టిగారికి సముద్రమధ్యమున మన్నపుదీవులు మద్రాసులోని తమ స్వంతభవనములకన్న బాగున్నవికాబోలు. కాని చెట్టిగారు కొంతకాల మాక్కడలోనున్న కాని వాటి భోగభాగ్యములాయనకు అనుభవమునకురావు. హోరు విల్లింగ్‌డన్ ప్రభుత్వము విప్లవకారుల నండమానులకు పంపుటయే ఆ మానుషము. దానికితోడు వారు పెళ్లికొడుకులవలె నున్నారని పేర్కొనచేయుట అనాగరకము.

చెట్టిగారు అండమానలగూర్చి వ్రాసిన యుత్తరములు పూర్తిగ ఇంకను ప్రకటింపబడలేదు. అందింకను ఎన్నెన్ని విషయములున్నవో తెలియవు. అండమాను ప్రవాసులదుస్థితి గూర్చి పత్రికలలో ఇదివరకు వినువచ్చిన కష్టములగూర్చి చెట్టిగారి ప్రకటన ఏమియు విపులపరచుటలేదు. పేరుకు తగిన బలశాలియైన మహావీరసింహ నిరశనవ్రతము ప్రారంభించిన క్రొద్దిరోజులకే మరణించుటకు ఎట్లు తటస్థించెనో తేలలేదు. అసలు నిరశనవ్రత మెందులకు ప్రారంభింపబడినదో తెలియదు? చెట్టిగారు 'అల్ ఇజ్జివెల్' అంటున్నారు. కాని నిజస్థితిగతులు మాత్రము తెలియుటలేదు. అచటి ప్రవాసులకు ఉత్తరప్రత్యుత్తర విషయమై ఏమి ప్రత్యేకసౌకర్యము లున్నవో తెలియవు. వారి మానసికవికాసమునకు, వారి ఆరోగ్యరక్షణమునకు, వారి కాలక్షేపమునకు, ఏమేమి ఏర్పాట్లు జరిగినవో తెలియవు. బంధువుల దర్శనార్థ మెట్టి ఏర్పాట్లు చేయనున్నారో తెలియదు. ప్రజలు తెలుసుకోవలచిన ఈ విషయములను మరుగుపరచి "ఛళీఛళీ! ప్రభుత్వంమంచిపని చేసింది" అనడం మహాదారుణం. రాబోయే భారతశాసనసభయందు దీ విషయముగూర్చి శాసనసభ్యులు సమగ్రమైన విచారణజరుపవలెనని కోరుచున్నాను. అండమానులలోని విప్లవకారులు రాజకీయ మార్గములతో ఏకీభవింపకపోయినను వారు సురక్షితులయియుండునట్లు చూడవలసిన బాధ్యత భారతీయులపై నున్నది.

విశాఖపట్నము జిల్లా హరిజన సేవక సంఘము

బడ్జెటుసమావేశము

ఏటూరు, జూన్ 5:—

విశాఖపట్నం జిల్లా హరిజన సేవకసంఘ, నూతన సంవత్సర బడ్జెటు సమావేశము. ఈ నెల 9వ తేదీ ఆదివారం విశాఖపట్టణమందు జరుగును. సదరు సంఘము నుండి, పాఠశాలలు, వసతిగృహములు, విద్యార్థివేతనములు మొదలగు సహాయము గావలసినవారు, ఆ తేదిలోపుగ జిల్లాసంఘప్రతినిధియైన శ్రీయుత కొట్టూరి సూర్యనారాయణ సప్తగార్కు తెలియపర్చవలెను.

పశ్చిమ గోదావరిజిల్లా హరిజన సేవక సంఘము

పశ్చిమ గోదావరి జిల్లా హరిజన సేవకసంఘ నూతన సంవత్సర బడ్జెటు సమావేశము ఈ నెల 10 వతేది సోమవారము తణుకులో జరుగును. సదరు సంఘమునుండి పాఠశాలలు, వసతిగృహములు, విద్యార్థి వేతనములు మొదలగు సహాయము గావలసినవారు ఆతేదిలోపుగ జిల్లాసంఘ కార్యదర్శియైన శ్రీయుత చెంగల్వం చిట్టి పంతులుగారికి దెలియపర్చవలెను.

మాగంటి బాపనీడు.

ప్రధాన కార్యదర్శి

ప్రింటింగువర్కర్సు యూనియను

తెనాలి, జూన్ 5:—

తెనాలి పురమందలి ప్రెస్సుపనివారందరు 1-6-35 వ తారీఖున యూనియనొకటానిని యేర్పరుచుకొనిరి. భారతీ, లలిత రామకృష్ణ, ఆంధ్ర ప్రెస్సులలో పనిచేయు పనివారందరును యూనియనుయొక్క అవసరమును తెలిసికొని ఆయూనియనులో సభ్యులుగా చేరిరి.

రామకృష్ణ ప్రెస్సు పనివారి సమ్మె

రామకృష్ణా ప్రెస్సు మేనేజరుగారు ప్రెస్సు పనివారలను నిర్లక్ష్యంగా చూచుటవలనను, జీతములు సరిగా నివ్వనందునను, పనివారలు ఆమేనేజరును తొలిగింపవలయునని ప్రతి నెల 20 వ తారీఖున అడ్వాన్సులను, 10 వ తారీఖున జీతములను యివ్వవలయుననియు, ప్రెస్సు యజమానులు తమ పనులమీద పోవుచు ప్రెస్సు మూసివేసి పనివారిజీతములో నాగా కట్టుట కూడదనియు పిటిషనుద్వారా యజమానులకు తెలియపరిచి సకాలమునకు జవాబు రానందున, 4-6-35 తేదీన సమ్మెచేసిరి. తరువాత యజమానులు పనివారల మరతులు సంగీకరించి, మేనేజరును తొలగించిరి. కొత్తమేనేజరును నియమించిరి. పనివారలు మరల 5 వ తేదినుండి పని ప్రారంభించిరి.

(ఒ. వి.)

సర్ ఆర్థరుకాటన్ స్మారక చిహ్నము

దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు

కాకినాడలో దీనికొరకేర్పడిన కమిటీవారు తమ విజ్ఞాపనప్రతి నొకదానిని మార్చి నెలాంతమున శ్రీ గవర్నరుగారికి బంపి తమ యుద్యమము జయప్రదమగునటకు శ్రీ వారి యాశీస్సును బడయగోరిరి. ఇట్టి స్మారక చిహ్నానిర్మాణ ప్రయత్నమునకు శ్రీ గవర్నరుగారి సానుభూతిని దాని ఫలోన్ముఖమునకు వారి కుతూహలమును దెలుపుచు దిరి1 మే తేదీని గవర్నరుగారి ప్రయివేటు కార్యదర్శిగారు ఉదకమండలము నుండి వ్రాసినజాబు నిచట పొందుపరచుచున్నాము:—

ఎవ్వాని యద్భుతమగు యింజనీరుపనులు మూడు గోదావరి డెల్టాల ప్రజల యైశ్వర్యములకు ఉత్తరవాదములో అట్టి జనరలు సర్ ఆర్థరుకాటన్ పేరు సుస్థిరము గావించుటకు చేయబడుచున్న మీ ప్రయత్నములపట్ల ఘనత వహించిన శ్రీ వారికి సంపూర్ణసానుభూతి కలదు. అట్టివాని స్మారకమునకు ఆనకట్టవద్ద విగ్రహ నిర్మాణము ఉచిత ఉపహారము కాగలదు. మీ సంకల్పము జయప్రదమగునటుల వారి యాశీస్సులను మీకు బంపుచున్నారు.

ఏ. డి. క్రాంబీ,

ప్రయివేటు కార్యదర్శి.

కీ॥ శే॥ నల్లమల్లి వెంకటరంగంశ్రేష్ఠిగారు

ఒంగోలు, జూన్ 4:—

ఒంగోలులో న్యాయవాదులును, వైశ్యకుల ప్రముఖులును, నిరంతర ప్రజాశ్రేయోభిలాషులును, వైష్ణవ భక్తులునుఅగు శ్రీయుత నల్లమల్లి వెంకటరంగంశ్రేష్ఠిగారు 3 తేదిరాత్రి షుమారు 11 గంటలకు జవంగతులైరని తెల్పుట కెంతయు చింతిల్లుచున్నాము. వీరికి చనిపోవునప్పటికి 70 సం॥ వయస్సు. శ్రీయుత వెంకటరంగంశ్రేష్ఠిగారు, కొంతకాలం ఒంగోలు పురపాలక సంఘసభ్యులుగా నుండిరి. ఇరువది సం॥ క్రితము ఒంగోలు రేటుపేయర్ల సంఘము స్థాపించి పౌరులహక్కులు నిలువబెట్టుటకు సంతతము పాటుపడుచుండిరి. ఐరోపా సంగ్రామకాలమునందు పౌరులకు యుద్ధ విషయములు సుబోధములగుటకై తమ స్వంత ఖర్చుతో నుచిత పవనమందిరము నెలకొల్పిరి. 5 సం॥ క్రింపట, జీర్ణస్థితిలో మా పురమందున్న "పుల్లయ్య సత్రము" ను, తమ కృషిచేత ఉద్ధరించిరి. ఈ సం॥ వృద్ధాప్యములోనుండియు, ఇటీవల మా మునిసిపాలిటీవారు కావించిన 'ఇండ్లపన్ను వృద్ధి' విషయమై మల్ల రేటుపేయర్ల సంఘం పునరుద్ధరించి, ఆందోళనజరిపి, అక్రమపు అనెసుమెంట్లను, త్రోసివేయించినారు. వీరు ఒంగోలులో పెంకటలగిరి ఎస్టేట్సులోనివారుగా, జనిసోవు వరకు పనిచేయుచుండిరి. మంచిదక్త, రాజకీయ సాంఘికవిషయములలో, నెప్పుడు ఉదారాశయములుగల్గి, యువకులలో నుత్సాహం పుకికొల్పుచుండెడివారు. వీరియాత్మకు ఘనవంతుడు శాంతి నొసంగుగాక! (స్వ. వి.)

గుంటూరు జిల్లా హరిజన సేవాసంఘము

గుంటూరు జిల్లా హరిజన సేవాసంఘ నూతన కార్యనిర్వాహక వర్గ సమావేశము 12-6-35 తేదీన సాయంకాలము 3½ గంటలకు నిడుబ్రోలు రామనీడు విద్యాలయమున జరుగును. కాసభ్యులెల్లరు తప్పక విచ్చేయు గోరుచున్నాము. నూతన నిబంధనల ననుసరించి సభ్యులు సభ్యత్వ రుసుము రు 3-0-0 లు చెల్లించవలయును. వరుసగ 3 సభలకు రానివారు సభ్యులు సభ్యత్వముకు గోల్పోయెదరు. అర్థ సంవత్సర నివేదికను గూర్చియు, నూతన బడ్జెటును గూర్చియు చర్చించబడును. ఆ సమయమున ఆంధ్రరాష్ట్ర హరిజన సేవక సంఘ కార్యదర్శులైన శ్రీయుత సూరంటి బాపినీడుగారు సభకు వచ్చెదరు.

శరణు రామస్వామి చౌదరి

కార్యదర్శి.

నూతనాంధ్ర ముద్రణాక్షర ప్రదర్శనం

—:o:—

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు గారి అధ్యక్షతను బెంగుళూరులో జరిగెను

బెంగుళూరులో దాలీ మెమోరియలు హాలు నందు 6-6-35 తేదీన దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి అధ్యక్షతను నూతనాంధ్ర ముద్రణాక్షర ప్రదర్శనము జరిగెను. శ్రీయుత నాగేశ్వరరావుగారి అధ్యక్షోపన్యాసము నిన్నటి ఆంధ్రపత్రికలో ప్రకటింపబడెను.

ఈ ప్రదర్శనమును ఉపక్రమించుచు సర్ కే. పి. పుట్టన్న చెట్టి గారు ఉపన్యసించిరి. మైసూరు ఇవానుమీర్జా ఇస్మాయిలుగారు కూడ యీ సభకు హాజరైరి. బెంగుళూరులోని పేరుమోసిన ఫౌండరీ యజమానులగు హెచ్. రంగస్వామయ్యగారు తమ ఫౌండరీయందు క్రొత్తగా తెలుగు అక్షరముల ముద్రికలను తయారుచేసిరి. అచ్చు కూర్పును సులభసాధ్యము చేయుటకై ఈ నూతనాక్షర ముద్రికలను తెలుగుభాషను తయారుచేసిరి. తాము వ్యయప్రయాసతో తయారుచేసిన నూతనాక్షర ముద్రికా సమాన్నాయమును ప్రదర్శించిరి. ఈ నూతనాక్షర నిర్మాణము విషయమై వివరించుచు యీ పోటీయందు త్రాగాగార యజమానులలో నొకరగు బి. ఆర్. కావేటి రంగప్పగారు ఉపన్యసించిరి.

కావేటిరంగప్పగారి యుపన్యాసము

నేమనలు టైపుఫౌండరీయొక్క భాగందు బందిగతాపుర నేను మీకు స్వాగత మొసంగుచున్నాను. ఈ బెంగుళూరు నగరమందు అచ్చు అక్షరముల పోతపోయు యంత్రాగారము లన్నింటిలో మా నేమనలు టైపు ఫౌండరీ అత్యంత ప్రాచీనమైనది. ఈ యంత్రాగార యజమానులు కర్నూలు పెట్టెకులనకు చెందినవారు కులవృత్తి యగు బట్టల నేతకును అచ్చు అక్షరముల పోతపోయుటకును ఎట్టి సంబంధమును లేదు. ఇది మాకులవృత్తికాదు. కాని దేశకాలావసరములనుబట్టి ఇప్పటి యీకార్ఖానా యజమానులు ముగ్గురియొక్క తాతగారగు రంగన్నగారు మొట్టమొదట మైసూరు గవర్నమెంటు ముద్రాలయములో 1861 వ వత్సరమందు కొలువుకుగ ప్రవేశించిరి. అటుతర్వాత క్రమేణ ఆ ముద్రణాలయమునకు వారు మేనేజరుగా నియమింపబడిరి. మొట్టమొదటి పర్యాయముగా ఆ ముద్రణాలయమునకు మేనేజరుగా నియమింపబడిన భారతీయుడితడే. వారికి సూపరింటెండెంటు పనిమొదలు ఆముద్రణాలయంలోని అన్ని డిపార్టుమెంటుల పనియును పూర్తిగా తెలిసియుండెను.

రంగన్నగారు అవలంబించిన యీ నూతన వ్యాపారమువల్ల వారికుటుంబమునకు ముద్రణము నందే అభిరుచి నానాటికి హెచ్చెను. ప్రస్తుతము యీ ఫౌండరీ ప్రొప్రయిటరులలో నొకరగు హెచ్. రంగస్వామయ్యగారు 1896 సం॥మందు మొట్టమొదట మైసూరుగవర్నమెంటు ముద్రణాలయములో అక్షరపంథాయకుడుగా చేరెను. 13 సం॥రములు నవుకరీచేసి తన ఉద్యోగమును చాలించుకొనెను. అటుపిమ్మట వీరు పర్వతాకారమైన వ్యాపారముచేయ నిశ్చయించి అచ్చు అక్షరములను పోతపోయు కార్ఖానాను పెట్టిరి.

1906 సం॥రంలో హెచ్. రంగస్వామయ్యగారు తమయింటిలోనే అచ్చుఅక్షరముల ముద్రికలను చేయు యంత్రముతో తయారుచేయుచుండిరి. వీరి కుటుంబములోనే చేరిన భావ్యం రామాచారి యం. ఏ. గారు కర్ణాటక ప్రకాశ ముద్రణాలయమును నెలకొల్పి హెచ్. రంగస్వామయ్యగారికి చాల ప్రోత్సాహము నొసంగియుండిరి. వారియొక్క చేయూతవల్లనే ఈ కార్ఖానా యింత ఉచ్చదశలోనికి రాగల్గెను.

మొట్టమొదట కన్నడఅక్షరములను తయారుచేయుచు తరువాత తరువాత ఇంగ్లీషు అక్షరములు కూడ పోతపోయు నారంభించిరిమి. అచ్చు అక్షరములను పోతపోయు యంత్రమునకు సీమనుండి తెప్పించుటకు బహుళుగా ఆ యంత్రములను మేమే ఇక్కడ తయారుచేయుచుంటిమి. ఐదు ప్రెస్ ఖానందులకు కే. యస్. కృష్ణయ్యగారు మా కీ సందర్భములో నొసంగిన ప్రోత్సాహమును మరవ వీలులేదు. ఆయనకూడ నెడీ సభకు విచ్చేయుట మాకు ఆనందదాయకము.

భారతదేశమునకంతకును మూచే పోతపోయబడిన అక్షరములు సప్లయిచేయబడినవి. కాని, అక్షరముద్రికానిర్మాతలు కేవలము అక్షరములను పోతపోయుటతో తృప్తినందుటకు వీలులేదు. నూతనసౌకర్యములను నూతన పరుపాయములను కనగొని ఈఅక్షర సమాన్నాయములో సంస్కరణములు చేయవలెను. ఈవిషయమును గుర్తెరింగి మేము కొన్నిసంస్కరణములను తలపెట్టితిమి. సంస్కృతభాషలోను, తెలుగుభాషలోను కూర్చవలసిన అక్షరసముదాయము అపారముగా అలవికాకయున్నది. దక్షిణహిందూస్థానములో సంస్కృత గ్రంథముద్రణము చాలతక్కువ. కాని, తమిళభాష యెంత విస్తరించియున్నదో కొంచెమింయు మించు అంతగా తెలుగు కూడ విస్తరించి యున్నది. కాని యీ తెలుగుముద్రణమునకు అచ్చు అక్షరముల పదుదాయము 696 పరకు కలదు. ఇంతటి అక్షరముద్రికా బాహుళ్యముగల యీ భాషలో అక్షరముల కోశము చాలపెద్దదిగా నున్నది. 696 అక్షరములకును అక్షరకోశములు (పేటికలు) చాలుగంటిని రెండు పీఠములమీద అమ్చు అచ్చుకూర్చునివాడు అక్షరములనుకూర్చరలయును. ఇంత పెద్దకోశమునుతగ్గించి 428 అక్షరములనూత్రమే ఉండునట్లుగా నూతన కోశమును తయారుచేసితిమి 2 పేటికలతో ఒక్క పీఠముతో అక్షరసమాన్నాయమును ఇముడ్చగల్గితిమి. ఈ క్రొత్త ఏర్పాటువల్ల అచ్చుకూర్చు సులభసాధ్యమై వేగముగా జరుగగలదు. ప్రాత ఏర్పాటులోగల అపౌకర్యములను క్రొత్త ఏర్పాటులోగల సౌకర్యములను ఈదిగువ వివరించితిమి. మేమిపుడు తయారుచేసిన ముద్రికలకు పర్యాప్తాన్యములను గవర్నమెంటువారివద్ద పొందియున్నాము.

మేము కన్నడదేశస్థులమైనను ఆంధ్రభాషా ముద్రణము విషయమై శ్రద్ధవహించి యీసంస్కరణముచేయ బూనుకొంటిమి. కన్నడభాషకు మాడ నిట్టి సౌకర్యములను త్వరలోనే చేయుదలంచియున్నాము.

నేటిదినము ఈప్రదర్శనమునకు మైసూరుదివానగు అమీనుల్ ముక్కసర్ మీర్జాఇస్మాయిల్ గారు మాయాహ్వానమును మన్నించి విచ్చేసినందుకు వారికి మాకృతజ్ఞతా వందనములు.

ఈసభకు అధ్యక్షత వహించు నిమిత్తమై శ్రీయుత దేశోద్ధారక కే. నాగేశ్వరరావు పంతులుగారు విచ్చేసినందులకు మేము ధన్యులమైతిమని యుప్పొంగుచున్నాము. ఆంధ్రపత్రికా సంపాదకులును, రాజకీయ వేత్తలును, వ్యాపారశిఖామణులును వీరు బహుకార్యధురంధరులయ్యును కొంత వ్యవధి చేసికొని మా యందు దయగ్రహించి విచ్చేసిరి. ఆంధ్రదేశ మంతయును పూజించి గౌరవించు యీమహనీయుడు యీసభాధ్యక్షత వహించుటవల్ల యీ సభకే గౌరవము కలిగినది.

ఈ ప్రదర్శనమును ఉపక్రమించుటకై సర్. కే. పి. పుట్టన్న చెట్టిగారిని నేను కోరుచున్నాను.

సర్. కే. పుట్టన్న చెట్టిగారి యుపన్యాసము

ఈ ప్రదర్శనమును ఉపక్రమించుచు సర్ పుట్టన్న చెట్టిగారిట్లుపన్యసించిరి:— ఈ ఫౌండరీ యజమానుల కుటుంబములో చేరిన బి. ఆర్. కావేటి రంగప్పగారి ప్రసంగము చెప్పిన విషయములను బట్టి చూడగా వీరికుటుంబము చిరకాలమునుండియు ముద్రణవ్యాపార పరిచయాభిరుచిగల్గినదని విదితము కాగలదు. పద్మశాలీలు అయినప్పటికిని ముద్రణా వ్యాపారమును స్వీకరించిరి. ఈ రెండు వృత్తులకును సంబంధము లేదని తలంపరాదు. నిజముగా కొంత సంబంధము కలదు. రెంటికిని రంగులతోను నక్షీ పనులతోను సంబంధముకలదు నేతపనిలో నూలుపోసులను కూర్చి పట్టుపుట్టము లల్లినట్లుగా, అచ్చు అక్షరములనుకూర్చి పొత్తములపుటలను ముద్రించవలను. వీరితాతయగు రంగన్నగారు నాకు చిరకాల మిత్రులు. వారు మైసూరు గవర్నమెంటు ప్రెస్‌లో పనిచేయుచున్నప్పుడు మాయింటికి వచ్చుచుండిరి. ఆయన చాల నిష్కపటి నిరాడంబరజీవి.

ఇప్పుడు వీరు రమారమి 700 అక్షరముల కోశమును 400 ముద్రాక్షరములలోనికి తగ్గించిరి. 4 పేటికలను, 2 పేటికలలోనికి తగ్గించిరి. రెండు పీఠములమీద అమర్చవలసిన తెలుగు అక్షరముల పేటికలను ఇప్పుడు ఒక్కపీఠముమీదనే అమర్చుటకు మార్పులుసూచించిరి. కనుక వీరుకల్పించిన యీ మార్పు చాలప్రశంసనీయమని చెప్పకయే చెప్పవచ్చును.

ఇంగ్లీషు మున్నగు పాశ్చాత్యభాషలకు గూండ్లలోని విడివిడి అక్షరములను ఒక్కటొక్కటిగా కూర్చునట్టిపద్ధతి అంతరించినది. పుటలోని ఒక్కపంక్తిని ఒక్కదిమ్మగా కూర్చి పోతపోయు పహపంక్తిసంధానయంత్రములు తయారుచేయబడినవి. ఏకైకాక్షరసంధానము కూడ యంత్రమీదనే మీటలను నొక్కుటవల్ల సులభముగా జరుగుచున్నది. ఇట్టియంత్రములను ఆంగ్లలిపికిని తదితర భారతదేశీయభాషలకును తయారుచేయవలసియున్నది. ఇట్టిసంస్కరణము జరుగుటకై అక్షరముద్రికాసమాన్నాయ సంస్కరణము చాలగా జరుగవలసియున్నది. మేధావంతులు యీసంస్కరణమునకు పూనుకొనవలెను. ఇట్టి సంస్కరణము గ్రమవికాసము దశాంతరములుగా జరుగవలయును. ఇప్పుడీ నూతన పరికల్పనము పల్లముద్రణశాలలందలి అక్షరసంధానమం దొక నూతనదశాసంస్కారము కలిగిన దనియే చెప్పవలెను. ఈమార్గము ననుసరించియే మరొకపెట్టు పైకెక్కి ఆంధ్రభాషాముద్రణమును పాశ్చాత్యభాషాముద్రణముతో తులగూడునట్లు చేయవలెను.

ఈపైప్రఫౌండరీ యజమానులు తయారుచేసిన యీనూతనాంధ్రాక్షరముద్రికలు ఆంధ్రదేశమునకు నూతన వరప్రసాదమై సర్వజనరంజకమై చిరకీర్తి గాంచునా? యని కోరుచున్నాను.

తెలుగుముద్రణవిషయమున గొప్పయభివృద్ధి

తెలుగక్షరము లిప్పుడు నాల్గువిధములుగా వేయబడుచున్నవి. పూర్ణాక్షరములు, క్ష్ ఆహారములు క్ష్ అక్షరములు, స్పేసులు మూడు లేక నాల్గువిధములగు స్పేసులు ప్రతిపదమును కూర్చుటలో నుపయోగింపబడుచున్నవి. మొత్తము తెనుగు భాషను ముద్రించుటకై గాదాపు 696 అక్షరము లిప్పుడు చేయబడుచున్నవి.

తెలుగక్షరములను చేయుటలోనుండు లోపములను తెలిపికొనుట యత్యావశ్యకము. ఒక పూర్ణాక్షరమును కూర్చుట కెన్నియో యక్షరములను కేర్చవలసియున్నది. అట్టి కూర్పులో కాలహరణ మగుచున్నది.

(౧) ఒక పూర్ణాక్షరమును కూర్చుట కెన్నియో యక్షరములను కేర్చవలసియున్నది. అట్టి కూర్పునివాడు అక్షరములనుకూర్చరలయును. ఇంత పెద్దకోశమునుతగ్గించి 428 అక్షరములనూత్రమే ఉండునట్లుగా నూతన కోశమును తయారుచేసితిమి 2 పేటికలతో ఒక్క పీఠముతో అక్షరసమాన్నాయమును ఇముడ్చగల్గితిమి. ఈ క్రొత్త ఏర్పాటువల్ల అచ్చుకూర్చు సులభసాధ్యమై వేగముగా జరుగగలదు. ప్రాత ఏర్పాటులోగల సౌకర్యములను క్రొత్త ఏర్పాటులోగల సౌకర్యములను ఈదిగువ వివరించితిమి. మేమిపుడు తయారుచేసిన ముద్రికలకు పర్యాప్తాన్యములను గవర్నమెంటువారివద్ద పొందియున్నాము.

మేము కన్నడదేశస్థులమైనను ఆంధ్రభాషా ముద్రణము విషయమై శ్రద్ధవహించి యీసంస్కరణముచేయ బూనుకొంటిమి. కన్నడభాషకు మాడ నిట్టి సౌకర్యములను త్వరలోనే చేయుదలంచియున్నాము.

నేటిదినము ఈప్రదర్శనమునకు మైసూరుదివానగు అమీనుల్ ముక్కసర్ మీర్జాఇస్మాయిల్ గారు మాయాహ్వానమును మన్నించి విచ్చేసినందుకు వారికి మాకృతజ్ఞతా వందనములు.

ఈసభకు అధ్యక్షత వహించు నిమిత్తమై శ్రీయుత దేశోద్ధారక కే. నాగేశ్వరరావు పంతులుగారు విచ్చేసినందులకు మేము ధన్యులమైతిమని యుప్పొంగుచున్నాము. ఆంధ్రపత్రికా సంపాదకులును, రాజకీయ వేత్తలును, వ్యాపారశిఖామణులును వీరు బహుకార్యధురంధరులయ్యును కొంత వ్యవధి చేసికొని మా యందు దయగ్రహించి విచ్చేసిరి. ఆంధ్రదేశ మంతయును పూజించి గౌరవించు యీమహనీయుడు యీసభాధ్యక్షత వహించుటవల్ల యీ సభకే గౌరవము కలిగినది.

ఈ ప్రదర్శనమును ఉపక్రమించుటకై సర్. కే. పి. పుట్టన్న చెట్టిగారిని నేను కోరుచున్నాను.

సర్. కే. పుట్టన్న చెట్టిగారి యుపన్యాసము

ఈ ప్రదర్శనమును ఉపక్రమించుచు సర్ పుట్టన్న చెట్టిగారిట్లుపన్యసించిరి:— ఈ ఫౌండరీ యజమానుల కుటుంబములో చేరిన బి. ఆర్. కావేటి రంగప్పగారి ప్రసంగము చెప్పిన విషయములను బట్టి చూడగా వీరికుటుంబము చిరకాలమునుండియు ముద్రణవ్యాపార పరిచయాభిరుచిగల్గినదని విదితము కాగలదు. పద్మశాలీలు అయినప్పటికిని ముద్రణా వ్యాపారమును స్వీకరించిరి. ఈ రెండు వృత్తులకును సంబంధము లేదని తలంపరాదు. నిజముగా కొంత సంబంధము కలదు. రెంటికిని రంగులతోను నక్షీ పనులతోను సంబంధముకలదు నేతపనిలో నూలుపోసులను కూర్చి పట్టుపుట్టము లల్లినట్లుగా, అచ్చు అక్షరములనుకూర్చి పొత్తములపుటలను ముద్రించవలను. వీరితాతయగు రంగన్నగారు నాకు చిరకాల మిత్రులు. వారు మైసూరు గవర్నమెంటు ప్రెస్‌లో పనిచేయుచున్నప్పుడు మాయింటికి వచ్చుచుండిరి. ఆయన చాల నిష్కపటి నిరాడంబరజీవి.

ఇప్పుడు వీరు రమారమి 700 అక్షరముల కోశమును 400 ముద్రాక్షరములలోనికి తగ్గించిరి. 4 పేటికలను, 2 పేటికలలోనికి తగ్గించిరి. రెండు పీఠములమీద అమర్చవలసిన తెలుగు అక్షరముల పేటికలను ఇప్పుడు ఒక్కపీఠముమీదనే అమర్చుటకు మార్పులుసూచించిరి. కనుక వీరుకల్పించిన యీ మార్పు చాలప్రశంసనీయమని చెప్పకయే చెప్పవచ్చును.

ఇంగ్లీషు మున్నగు పాశ్చాత్యభాషలకు గూండ్లలోని విడివిడి అక్షరములను ఒక్కటొక్కటిగా కూర్చునట్టిపద్ధతి అంతరించినది. పుటలోని ఒక్కపంక్తిని ఒక్కదిమ్మగా కూర్చి పోతపోయు పహపంక్తిసంధానయంత్రములు తయారుచేయబడినవి. ఏకైకాక్షరసంధానము కూడ యంత్రమీదనే మీటలను నొక్కుటవల్ల సులభముగా జరుగుచున్నది. ఇట్టియంత్రములను ఆంగ్లలిపికిని తదితర భారతదేశీయభాషలకును తయారుచేయవలసియున్నది. ఇట్టిసంస్కరణము జరుగుటకై అక్షరముద్రికాసమాన్నాయ సంస్కరణము చాలగా జరుగవలసియున్నది. మేధావంతులు యీసంస్కరణమునకు పూనుకొనవలెను. ఇట్టి సంస్కరణము గ్రమవికాసము దశాంతరములుగా జరుగవలయును. ఇప్పుడీ నూతన పరికల్పనము పల్లముద్రణశాలలందలి అక్షరసంధానమం దొక నూతనదశాసంస్కారము కలిగిన దనియే చెప్పవలెను. ఈమార్గము ననుసరించియే మరొకపెట్టు పైకెక్కి ఆంధ్రభాషాముద్రణమును పాశ్చాత్యభాషాముద్రణముతో తులగూడునట్లు చేయవలెను.

ఈప్రైవ్రఫౌండరీ యజమానులు తయారుచేసిన యీనూతనాంధ్రాక్షరముద్రికలు ఆంధ్రదేశమునకు నూతన వరప్రసాదమై సర్వజనరంజకమై చిరకీర్తి గాంచునా? యని కోరుచున్నాను.

బ్రహ్మాండమైన కూలీల ఊరేగింపు

మునిసిపల్ కమీషనర్ గారి ఉత్తరువుపై అసమ్మతి

గుంటూరు, జూన్ 4.—

సుమారు పదిరోజులనుంచి అగ్నిప్రమాదముల వలన ఈ పట్టణములో చాలా ధనవ్యయము కలుగుచున్నది. ఈ అగ్నిప్రమాదమునకు కారణం పూరిగుడిసెలనియూ, గుడిసెలన్నియు పీకివేయవలసినదని మునిసిపల్ కమీషనర్ గారు 6 రోజులక్రిందట టముటమాటేయించిరి. ఒకవంక గుడిసెలన్నియు కాలిపోయి తినడానికి తిండికూడా లేక మలమలమాడి యెండలోన, పడమటిగాడ్పులోను అష్టకష్టములు పడుచుండగా కమీషనరుగారి ఉత్తరువు గోరుచుట్టుపై రోకటిపోటు మాదిరిగా మరింత బాధపెట్టెను. పోయినసెల 31 వ తారీఖున రాత్రి, కొత్తపేటలోని పురిగుడిసెలలో నివసించే కార్మికులును, ఆరండల్ పేటలోని వారును, బ్రాడీపేటలోనివారును, కూలీ సంరక్షణసంఘ యాజమాన్యమున సమావేశమై వారికష్టములను, చైర్మన్ గారికి తెలియజేయుటకుగాను పై సంఘముయొక్క అధ్యక్షుడగు ప్రతాపరామసుబ్బయ్యగారిని, సెక్రటరీలను, జొన్నల గడ్డ రామలింగయ్య, దుర్గా కృష్ణమూర్తిగార్లను, ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి. మరియు మరునాడు అనగా 1 వ తారీఖున కార్మిక జెండాలతో కూలీలందరును పురవీధులలో ఊరేగింపుచేసి చైర్మన్ గారియింటికి వెళ్లి తమ కష్టసుఖములను చెప్పుకొనుటకు తీర్మానము గావించిరి. 1 వ తారీఖు ఉదయం ఏడు గంటలకు బ్రాడీపేట నుంచి ఊరేగింపు బయలుదేరెను "కూలీ సంఘానికి జై" కూలీ జెండాకు జై "అను మిన్నుముట్టు అరపులతోను, కార్మికకర్షక చిహ్నమును నుత్తై, కొడవలితో అలంకరింపబడిన ఎఱ్ఱ జెండాతోను, వందలకొలది కూలీలు, అనగా హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, పిల్లలు, ముసలవాండ్రు, ఆడంగులు మొదలైనవారితోను కలిసి అన్నమ్ములవలెను, అక్కచెల్లెండ్ల రీతిగను, బయలుదేరి "కూలీలందరు ఏకమైతే కూటికై తరుగేమిరా; కూలివాండ్లతోనె బలమిరా కాలమందున నుండెరా; కూలీవాళ్లమైన మనకు, కులములెందుకు తెలుపరా?" అను కీర్తనలతో పురవీధులన్నియు నూరేగిరి. ఊరేగింపు కొత్తపేట చేరునప్పటికి అచ్చటి కూలీలుకూడ నీరిలో కలసిరి. ఇటువంటి ఊరేగింపు ఇంతమంది కూలీలతో ఈ పట్టణమున జరుగుటకు యిదియే దుము. ఆంగ్లులు తమ సహజౌదార్యపిపాసతో నీ ప్రయత్నమునకు దగినంత ప్రోత్సాహమును గల్పింతురన్న నమ్మిక కూడుచున్నది. ఆంధ్రభాష యుద్యోగస్థాయత్నముతో విరాజిల్లుగాక! ఆంధ్రభాష రాష్ట్రీయభాషలలో సత్యున్నతస్థానము నాక్రమించుగాక!! ఆంధ్రులు పూర్వకీర్తితో నర్థిలెదరుగాక!!!

చెంగూరుసిటి, 1935.

ఇట్లు విన్నవించు తమ విధేయుడు
హెచ్. రంగస్వామయ్య,
మ్యానేజింగ్ ప్రొప్రైటర్,
న్యాషనల్ టైపు ఫౌండ్రి.



వినోలియా వైట్‌రోజ్ సబ్బును నిత్యము వాడుచున్నచో, మీ శరీరమునుండి కమ్మని గులాబి రేకుల వాసనలు ఘుమాయించుచుండును. దాని నురుగువలన చర్మము మృదువుపడి నాజూకుగా నుండును. (44-35)

VINOLIA
WHITE ROSE SOAP

F-V-NR 195-95A

VINOLIA COMPANY LIMITED



నలభైయేండ్లకు పైబడిన వయస్సుగలవారిలో నూటికి యెనభైమంది పయేరియా అను భయంకరమైన పండ్లజబ్బుకు బలియగుచున్నారు. లేతచిగుళ్లనుండి నెత్తురుకారుచున్నచో అది పయేరియాకు మొదటిగుర్తు. జబ్బు బాగుగా మందిరినంతవరకు వేచియుండవద్దు. ప్రతిరోజు చిగుళ్లకు ఫార్‌హాన్సు వాడుమొదలిడుము. ఎందుచేత నవగా పయేరియాను నివారించి ఫార్‌హాన్సు సూక్ష్మ విషక్రిములను సంహరించును.

రోజుకు రెండుపర్యాయములు వంతున ఫార్‌హాన్సు వాడుచున్నయెడల పండ్లు శుభ్రముగా తెల్లబడుటయే కాక చిగుళ్లు గట్టిపడి పయేరియావ్యాధి అంకురింపదు.

F-65



Forhan's
నోటిచిగుళ్లకు

కాంపిలుకు వ్రాసి తెప్పించుకొనుడు

ముల్లర్ మార్క్లీన్ అండ్ కో.,
28 జే, చర్చిగేటుస్ట్రీట్, ఫోర్టు, బొంబాయి

ఇంకొల్లు

సురభి నాట్యమండలి ప్రదర్శనములు

(ఒక విశేషము)

ఇంకొల్లు, జూన్ 5:—

ఆంధ్ర నాటక కళోద్ధారక బిరుదాంకితులును, సురభి నాట్యమండలి ప్రొప్రయిటరుగారును నిం గోవిందరావుగారు తమ నటబృందముతోడ మా యింకొల్లు గ్రామమునకు 8-5-35 తేదీన వచ్చియుండిరి. దర్శనపత్రము వెనుక వారిచే స్వంతముగ నిర్మింపబడిన రేకు పెండాలులో నిప్పటికి 10 నాటకములు, సంపూర్ణభారతము, సావిత్రి, సంపూర్ణరామాయణము, సతీ అనసూయ, సుభద్రాపరిణయము, కనకతారా సన్నివేశాలను ప్రదర్శించియుండిరి. ప్రతి ప్రదర్శనము మిక్కిలి రమణీయమైయలరారుచు వందలకొలది ప్రేక్షకుల నాకర్షించినది. వారి ట్రూప్పునకు మేమను సీనరీ ఆర్డెంజిమెంట్లు, లైట్లకు వైభవర్కు అద్భుతముగా నున్నవి.

అలసత్వము కాకముందే పయేరియా వ్యాధిని ఆటంకపరుచుము

ప్రథమ పర్యాయము. అందరును చైర్మన్ గారి యింటికి వెళ్లిరి. కూలీలు ఎన్నుకొన్న ప్రతినిధులును, కూలీలలో కొందరు పెద్దలు కలసి చైర్మన్ గారితో తమ కష్టములనుగూర్చి చెప్పుకొనగా, చైర్మన్ గారు శ్రద్ధగా వినిరి. వారికి ఏ మాత్రము యిబ్బంది కలిగించనియూ, పూర్తి బయటకొంత ఖాళీస్థలము ఏర్పాటుచేసి నీటి వసతి, నివాసమునకు కావలసిన సౌకర్యములు త్వరలో చేయించెదనని వాగ్దానమొసగిరి. తరువాత జయజయధ్వానములతో కార్మికులందరు పాటలుపాడుచు యింటికి వెళ్లిరి. దాదాపు 300 వరకు కూలీలచే సంతకములను నివాసాలు పెట్టించి చైర్మన్ గారికి అర్జీకూడ దాఖలుచేసిరి. సదరు అర్జీ బచ్చేమునిసిపల్ కౌన్సిలు నీటిసంఘంలో నర్చించబడునని చైర్మన్ గారు తెలిపిరి. ఈ సందర్భములో నొక సంగతి చెప్పవలసియున్నది. పైచెప్పబడిన కూలీ సంరక్షణసంఘము నాలుగు మాసములక్రింద స్థాపించబడి కార్మికుల క్షేమము కొరకును, ఐశ్వర్యముకొరకును, చాల పాటుబడుచున్నది. ఈ పట్టణములో జట్కాబండివాళ్ల సంఘముపెట్టి రైల్వే కంపెనీవారు వారిపై విధించిన పన్నును తీసివేయించినది. ఈ సంఘమే, ప్రెస్ పనివాండ్ర సంఘము నాలుగురోజుల క్రిందనే స్థాపించబడినది. ఇంక చెన్నియో పట్టణములో కూలీల పక్షము పట్టుదలగా పని చేయుచున్నది. (ఒ. వి.)

క్వెట్టాలో అవాంతర ప్రళయంవంటి భూకంపము

వేలకొలదిగా మనుష్యులు మృతినొందడం

ఇండియా దొరతనంవారి ప్రకటన

జపాను, న్యూజీలండు దేశాలవారి సానుభూతి

సి. ఎఫ్. ఆండ్రూసుగారి సహాయసన్నాహం

ఇండియా దొరతనమువారి ప్రకటన

దురభిప్రాయాలను కలిగించేవదంతులను నమ్మకూడదు

సిమ్లా, జూన్ 5:—

క్వెట్టాలో కలిగిన గొప్ప భూకంపాన్ని గురించి దురభిప్రాయాలను కలిగించే వదంతులు చాలా బయలుదేరుతున్నాయి. అందువల్ల గవర్నరు జనరలు సంఘమువారు నిజంగా జరిగిన విషయాలను ప్రకటించడానికి నిశ్చయించారు.

"క్వెట్టానగరానికి నీలు వేశారు"

అని ఒకటి రెండు రోజులక్రితంవచ్చిన అధికార ప్రకటనలో వుంది. నీలు వేశారనగానే "భూకంపంవచ్చిన 48 గంటలకు పట్టణంలోకి ఎవరునురాకుండా చేశారు. కష్టపడుతూవున్నవారికి సహాయము చేసేందుకుగాని, ప్రాణంతోవున్న వారిని సురక్షిత స్థానాలకు చేర్చడానికిగాని నీలు లేకుండా పోయింది అని అపభ్యాన్యానం చేశారు. ఇదికేవలం అసత్యం. అక్కడ ప్రాణంతోవున్న వారినందరిని సైనికులు సురక్షిత స్థానాలకు చేరుస్తూనేవున్నారు. ఇటువంటి సమయంలోనే దోపిడీలు మొదలైనవికూడా జరుగుతాయి. అంటువ్యాధులు వ్యాపించి మిగిలినవారిని కూడా నాశనంచేస్తాయి. అందువల్ల డాక్టరుల సలహాప్రకారం పనిలేనివారెవరున్ను నగరంలోకి రాగూడదని ఉత్తరువుచేయవలసివచ్చింది. అంటువ్యాధులకు గురికాకుండా సహాయం చేస్తున్న సైనికులకు ముఖపట్టాలు (గాసుమాస్కులు) యిచ్చారు.

బీహారు భూకంపంలో కొన్నియిళ్లైనా మిగిలాయిగానే యిక్కడ అన్నీ కూలిపోయినవి గనుక వాటిక్రింద పడ్డవారిలో యెక్కడున్నా ప్రాణంతో వుండలేరు. కాని ఆలాగు నపేక్షచేయడంలేదు. కూలిపోయినరాళ్లు మొదలైన వాటిని తీసిచూడడానికి చాలమందిని నియమించారు. ఈపని మొదటపైనికులే చేశారుగాని మనుష్యులను సామానులను బయటకు తీయడానికి యిప్పుడు ప్రత్యేకంగా సిబ్బందిని యేర్పాటు చేశారు. ఈలాటి సిబ్బందులను యింకా చాలాహెచ్చుగా క్వెట్టాకు పంపుతారు. నిన్న 4 వ తేదిని ప్రత్యేక సిబ్బంది వారు యీపనిని ప్రారంభించారు. కాని దుర్వాసనదుర్భరంగా వుండుటవల్ల ఆ పని చేయడం దండగట్టలంగాకనబడుచున్నది. అందువల్ల నిన్న మధ్యాహ్నం మళ్లీ ఆ పని నిలిపి వేశారు. నగరంలో యిప్పుడు పైనికులేవ్వరూ లేరు. వెలుపల మాత్రం నగరం చుట్టు కాపలావున్నారు. మళ్లీ యీ పని ప్రారంభించడానికి ఎప్పుడు వీలవుతుందో తెలియదు.

ఫిరంగి మందు పెట్టి నగరాన్ని పేల్చి వేస్తారు

అని మరొక వదంతి బయలుదేరింది. మానవసహజమైన భూతదయగల వారెవరూ ఈలాటి దారుణాలకు వడిగట్టరు. అది అలావుంచగా యిది ఎంతమాత్రం కూడా సాధ్యంకాదు. ఆ నేలవేల యకరాల విస్తీర్ణం గల ప్రదేశాలలో వున్న గోడలు యిళ్లు మొదలైనవాటి నన్నిటిని భస్మం చేయగల ప్రేలుడు మందు యేదిన్నీ లేదు.

బీహారులో కొన్నియిళ్లు చాలామట్టుకు కూలినవాటిలో కొన్నిగోడలు నిలిచివున్నాయి. అవి కూలిపడితే మనుష్యులు చనిపోతారు. సామానులు చెడిపోతాయి. అందువల్ల అలాటివాటిని పడగొట్టవలసి వచ్చింది. క్వెట్టాలో యిళ్లు పూర్తిగా కూలిపోయినాయిగాని భగ్నసగం కూలలేదు.

నగరంలోకి వెళ్లగోలేవారు ఇండియా ఆడ్జుటెంటు జనరలువద్దనుండి ప్యాసుతీసుకోవాలి అని పుత్తరువుచేశారని ఇదివరకే ప్రకటించబడ్డది. తమ బంధువుల స్థితిగతులను తెలుసుకోవడానికి చాలామంది అక్కడికి రాగోరడం సహజమే. సహాయం చేయడానికి సిద్ధంగావున్నామని చాలా సంఘాలవారున్ను వ్యక్తులున్నుకూడా ప్రార్థనవున్నారు. కాని ప్రస్తుతం యీలాటి పుత్తరువుచేయకతప్పదని గవర్నరుజనరలు సంఘంవారు నిశ్చయించారు. (1) నీటి సరుపాయం బొత్తిగా లేదు. (2) రైలుమార్గాలు రోడ్లుకూడా చెడిపోయినందున రాకపోకలకు బొత్తిగా వీలులేదు. (3) కలరావ్యాధి బయలుదేరుతుందని డాక్టరులు చాలా భయపడుతున్నారు. (4) నిలవడానికి నీడ లేదు. ఆహారపదార్థాలు దొరకడంలేదు. (5) చాలగా మిగిలిన ప్రజలందరున్ను సైనికులున్ను కూడా డేరాలలోనే వుంటున్నారు. ఆడేరాలుకూడా దొరకడంలేదు. (5) బ్రతికివున్నవారిని యితరస్థలాలకు పంపడానికిన్నీ గాయాలుతగిలినవారికి చికిత్సచేయడానికి నైద్యులను అక్కడికి పంపడానికిన్నీ మిగిలిన యితరపదార్థాలు గాలిమార్గాలు మొదలైన వాటి నన్నిటిని దొరతనంవారికి వుపయోగించవలసి వున్నది. (6) ఇదివరకే అక్కడ చాలాసారులు చిన్నచిన్న భూకంపాలు మళ్లీ మళ్లీవచ్చాయి. అవి యిటుపైని రావని చెప్పడానికి వీలులేదు అని మళ్లీవస్తాయనే అందరు భయపడుతున్నారు.

అక్కడ యింకా బాగాపరిస్థితులు యేర్పడేవరకు యీ నిరోధం వుండకతప్పదు. అంటే అక్కడవుండేవారిసంఖ్య వీలైనంతతక్కువగానే వుండాలి.

భూకంపంవల్ల చనిపోయినట్టిన్నీ, గాయములు తగిలినట్టిన్నీ భారతీయుల పేర్లపట్టికలను తయారు చేయడానికి యిప్పుడు యెంతమాత్రం వీలు లేకుండా వుంది. చాలా కుటుంబాలు పూర్తిగా నాశనమయ్యాయి. చాలా యిళ్లు రూపు లేకుండా పోయాయి. కాబట్టి, యితడు ఫలానా అని గుర్తించడానికే వీలు లేకుండావుంది. ప్రభుత్వ కార్యాలయాలలోనున్ను, రైల్వేలలోను పని చేస్తున్నవారిలో నష్టమయిన వారి పేర్లను తెలిసినంతవరకు ప్రకటిస్తూనే వున్నారు. ప్రజలలో బ్రతికివున్నవారిపేర్లను ప్రకటించడానికికూడా యేర్పాట్లు జరుగుతున్నవి. వారినందరిని కాపాడిన తరువాతగాని యిదికూడా జరగదు.

ఈవిషయంలో సింధు పంజాబురాష్ట్రముల ప్రభుత్వాధికారులుకూడా సహాయం చేస్తున్నారు. ఈవిషయంలో నిరాధారులైన వార్తలను పత్రికలవారు ప్రకటించడం మానేసి దొరతనానికి సహాయం చేస్తారని దొరతనంవారు ఆశిస్తున్నారు. తెలిసిన సమాచారాల నన్నిటిని దొరతనంవారు వెంటవెంటనే పత్రికలవారికి పంపుతూనే వుంటారు" అని యిండియా దొరతనంవారు ప్రకటించారు.

జపాను విదేశాంగమంత్రి రాజప్రతినిధికి తంతివార్తలు

"బ్రిటిషు బెలుచిస్థానులో అతి దారుణమైన భూకంపం కలిగిందన్న వార్త వినడంవల్ల చాలా విచారిస్తున్నాను. జపానుదొరతనంవారిపక్షాన మనఃపూర్వకంగా సానుభూతిని అందజేస్తున్నాను. వేలకొలది మనుష్యులు చనిపోయారని పత్రికలో ప్రకటించారు. ఇది అతిశయోక్తులనే అనుకుంటాను" అని జపాను విదేశాంగమంత్రి రాజప్రతినిధికి తంతివార్తను పంపాడు.

"జపానుదొరతనవారున్ను మీరున్ను దయతో సానుభూతిని తెలిపినందుకు కృతజ్ఞుడను. పత్రికలలో ప్రకటింపబడ్డ సంఖ్యకంటె నిజంగా చనిపోయినవారిసంఖ్య చాలా హెచ్చుగానే వుందని దరిమిలావార్తలవలన తెలుస్తున్నది" అని యిండియాగవర్నరుజనరలు తంతివార్తను పంపించారు.

న్యూజిలండు గవర్నరుజనరలుకు రాజప్రతినిధికి తంతివార్తలు

"న్యూజిలండుప్రజలున్ను, దొరతనంవారున్ను అతిదారుణమైన యీసమాచారం విని చాలా విచారిస్తున్నారు. ఆప్రాంతంలో నివసిస్తున్న ప్రజలలో హతశేషులైనవారికి మనఃపూర్వకంగా సానుభూతి తెలుపుతున్నాను" అని న్యూజిలండు గవర్నరుజనరలు తంతివార్తను పంపాడు.

"మీ దొరతనంవారున్ను న్యూజిలండుప్రజలున్ను దయతో సానుభూతితంతివార్తను పంపినందుకు చాల కృతజ్ఞుడను. మొదట తెలిసిన సమాచారాన్ని బట్టి ఊహించినదానికంటె చాలా అధికంగానే ప్రాణనష్టమున్ను ధననష్టమున్నుకూడా కలిగిందని దరిమిలావార్తలవల్ల తెలుస్తున్నది. పెక్కువేలమంది చనిపోయారు" అని రాజప్రతినిధి తంతివార్తను పంపించారు.

సి. ఎఫ్. ఆండ్రూసుగారు బహిరంగ సభను యేర్పాటుచేయడం

ఈనాళ రాత్రి జయినుమందిరంలో ఆండ్రూసుగారు బహిరంగసభను యేర్పాటుచేశారు. ఆ సభకు పెక్కువందలమంది వచ్చారు. ఆసభలో ఆండ్రూసుగారు వుపన్యసించారు.

"క్వెట్టాభూకంపంవల్ల నష్టపడిన యూరోపియనులపేర్లు పూర్తిగా ప్రకటించారుగాని భారతీయులపు చాలా అందోళన కలిగింది గనుక సాధ్యమైనంత త్వరలోనే భారతీయుల పేర్లనుకూడా పూర్తిగా ప్రకటిస్తారని నమ్ముతున్నాను. వైద్యసహాయం మొదలైన సహాయాలన్ని వెంటనే చాలా హెచ్చుగా జరుగవలసివున్నది. సహాయం చేయగోరువారికి యేలా టి అభ్యంతరాలను కలిగినవూరూరు. బీహారులో భూకంపం కన్నిచోటుల భారతి కాంగ్రెసు అధ్యక్షులు బాబూ రాజేంద్ర ప్రసాదుగారు నష్టపరిహారనిధిని యేర్పాటు చేశారు గనుక యిప్పుడు కూడా వెంటనే అలాటినిధిని యేర్పాటుచేయగోరుతున్నాను. భారత దేశీయులు యావన్మందిన్నీ శక్తివంచన లేకుండా సహాయం చేస్తారని నమ్ముతాను. ఇది అందరికిన్ని కూడా సంబంధించిన పరోపకార విషయంగాని, రాజకీయ విషయం కాదు గనుక అన్నిపార్టీలవారున్నూ దీనికి తోడ్పడగోరుతున్నాను. ఇంత దారుణమైన భూకంపం యీవరకు ఎక్కడకూడా జరుగలేదు. బీహారు భూకంపంవల్ల కలిగినదానికంటె నూరురెట్లు ఎక్కువనష్టం యిప్పుడు కలిగింది. దేశంలోవున్న దొరతనంవారికన్న రైల్వేవారికిన్ని వెంటనే సహాయం చెయ్యాలి. లేకపోతే ప్రాణనష్టం యింకా చాలా అధికమవుతుంది.

క్వెట్టాలో యిప్పుడు సహాయం చేస్తున్నవారు కూడగా వుండికిన్నీ ప్రాణాలు కాపాడేయడం చేయకుండానే సహాయం చేస్తున్నారు. నిజంగా ఆపద్బాంధవులు స్వార్థత్యాగులు అనేపేరు వీరికి సార్థకం అవుతుందని ఒకరిపోర్టులో వుంది. పదిమంది చేయవలసిన పనిని ఒకొక్కడు చేస్తున్నాడు." అని యింకో నివేదికలోవుంది. పీరిశమను తగ్గించడానికి అందరు పూనుకోవాలిగాని పీరిశమను హెచ్చించే యేపనిని యేమరుపాటువల్లనైనా యెవ్వరున్ను చేయకూడదు.

ఇప్పుడు చాలా నిరాధారాలైన వదంతులు బయలుదేరుతున్నాయి. వీటిని మనం నమ్మకూడదు. దొరతనమువారు ప్రకటించే వార్తలవల్లనే నిజస్థితి తెలుస్తుంది. దొరతనమువారు ప్రతి విషయాన్ని ప్రజానాయకులకు తెలుపుతూ వారితో ఆలోచిస్తారనే నేను నమ్ముతాను. బీహారు భూకంపం వచ్చినప్పుడు కాంగ్రెసువారు గొప్ప సహాయం చేశారు. ఇప్పుడు మళ్లీ అలాగే సహాయం చేస్తామని దొరతనంవారికి తెలియజేశారు. మన దేశంలో రాష్ట్రీయ మండలాది సంఘాలను యేర్పరచి కట్టుబాటులో పనిచేస్తున్న సంస్థ కాంగ్రెసు ఒక్కటే. కాంగ్రెసువారున్ను దొరతనంవారున్ను కలసి పనిచేస్తేనే గాని హెచ్చుమందికి సరుపాయం కలుగదు. కావున దొరతనంవారు కాంగ్రెసువారి సహాయాన్ని మనఃపూర్వకంగా స్వీకరిస్తారని నమ్ముతాను" అని ఆండ్రూసుగారన్నారు. తరువాత ఈ దిగువ తీర్మానములు సభవారు ఆమోదించారు.

(1) చనిపోయినట్టిన్నీ అన్నివర్ణాలవారి కుటుంబాలవారికిన్నీ యీ సభవారు మనఃపూర్వకంగా సానుభూతిని తెలుపుతున్నారు. ఇటువంటి మహాపదలో నిలవబడడానికి తగినంత ధైర్యాన్ని వారికి కటాక్షించగలందులకు భగవంతుని ప్రార్థిస్తున్నారు.

(2) ఆ ప్రదేశాలలో సేవ చేయగోరే వారికి యేలాటి నిరోధాలను కలిగించగూడదు.

(3) అన్నిదేశాలవారున్ను సహాయనిధికి అధికంగా ధనం యిస్తుండవలె నని కోరుతున్నారు.

(4) శ్రీ జార్జి చక్రవర్తిగారు జాబితినిధిలో మిక్కిలి పెద్దమొత్తాన్ని యీనిధికి యిప్పించవలె నని కోరుతున్నారు.

ఈ నాలుగు తీర్మానములున్ను ఆమోదింపబడ్డాయి.

"సిమ్లా ఆనాథశరణాలయంనుండి కొంతమందిని క్వెట్టాకు పంపడానికి ఇండియాఆడ్జుటెంటు జనరలుపాసులు యిచ్చాను. వారు రేపు ఇక్కడనుండి బయలుదేరుతారు. క్వెట్టాలో ఆనాథలను బాలబాలికలను సంరక్షిస్తాను" అని డాక్టరు కేశారనాథుగారు సభలో తెలిపారు. (అ. ప్రె.)

భూకంపం భగవంతుని సంకల్పమే

గాంధిమహాత్ముని విశ్వాసము

భగవదుద్దేశము తెలుసుకొన ప్రార్థనచేయాలి

వార్ధాగంజి, జూను 5:—

బ్రిటిషు బెలుచిస్థానులో క్వెట్టాలో జరిగిన భూకంపంవల్ల కలిగిన అతిదారుణమైన ప్రాణనష్టాన్ని తలచుకొన్నంత మాత్రాన్నే స్మృతి తప్పిపోతున్నది. మనుష్యుడు క్రింద పడిపోయినప్పుడే తన్ను లేవదీయమని భగవంతుని ప్రార్థిస్తాడు. ఇప్పుడు క్వెట్టాభూకంపంవల్ల సర్వస్వమున్ను బంధువులున్ను పోగొట్టుకొన్న వారు యీమహాకష్టకాలములో ధైర్యముగా నుండేటట్టు అనుగ్రహింపవలెననిన్నీ, చనిపోయినవారి ఆత్మలకు శాంతిని ప్రసాదించవలెననిన్ని, గాయములు తగిలినవారికి త్వరలోనే ఆరోగ్యం కలిగించవలె నన్ని మన సుందరమున్ను భగవంతుని ప్రార్థించాలి. మళ్లీ క్వెట్టా నగరాన్ని నిర్మించడం మనుష్యులకు అసాధ్యంగానే కనబడుతున్నది. ఈ విపత్తుయొక్క నిజమైన పూర్తివృత్తాంతం ఎప్పటికిన్నికూడా బయటికి రాదనే తోస్తుంది. ఏమంటే దాన్ని చెప్పగలవారంతా చనిపోయారు. వారిని మళ్లీ బ్రతికించలేము.

అయితే మనుష్యప్రయత్నం ఎప్పుడున్నూ జరుగవలసిందే. హతశేషులు దురవస్థలోనున్నారుగనుక వారికి సహాయంచెయ్యాలి. మళ్లీ కట్టడానికి వీలైన వాటిని కట్టకుండామానరు. ఈలాటి పనులన్నీ జరుగవలసిందే గాని యివన్నీ కలసికూడ భగవత్ప్రార్థనకు సమానంకావలేవు.

భగవంతుడంటూ ఒకడుంటే జరిగినసంగతి అతనికి తెలియదా? అతడు తన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి మనం ఎందుకు ప్రార్థించాలి?

భగవంతుడు సర్వాంతర్యామి, సర్వవ్యాపి, అతడు లేనిచోటులేదు ప్రతి శరీరంలోను ప్రతి జీవులలోనుకూడ భగవంతుడున్నాడు. పిపీలికాది బ్రహ్మపర్యంతం అణువులోను మహత్తులోను భగవంతుడు లోపల వెలుపల కూడా నున్నాడు గనుక అతనికి తెలియంది యేది ఉండదు. అతని యిచ్ఛలేకుండా జరుగదు. "శివుని ఆజ్ఞలేక వీడైనా వాడదు" అనేవాక్యం అంతా నిజమే. మనం ప్రార్థించడం మన ఆత్మశోధనకొరకే. మనకు ప్రార్థనతప్ప మరే ఆధారంలేదు. అనేవిషయాన్ని మనం మరచిపోకూడదు. భగవంతుని కటాక్షం లేకపోతే మనుష్యు లెంత బాగా పనిచేసినాకూడ ఫలితములుగదు భగవంతుడు సర్వజ్ఞుడు సర్వశక్తుడు సర్వవ్యాపకుడు ప్రభువు. "కర్తుమకర్తుం అన్యథాకర్తుం సమర్థోయస్యనః ప్రభుః చేయడానికి దానిని నాశనం చేయడానికి లేక మార్చడానికికూడా భగవంతునికి సామర్థ్యం ఉన్నది గనుక అతడు ప్రభువు మనుష్యుడు లేక జీవుడు అల్పజ్ఞుడు, అల్పశక్తుడు అస్వతంత్రుడు, కేవలంభగవదాధీనుడు గాన దాసుడు అనేవిషయాన్ని ప్రార్థనమునకు బాగా జ్ఞాపకంచేస్తుంది. మనస్సును పరీక్షించాలి. దాన్ని పరిశుద్ధంగా చేసుకోవాలి అని ప్రార్థన మనలను హెచ్చరిస్తుంది.

భూలోకంలో యేఆపద కలిగినా అది భగవత్సంకల్పంలేకుండా కలుగదు. ఒక ఉద్దేశం లేకుండా భగవంతుడు దేనినూడా సంకల్పించడు. అని బీహారుభూకంపం కలిగినప్పుడు నేను చెప్పాను. దాన్నే మళ్లీ నేను యిప్పుడుకూడా చెపుతున్నాను. గ్రహణాలు యెప్పుడు పట్టేదిన్నీ యిప్పుడు ముందుగానే పంచాంగాలు మొదలైనవాటిలో వ్రాస్తున్నారు ఈలాగా యిటుపైని భూకంపాలనుగూర్చి గూడ ముందుగానే చెప్పగలుగుతారని నిస్సంశయంగా చెప్పగలను. మానవశక్తి పొందగల విజయాలలో నిది మరియొకటి అవుతుంది కాని ఈలాటివిజయాలు కోటానకోటి కలిగినా ఆత్మపునీతం కాదు. ఆత్మపునీతం కాకపోతే తక్కిన వెన్నియున్నునుకూడ ప్రయోజనంలేదు."

ఇదివరకు యీలాటి మహావిపత్తులు యెన్నో జరిగాయి. వాటి నన్నిటిని మనం మరచిపోయాము అలాగే కొంతకాలానికి దీన్నికూడ మనం మరచిపోతాం. ఆత్మపునీతం కావడం అత్యవసరం అని నమ్మేవారందరున్ను యీలాటి విపత్తులను కలిగించడంలో భగవదుద్దేశాని తెలిసికొనే నిమిత్తం ప్రార్థన చేయవలె నని నేను అందరిని కోరుతున్నాను. వందలకొద్ది సంవత్సరాలపాటు లక్షలకొలది ప్రజలు కలిసి కోట్లకొలది రూపాయిలు వ్యయపరచి నిర్మించిన పట్టణనగరాలు కోటలు మొదలయినవాటినన్నిటిని రెప్పపాటుకాలంలోభగవంతుడు యీలాటి భూకంపాలవల్ల నేలమట్టంచేస్తాడు గనుక మనుష్యుడు ఎంత అల్పశక్తుడైనదిన్నీ వీటివలన తెలుస్తుంది. ఆలాటి ఆపదలు మనకు తటస్థించినపుడు మనముకూడా ధైర్యముగా వాటిని అనుభవించాలి. భగవదాజ్ఞకోసం మనంనిరీక్షిస్తూ ఉండాలి. అందుకు కావలసిన భక్తిజ్ఞానవైరాగ్యధైర్యసాహసాదులు మనకు లభించడానికై మనం భగవంతుని ప్రార్థించాలి"అని మహాత్ముడు యీ వారం హరిజనపత్రికలో వ్రాశారు. (అ. ప్రె.)

క్వెట్టాలో కాపురంవున్న ఒకస్త్రీ వ్రాసియిచ్చిన ఉత్తరం

స్టానియాను హోటేలునుంచి యీనెల 2-వ తేదీని ఆవిడ దీనిని వ్రాసింది

క్వెట్టాలో నేనానాయకుని బంగళాకు ప్రక్కను స్టానియన్సహోటేలువారి బంగళాలున్నాయి అందులోలో ఒకదానిలో నీవిడ వ్రాసిస్తున్నది.

"మేనెల 30-వ తేదీ గురువారంనాడు రాత్రి 8 గంటలకు అనగా వేకువజామున మేం వున్న బంగళాఅంతా విపరీతంగా కదలిపోతూవుండడంవల్ల మాకందరికిన్ని తటాలున వెలుకువవచ్చింది. గోడలు పగిలి పెల్లలువచ్చి పడుతున్నాయి. దీపాలు లేవు. చాలా భయం వేస్తూవుంది. మేమంతా భయంవల్ల గజగజలాడి పోతూవున్నాము. మేము పక్కలమీదనుంచి లేచాం. కోట్లకొద్దీ సంపల్ల కోసం చెదుకుతున్నాము. నేను ఎలిక్ట్రిసులూర్చిని వెలిగించాను. పరంధీమంచి వేలాడుతూవున్న ఎలిక్ట్రిసులైటులు వుయ్యాలూగుతూ పరంధీకి తగిలి తగలడంగా ఎగురుతూవుంది. నేను పడుకున్న మంచానికి ప్రక్కనే నాబట్టల బీరువా వుంది. అది నామంచంమీద పడవలసిందేగాని భగవదనుగ్రహంవల్ల పడలేదు ఇంటికి ముందు భాగంలో మేము భోజనంచేసే గదిలోనే మేము పరుగుట్టియే మేమంతా చనిపోయేవుంగుము. అక్కడనున్న చిమ్నీ పగిలింది పరంధీ కూలిపడిపోయింది. మేమంతా మూలోఒకరి చాపమీద నంపుగా కూచున్నాము. ఎప్పుడు తెల్లవారుతుందా భగవంతుడా అని చూస్తున్నాము, ఈలోగా చిన్నచిన్న భూకంపాలు తరుచుగా వస్తూనేవున్నాయి. ఒకటి రెండు పెద్ద భూకంపాలుకూడా వచ్చాయి. తెల్లవారగానే ఒక పెద్ద భూకంపం వచ్చింది. వెలుతురు వచ్చిన తరువాత చూస్తే నగరంయొక్క శోభఅతి భయంకరంగా కనబడింది కూలిపోకుండావున్న బంగాలాలు వూసులాడుతున్నాయి. నగరంలో బజారు పరూపాలు లేకుండా పోయాయి, దాన్ని తలచుకుంటేనే గుండె చెదరిపోతున్నది. ప్రక్కయింట్లో ఉన్న కెమిస్టున్ను అవసరపడజలుచేసే యంత్రతిన్నీ గోడలక్రింద పడి చదిపోయాయి. క్లబ్బుబంగాళా విరిగిపడిపోయింది. లిట్టనురోడులో పక్కయిల్లయినా నిలవలేదు. అలాటితావులో ఎవరైనా బ్రతికివున్నారంటే అది భగవన్మహిమయనే చెప్పాలి. మా యింట్లో యిటికలు పకటాకటిగా కూలిపడుతున్నాయి. మేము నింపాదిగా బతికితే మా సామానులన్నీ దొరికాయి. నాడిని లేమను ట్రంకు పగిలిపోయింది. స్నానాలగది పూర్తిగా కూలింది. మోటారుబండ్లకొట్టు మాత్రం నిలచివుంది. 31 వ తేదీ శుక్రవారంనాడు పుదయం మోటారులారీలనుండి శవాలను వేసుకొని తీసుకొనివెళ్లారు. రోడ్లమీద శవాలు పరుసలుగా పడివున్నాయి ప్రాణాలతో వున్నవారిని నిన్నటి వరకు తీసుకొని వెళుతూనేవున్నారు ఈ ఘోరాన్ని చూడడం అతిభయంకరంగా వుంది. ఇది నిజమేనా అనే సందేహం కలుగుతూనే వుండేది. బజారు కంతటికి పక్కదుకాణం మాత్రమే కూలిపోకుండా వుంది. ప్రూరి గోడలన్నీ కూలిపోయాయి. నిన్న మాటాడినవారంతా తెల్లవారేసరికివినడం అతిభయంకరంగానే వుంది. స్టాపుకాలేజీకి నష్టంకలుగలేదు. మేము దానిదగ్గిర ఆరుబయటనే పడుకొన్నాము. మళ్లీ భూకంపంలాభయ్యు. అందువల్ల యింట్లోపడుకోవడమంటే చాలాభయంచేస్తున్నది" అని ఆమె వ్రాసింది. (అ. ప్రె.)

ఇండియా దొరతనంవారు యిండియా మంత్రికి పంపిన రిపోర్టు

నేడు మధ్యాహ్నంవరకు వుద్యోగులు పంపిన సమాచారములనుబట్టి దీన్ని వ్రాశారు

సిమ్లా, జూన్ 6:—

ప్రజలంతా సరిగానే ప్రవర్తిస్తున్నారు. ఎలెక్ట్రిసు దీపాలున్ను నీటివసతిన్నీ అనుకూలంగానే వున్నాయి. పాలు కూడా సమృద్ధిగానే దొరుకుతున్నాయి. బ్రతికివున్న భారతీయులను బ్రిటిషువారిని బయటికి పంపిస్తున్నారు. ఇంగ్లాండునకు వెళ్లగోరిన ఆర్. ఏ. ఎఫ్. కుటుంబాలవారందరూ క్వెట్టా నుంచి వెళ్లిపోయారు. బ్రిటిషువారిలోమరికొన్ని కుటుంబాలవారు కరాచీకి జయంచేశారు. బ్రిటిషువారిని 7-8 వందల మందిని ముందువారంలో కరాచీలో వుంచుతారు. వారంతా స్టీమరులలో యింగ్లాండు వెళ్లుతారు. భూకంపంవల్ల నష్టమైన సొత్తులను నమోదుచేయడానికి క్వెట్టాలో వక సంఘము యేర్పడ్డది. వీరు యిచ్చిన జాబితాబట్టి కూలిపోయిన యిళ్లను త్రవ్వి వీలైనంతమట్టుకు సామానులను బయటికి తీస్తున్నారు. రైలులో ఎవరైనా సరే జకోబాబాదువరకు వెళ్లడానికి అభ్యంతరంలేదు. ఇండియా అడ్జుటెంటు జనరలు యిచ్చిన ప్యాసు ఉంటేగాని అటుపైని వెళ్లగూడదు.

1. క్వెట్టాలోను పరిసరమండలాలలోను మొత్తం 56 వేలమంది చనిపోయినారని పత్రికలలో ప్రచురించారుగాని యిదంతా నిజమే అని చెప్పడానికి ఆధారాలులేవు. చుట్టుపట్ల గ్రామాలలో చాలామంది చనిపోయినట్లు నిజమేగాని అంకెలు సిసలుగా తెలియలేదు. 2. బ్రిటిషువారి సంగతి క్రొత్తగా యేమిన్నీ తెలియలేదు. 3. భారతీయులలో చనిపోయినవారి పేరులను తెలుసుకోవడానికి వుద్యోగులు ప్రయత్నం చేస్తున్నాను. విమానటపామీద మళ్లీ ఒక పట్టిక పంపుతారు. దాన్ని యిండియాలో ప్రకటిస్తారు. తంతి కార్యాలయాలలో పని మిక్కిలి అధికంగా వుంది కనుక యీ జాబితాలను తంతివార్తలద్వారా పంపడానికి వీలులేదు. క్వెట్టాలో గాయాలుతగిలినవారిని 8500 మందిని ఆసుపత్రులలోనే యుంచి చికిత్స చేస్తున్నారు. ఇంకా చాలామంది మధ్యమధ్య వచ్చి చికిత్స చేయించుకొని వెళ్లుతున్నారు. నిరాశ్రయుల శిబిరంలోకూడా చికిత్స జరుగుతున్నది. ఆసుపత్రులలో నున్నవారిని బండా త్వరలోనే పంపించడానికి వీలు కావచ్చును. లేకపోతే కోర్టులో అనగా సుప్రీంకోర్టులు జరిగే స్థలంలో ఒక నిరాశ్రయులశిబిరం వుంది. ఆ శిబిరంలో కొన్ని కుటుంబాలవారున్నారు. ఆసుపత్రులలోనుంచి పంపించబడ్డవారు ఆ శిబిరాలలోనున్న తమ కుటుంబములవారిని కలిసికుంటున్నారు. వీరికి చికిత్సచేయడానికి బొంబాయి, సంయుక్తరాష్ట్రాలు, పంజాబు చరిపాద్దు రాష్ట్రాల దొరతనాలవారు ఆసుపత్రులను ఏర్పరుస్తున్నారు.

క్వెట్టానుండివచ్చిన నిరాశ్రయులకు తాత్కాలిక వ్యయాలకు బసలను ధనాన్ని ఆహారాన్ని యిచ్చి వారికి చికిత్స చేయించడానికి పంజాబు సింధు దొరతనాలవారు కోస్రీలో ఒక సంఘాన్ని యేర్పరుస్తున్నారు. కోస్రీకి వెళ్లినవారి పేర్ల జాబితాలను ఆక్కడ తయారుచేసి పత్రికలకు పంపుతారు. ఆయా మండలాలకు వచ్చే నిరాశ్రయులకందరికి బసలకు ఆహారాన్ని యివ్వవలసిందని డిప్యూటీకమిషనరు కందరికిన్ని ఉత్తరువులను పంపడమయింది" అని యిండియా దొరతనంవారు యిండియామంత్రికి రిపోర్టు పంపించారు. (అ. ప్రె.)

పంజాబుకాంగ్రెసుసంఘం వారి క్వెట్టానిధి

లాలా దునిచందుగారు (అంబలా) యేర్పాటుచేశారు

లాహోరు, జూను 6:—

క్వెట్టా భూకంపవస్తు పరిహారనిధిని పంజాబు రాష్ట్రీయకాంగ్రెసు సంఘాధ్యక్షుడు అంబలా అడ్వకేటు లాలా దునిచందుగారు యేర్పాటుచేసి ఒకవిజ్ఞప్తిని ప్రకటించారు. రాష్ట్రీయకాంగ్రెసు సంఘసభ్యులు యిప్పటికే ఒకవిజ్ఞప్తిని ప్రకటించారు. ఇటువంటివిషయాలలో ఇంగ్లాండుదేశంవారికల్ల మనం ఒకవిషయాన్ని నేర్చుకోవాలి. బాధ్యతగల సంఘంవారు విజ్ఞప్తిని ప్రకటించినంతమాత్రంచేతనే ప్రజలువిస్తారంగా ధనాన్ని యివ్వవలెను. ప్రతివారి వద్దకు స్వయంగారావడం అసంభవం. ధనవంతులు ధనాన్ని నేరచేశగోరినారు తమనేరను వెంటనే మనఃపూర్వకంగా పసుత్రించవలసిన తరుణం వచ్చింది. ఇటువంటి ఆపస్సమయాలలోనే ప్రజలలో జాతీయత అపయత్నంగానే తొలాలా అధికమవుతుంది. జాతీయత పీనివిశేదాలు తొలగిపోయి అందరుకలసి పనిచేస్తారు. కాబట్టి అందరున్ను శక్తివంచనలేకుండా సహాయంచేయవలెనని నేను పంజాబురాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారి పక్షాన ప్రార్థిస్తున్నాను." అని దునిచందుగారు వ్రాశారు. (అ. ప్రె.)

రాజప్రతినిధిగారి నిధికి ఇంకను హెచ్చువిరాళము లివ్వబడుట

గ్రాత్తఢిల్లీ, జూన్ 6:—

నేడుదయముకూడిన ఢిల్లీ మునిసిపలు సంఘము యొక్క సమావేశమందు, రాజప్రతినిధిగారి క్వెట్టా భూకంపనిధికి రూ. 5000 ల నిచ్చుటకును, మరియొక అయిదువేల రూపాయలు వెంటనే పంపించి క్వెట్టానుంచి వచ్చువారిని రక్షించుట కొక యుపసంఘమును నియమించుటకును, పురజనులను విరాళముల నివ్వుమని కోరుటకును తీర్మానించబడెను (అ. ప్రె.)

భారతప్రభుత్వమునకు బొంబాయి గవర్నమెంటువారి జవాబు

పూనా, జూన్ 6:—

బొంబాయిలో, క్వెట్టానుండియా తత్పరిసర ప్రదేశములనుండియా గాయపడి వచ్చువారి కెంతమందికి సౌకర్యము లేర్పాటుచేయుటకు వీలుందునని భారత ప్రభుత్వమువారు అడిగియుండిరి. అందుల కీ క్రింది ప్రత్యుత్తర మివ్వబడినట్లు అధికార వర్గమువారివల్ల తెలియుచున్నది:—

భూకంపము జరిగిన ప్రదేశమునుండి గాయపడి వచ్చు 2500 మందికి బొంబాయిలో స్థలమొసగుటకు వీలుగలదని తెలుపబడినది. సింధు రాష్ట్రమున 5000 మందికి చోటు కలదు. భారతప్రభుత్వముయొక్క ప్రత్యుత్తర మింకను అందలేదు. గాయపడినవారిని దూరమునున్న బొంబాయికి తెచ్చుట కష్టముగనున్నది. లేనియెడల బొంబాయిలో ఇంకను హెచ్చుమందికి సౌకర్యముల నేర్పాటుచేయ వీలుగలదు. (అ. ప్రె.)

చరాసులకు కలిగిన నష్టము చాల కోట్ల ఖరీదు అగుచున్నది

సిమ్లా, జూన్ 6:—

నూటముప్పై మైళ్ల నిడివి, ఇరువదిమైళ్ల వెడల్పుగల ప్రదేశములో నీ భూకంపము సంభవించినది. సంవత్సరమందలి ఈ ప్రాంతములో క్వెట్టా జనసంఖ్య 45000 లనియు, కాలట్ జనసంఖ్య 3000 లనియు మస్తుంగ్ జనసంఖ్య 7000 లనియు అంచనా వేయబడినది. గ్రామముల జనసంఖ్య వివిధములుగ నుండును. ఈ ప్రదేశములో నున్న గ్రామములలో 100 గ్రామములు పూర్తిగ తుడిచి పారవేయ బడినవి. నిరాధారులై నిలుచు

క్వెట్టానుండి ఆంగ్లేయులను పంపివేయుట ప్రారంభ మైనది

కరాచీ, జూన్ 6:—

రాయల్ విమానపుదళమునకు చెందినట్టియు, మిలిటరీ యుద్యోగులయొక్కయు ఆంగ్లేయ స్త్రీలు, బిడ్డలు క్వెట్టా నుండి పంపివేయబడుట నేటితో ప్రారంభింపబడెను. మొట్టమొదటి స్పెషల్ బండి 200 మందితో క్వెట్టా నుండి బయలుదేరినది. వీరిలో కొందరు హైదరాబాదు (సింధు), కరాచి కంటోన్మెంటులలోదిగి వెళ్లిరి. నేటిరాత్రి 7గంటలకు యూరోపుఖండమునకు బయలుదేరి పోవు తపాలా స్టీమరులో వెళ్లుటకు 60 మంది కియిమారి రేవులో కాచుకొని యున్నారు. (అ. ప్రె)

కాశ్మీర మహారాజుగారు రూ॥ 10000 ల నిచ్చుట

శ్రీనగరము, జూన్ 6:—

రాజప్రతినిధిగారి విజ్ఞాపనము ననుసరించి కాశ్మీర మహారాజుగారు రూ॥ 10000 లను భూకంపనిధికి యిచ్చిరి. (అ. ప్రె.)

క్వెట్టానుండి గాయపడినవారు వచ్చుట

అలహాబాదు, జూన్ 6:—

క్వెట్టా విపత్తుకేంద్రమునుండి తప్పించుకొనివచ్చి నవారు చాలమంది యిచ్చటికి వచ్చి తమ బంధుమిత్రులతో నున్నారు. భూకంపపు ఫలితముగ ఏర్పడికలబాధలచే జనులెట్లు అల్లాడి అపాయమే యిచున్న విషయములను గూర్చి వీరు తెలుపుచున్నారు. (అ. ప్రె.)

సం॥ రా॥ గవర్నరుదంపతుల విరాళములు

సైనిటాల్, జూన్ 6:—

రాజప్రతినిధిగారి భూకంపనిధికి తమవ్యక్తిత్వ విరాళము రూ॥ 1000 లను పంపుమా సంయుక్తరాష్ట్రములలోని జనులుకూడ వారివారి శక్తికి వంచనలేనియట్లు తోడ్పడెదరని నమ్ముచున్నట్లు ప్రకటించిరి.

లేడీ హెయింగు సతిగారు రూ॥ 250లనిచ్చిరి. (అ ప్రె)

నైజాంగారు రూ॥ 15000 విరాళము

హైదరాబాదు (దక్కను) జూన్ 6:—

రాజప్రతినిధిగారి భూకంపనిధికి హైదరాబాదు నైజాంగారు రూ॥ 15000 భూకంపవిరాళము నిచ్చిరి.

మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదూర్ గారి విజ్ఞాపనము సహేతుకముగనున్నది

హైదరాబాదు ప్రభుత్వ కార్యనిర్వాహక సంఘాధ్యక్షులగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదూర్ గారు యీ క్రింది విజ్ఞాపనము నుచేసిరి:—

హైదరాబాదు రాజ్యములోని మహాజనులు అదృష్టవశమున యీలాటి మహాఘోరదశలకు ఫలుగాకుండ రక్షింపబడుచున్నందులకై దేవునికి ప్రార్థనలుచేసి వందనసూత్రము లర్పింపవలసియున్నది. తాము సురక్షితముగ నున్నందున ఘోరవిపత్తులకుజిక్కి దర్శనాతీతమగు బాధల ననుభవించుచున్న తమ దేశీయులకు సకలవిధములైన సహాయము చేయుగలస్థితిలో నున్నారు. కావున చేయవలసిన ధర్మకార్యములను చేయుడు.

(అ. ప్రె.)

బర్మా రెడ్ క్రాస్‌వారి రూ॥ 1000ల భూరి

రంగూను, జూన్ 5:—

రెడ్ క్రాసు సంఘముయొక్క బర్మాబ్రాంచ్ కార్యనిర్వాహకవర్గమువారు రాజప్రతినిధిగారి నిధికి రూ॥ 1000ల నిచ్చిరి. (అ. ప్రె.)

బర్మాషెల్ కంపెనీయొక్క ఉచిత రూ॥ 100000 ల విరాళము

రాజప్రతినిధిగారి భూకంపనిధికి 278 వేలు వసూలైనవి

సిమ్లా, జూను 6:—

బర్మాషెల్ కంపెనీవారు రాజప్రతినిధిగారి భూకంపనిధికై రూ॥ 100000 ల విరాళము నిచ్చిరి. పంజాబ్ గవర్నరుగారు రూ॥ 1500 లను సర్ మాణిక్‌జీ దాదాబాయిగారు రూ॥ 500 లను ఇచ్చిరి.

రాజప్రతినిధిగారి భూకంపనిధికి నేటివరకు వసూలైన మొత్తము రూ॥ 278332-8-0 అగుచున్నది. ఈ మొత్తములో కూడ 10 పౌనులు కూడ చేర్చుకొనవలసి యున్నది. (అ. ప్రె.)

మద్రాసు గవర్నరు రూ॥ 2000 ల నిచ్చిరి

ఉదకమండలము, జూన్ 6:—

రాజప్రతినిధిగారి క్వెట్టా భూకంపనిధికి మద్రాసు గవర్నరు ఎర్స్కైన్ ప్రభువుగారు రూ॥ 2000 ల నిచ్చిరి. (అ, ప్రె.)

బొంబాయి మేయరుగారి రిలీఫ్ పనులు

బొంబాయి, జూన్, 6:—

ఇదివరలో కరాచీకి మేయరుగనుండి నవజ్బైజీ మెహతాగారి బోల్కను అనుసరించి బొంబాయి మేయరు నారిమెనుగారు డాక్టర్లను, నర్సులను, కరాచికి పంపనున్నారు. (అ. ప్రె) ప్రె)

క్వెట్టాలోని డఫరిన్ ఆస్పత్రి

సిమ్లా, జూన్ 7.—

క్వెట్టాలోని డఫరిన్ ఆస్పత్రియందు దేబది మంది హిందూస్త్రీ రోగులుండిరనియు, వారందరును ప్రసూతములు పండి అప్పించుకొనగలిగిరని యు అయితే వారిలోనొక స్త్రీమాత్రము మృతశిశువుముఖమున బడెననియు, ఆస్పత్రికి అధిపతిగనుండిన (మేట్రన్) స్త్రీ ఆ ఆస్పత్రిమూలివపుడు వానిక్రింద పడిపోయెననియు వీరవ ఆమె రక్షింపబడెననియు, ఇప్పుడామె ఆరోగ్యమును సంతృప్తికరముగ గ్రోలుకొనుచున్నదనియు, డా. ప్రాక్టర్ రిమ్సుగారును తిరిగి ఉద్యోగులును క్షేమముగ నున్నారనియు నుద్యోగేతరుల మూలమునవార్త వచ్చి తెలిసినది. అ. ప్రె. స్పె.

అంటువ్యాధులు చెలరేగునను భీతి

హైందవ ఆహారపదార్థములు కాయగూరలు కావలెననుట

కరాచి, జూన్ 6:—

అంటువ్యాధులు చెలరేగ ననుభీతి బాధించుచున్నదనియు, వానిని తలయెత్తనీయక జేయుటకై సకలసన్నాహములును చేయబడె ననియు, జాకోబాబాదులోని డిప్యూటి కమిషనరవద్దనుండి సింధుకమిషనరకు తంతివార్త వచ్చినది. జాకోబాబాదుబాటి క్వెట్టావంకకు ప్రయాణీకుల నెవ్వరిని పోనియ్యుటలేదనియు, హైందవ ఆహారపదార్థములను, కాయగూరలును అత్యావశ్యకముగ కావలసియున్నవనియు ఆతంతిలో తెలుపబడియుండెను. సింధుకమిషనరు యీవార్తను వెంటనే మేయరు రిలీఫ్‌కమిటీకి తెలియజేసిరి (అ ప్రె.)

మద్రాసు మేయరుగారంపిన తంతి

మద్రాసు, జూన్ 7:—

మద్రాసుమేయరు చెట్టినాడు కుమారరాజాగారు జూన్ నెల మొదటి తేదిన యీక్రింది తంతి వార్తను రాజప్రతినిధిగారికి పంపిరి:—

క్వెట్టా నివాసులకు సంభవించిన ఘోరవిపత్తునకై మద్రాసు నగరము చాల పరితపించుచున్నది. ఆత్మబంధువులను ప్రియమిత్రులను పోగొట్టుకొన్నవారికి మామూలమున మద్రాసు పౌరుల తరపున సానుభూతి నందజేయుచున్నాను. మీరు గావించిన విజ్ఞాపననుసరించి మద్రాసు నగరము ఇండియా ఇతరభాగములు తనుకీతిని ప్రత్యుత్తర మివ్వగలవని విశ్వసించుచున్నాను.

రాజప్రతినిధిగారి ప్రత్యుత్తరము

రాజప్రతినిధి గారి ఆంతరంగిక కార్యదర్శిగారి వద్దనుండి నిన్న చెట్టినాడు కుమారరాజాగారికి ఈక్రింది జవాబు వచ్చిచేరినది.—

క్వెట్టా భూకంపమునకు బలియైనవారి పట్ల మీరును మీమద్రాసు పురజనులును సానుభూతి జూపుచు పంపిన తంతికి వందనములు నర్పింపుమని రాజప్రతినిధిగారు నాకాజ్ఞయిచ్చిరి. (అ. ప్రె)

క్వెట్టాలో జరుగుచున్న కార్యములు

క్వెట్టా, జూన్ 6:—

వినాశనమునకు ప్రతిఫలముగా, సంరక్షణ కార్యములు, వైద్యచికిత్స, ఆరోగ్యపోషకపనులు, ఆహారపదార్థముల కదలిక నగరరక్షణ, మొదలగు వానినిగూర్చి మిలిటరీవారు ప్రశస్తమైన ఏర్పాట్లనుగావించిరి. అన్నిసమయము సకాలమునకే నెమ్మదిగా సాగిపోవుచున్నవి. తాత్కాలికముగ నెస్టరన్ కమాండ్‌కు ప్రధానయుద్యోగిగయున్న జనరల్ కార్లస్లేక్‌గారును జనరలుగారి యేజంటు సర్ నార్మన్ కాటరుగారును స్వయముగ అన్ని పనులను తనిఖీజేయుచున్నారు. సివిల్ మిలిటరీ అధికారులు అందరును దివమునకు రెండుమార్లు సమావేశమై చేసినపనులనుగూర్చి తెలుసుకొని చేయవలసిన వానినిగూర్చి నిర్ణయించుకొనుచున్నారు, పత్రికా విలేఖరులుకూడ వీరికి కొంత సహాయపడుచున్నారు.

మదరాసుపటాలమే మొట్టమొదట సహాయకార్యములకు దిగినది

నగరములో సహాయకార్యములను చేయుటకు మొట్టమొదట దుమికినది మద్రాసు సాపర్సు మైనర్సు 16వ కంపెనీ పటాలమే మొదటినుండి చాలఘన సేవను యీ పటాలము చేయగలిగినది. తరువాత వచ్చినపటాలము 24వ పర్వతదళము. ఇది చాల ఉపయోగకరముగ నుండెను. ఇంకను అనేక పటాలములు తరువాత వచ్చినవి. భూమిలో కూరుకొనిపోయినవారిని బయటికి తీయుటకు చాల ఉపకరించినవి. ఆస్పత్రులలోనుండిన మిలిటరీ లేక సివిల్ ఉద్యోగులను సివిలుమిలిటరీఆఫీసర్లను వదలిపేసిన యెడల గుఱ్ఱపు పందెములాడు స్థలములో 18000 మందికి పైగా ఆహారపానీయములు పంచి పెట్టబడుచున్నవి. ఈకుడారములను జాచిపోవుటకై కమాండింగ్ జనరల్ ఆఫీసరు దినమునకు రెండుమార్లు వచ్చి పోవుచున్నారు. ఈచోట రెండవ అస్పత్రిని తెరచుటకు మిలిటరీవారు యత్నించుచున్నారు.

యూరోపులకు పోనున్నవారికి వసతులు

చాల స్పెషల్ రైలు బండ్లు క్వెట్టా నుండి అనుదినమును నడచుచున్నవి. ప్రయాణీకులకు యేర్పాటు చేయబడిన వసతులను జూచి వారు ఆధికారులను స్తుతించుచున్నారు. నగరము ఖాళీ చేయబడుచునే యున్నది. చాలమంది యూరోపియనులు ఆదివారమునాడును, బుధవారమునాడును స్పెషల్ బండ్లలో కరాచికి వెళ్లెదరు. అటనుండి వారు మెయిలుస్టీమరులో ఇంగ్లాండుకు వెళ్లెదరు.

ఆంగ్లనారీ రత్నముల సేవ

జనరల్ స్టాఫ్ ఆఫీసరుగారి సతీ తిలకము విల్సన్‌సతి స్టీడ్ సతిగారితోకూడ నిన్న ఉదయమున మాస్టంగ్‌నకు వెళ్లెను. భూకంపముచే గాయపడిన వారందరును ఆస్పత్రికి రావలయునని చుట్టుప్రక్కలనుండు పోట్లకు తెలియజేయించెను.

చిదంబరం మునిసిపాలిటీ

మరల ఎన్నికలు జరుగుట

ఉదకమండలము, జూన్ 6:—

రెండు సంవత్సరాలక్రితము చిదంబరం పురపాలక సంఘమును ప్రభుత్వమువారు రద్దుపఱచిరి. వచ్చే ఆగస్టు నెలనుండి మరల సంఘమును యేర్పాటు చేయుదురు. అందుచే ఈనెల ఎన్నికలు జరిగినవి.

మద్రాసు సముద్రతీరమున ఆటస్థలము

"ఎగన్ బ్రిడ్జి"కి దక్షిణమునవున్న మద్రాసు సముద్రతీరమును ఆటస్థలముగా మార్చుటకు మద్రాసు కార్పొరేషన్ వారు సమ్మతింపలేదు. బ్రిడ్జికి ఉత్తరప్రాంతమును ఆటస్థలముగామార్చుటకు కార్పొరేషన్‌వారు సమ్మతించిరి. దీనివిషయమై ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు.

ముకుర్తి ఎలెక్ట్రిక్ స్కీము

ముకుర్తి హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము పని సాగుచున్నది. డాము పునాదిలో సగము తయారైనది. (స్వ. వి.)

రిజర్వుబ్యాంకు గవర్నరు ఇంగ్లాండు ప్రయాణము

బొంబాయి, జూన్ 6:—

రిజర్వుబ్యాంకు గవర్నరు సర్ ఒస్ బోర్న్ స్మిత్, చర్ యం. విశ్వేశ్వరయ్య, డబ్లు జె. హెలోనె, వాల్‌చందు హీరాచందు గార్లు విక్టోరియా స్టీమరులో ఇంగ్లాండువెళ్లుచున్నారు. స్మిత్‌గారికి వీడ్కోలు సలుపుటకు పలువురు వర్తకప్రముఖులు హాజరైరి. భారత ప్రభుత్వ ఆర్థిక సభ్యుడు సర్ జేమ్సు గ్రిగుగారు స్మిత్‌గారితో వెండిధరను గూర్చియు, గ్రాత్తరూపాయి ఋణమును గూర్చియు మాచ్చటించిరి. రూపాయి ఋణము జూన్ మాసవవారములోగాని, జూలై మొదటివారములోగాని వసూలుచేయుదురు. ఈఋణమునకు 8% వడ్డీ. వెండిధరనిషయమై అమెరికా ప్రభుత్వమువారు చేయు సన్నాహమును గమనించెదరు. ఇంకా 15 దినములు చూచితర్వాతఏదో ఒకచర్యకైకొనెదరు.

మోటారు కంపెనీ

బొంబాయిలో ఇండియన్ మోటారు కంపెనీ ఏర్పాటు చేయబడునని ఇదివరలో సూచించిరి. దీనివిషయమై విశ్వేశ్వరయ్యగారిని ప్రశ్నింపగా వర్తకప్రముఖులు ఈవిషయమై ఆతురపడుచుండిరనియు, ఇంకా ఏది నిర్ధారణ కాలేదనియు చెప్పిరి. యూరపులో వీరు మోటారుపరిశ్రమకు సంబంధించిన విషయములను గమనించెదరు. ఇండియన్ కంపెనీ అమెరికాపోటీకి నిలువజాలదను వాదము పీరికి నచ్చలేదు. త్వరలోనే కంపెనీ స్థాపింపబడునని వీరు భావించిరి.

అంతర్జాతీయ వర్తకసంఘ సమావేశమునందు పాల్గొనుటకు వాల్‌చందుగారు పారిస్ వెళ్లుచున్నారు. గ్రిగ్‌గారు రాత్రి బయలుదేరి సిమ్లా వెళ్లెదరు. (అ. ప్రె. స్పె.)

అనేకవిధములైన భయంకర గాయములకు చికిత్స చేయబడుచున్నది. స్టీడ్ సతిని మాస్టంగ్ లోనుంచి బిన్నక్ సతి పరిసర గ్రామాదులకు వెళ్లెను. కాలట్ మాస్టంగ్‌లలోని జనులు మిలిటరీవారి సహాయమును గోరుచున్నట్లు కాలట్‌ఖాన్‌గారు తెలుపుచున్నారు. మిలిటరీవారి పనులను ఖాన్‌గారు చాల మెచ్చుకొనుచున్నారు. వీరిలో నుండిన ఖాన్‌గారి రాజనగరులో 800 మంది యుండిరి. రాజనగరు యిప్పుడు కూలిన కుప్పయైనది కాలట్ నగరమున నుండిన 8000 మంది 138 మంది హతులైరి. (అ. ప్రె.

* * * *

అది తోకచుక్క?

"మద్రాసు మెయిలు" పత్రికా విలేఖరికొట్టాయమునుండి జూన్ నెల 5వ తేదిన యీక్రింది వార్తను పంపెను.

సెంట్రల్ తిరువాన్కూరిలోనుండు పట్టణం తిట్టయను గ్రామములోని వారు గడచిన శుక్రవారమునాటి రాత్రి ఒక అద్భుత దృశ్యమును జూచిరి.

కాలితో ఆనుకొనుట కుపయోగింపబడు పెద్ద చెండు పరిమాణమునగలిగి కాంతుల నీనుచుండిన నక్షత్రమొకటి తెల్లవారుజామున రెండు గంటలకు కనబడెను. పడమటి దిక్కునుండి తూర్పునకు ఆకాశమునే మెల్లగ పోవుచుండెను. దానివెనుక ఒక ఫర్లాంగుమారమువరకు కన్నులకు మిరుమిట్లుగొలుపు మార్గము ప్రతిబింబించుచుండెను. కొన్ని నిమిషములకాలము యీ విధముగ కనుబడి అదృశ్యమయ్యెను. అసాధారణ దృశ్యమునజూచి జనులెల్లరును ఆందోళపడ సాగిరి.

(ఈ సందర్భమున క్వెట్టాభూకంపము స్మరణకు వచ్చుచున్నది. ఆ శుక్రవారమునాటి వేకువజామున 3 గంటలప్పుడే భూకంపము సంభవించియుండెను. (మద్రాసు మెయిలు)

* * *

క్వెట్టాలో గాయపడినవారు లక్నో చేరుట

లక్నో, జూన్ 7:—

క్వెట్టాలో భూకంపమువలన గాయపడినవారు 250 మంది రేపుఉదయము ప్రత్యేక రైలుబండిలో లక్నో చేరెదరు. కింగుజార్జి మెడికల్ కాలేజిలో వీరిలో కొందరికి చికిత్స చేయుదురు. మిగిలినవారికి బల్‌రంపూరు ఆసుపత్రిలో చికిత్స చేయుదురు.

మెడికల్ కాలేజిలో నష్టపరిహారసంఘమేర్పడినది. వీరు నేడు ఉదయము సమావేశమై నష్టపడినవారికి సహాయముచేయు ఉపాయము ఆలోచించిరి. (అ. ప్రె.)

శ్రీ జయపూరు మహారాజుగారి దత్తస్వీకారము

జయపురమునందు ఉత్సవములు

జయపూరు, జూన్ 5:—

జయపూరు మహారాజగు శ్రీ విక్రమదేవవర్మగారు తన కుమారై రెండవ పుత్రుడగు శ్రీ బ్రజేంద్రనారాయణదేవను 5 సంవత్సరముల బాలుని 3-6-35 తేదీన దత్తుచేసికొని అతనికి రామకృష్ణదేవను నామకరణ మొనర్చెను. ఈ మహోత్సవమునకు పట్టణప్రముఖులు మాత్రమే గాక, గవర్నరు ఏజంటు, యితర ప్రభుత్వోద్యోగీయులు వచ్చిరి. దత్తుచేసికొనినట్లు వ్రాయబడిన పత్రమును ఏజంటు దస్కతుచేసెను. ఆయన ఎదుటనే పత్రము రిజిస్టరయ్యెను. పట్టణము బాగుగా నలంకరింపబడి కన్నులపండువై యుండెను. 18 శాఖలనుండి రెవెన్యూ, ఫారెస్టు ఉద్యోగీయులు గ్రామోద్యోగీయులతోడను, గ్రామ ప్రముఖులతోడను మహోత్సవము జూడవచ్చియుండిరి.

ఉత్సవము జరుగుచుండగా సార్వభౌముడు రాజుగారికి మహారాజబిరుదు మొసంగెనని తెలియవచ్చుటచే సభికుల యానందమునకు మేరలేకుండెను. దత్తుచేసికొనబడిన పిల్లవాని యదృష్టమేమో కాని దత్తతనాడే యితను మహారాజకుమారుడయ్యెను.

సాయంత్రము విందు జరిగెను. తరువాత దివానగు శ్రీయుత జ. పుల్లారెడ్డిగారు మహారాజుగారి యదృష్టమును కొనియాడి, మహారాజ బిరుదము లభించినందులకు సంతోషము చెలుపుటకుగాను మహారాజదర్బారు జరుగునని చెప్పెను. శ్రీయుత పి. ఎస్. నరసింహం పంతులుగారు, డి. శ్రీరామశాస్త్రిగారు (విశాఖపట్నం స్లీడర్లు) న్యూ ఒరిస్సా పత్రిక సంపాదకుడగు శ్రీమాన్ శశిభూషణరథగారు మహారాజుగారిని ప్రశంసించుచు, అభినందించుచు ఉపన్యసించిరి. తరువాత ఊరేగింపు అతి వైభవముగా జరిగెను. పట్టపుటేనుగు పై మహారాజుగారును, పుత్రుడును కూర్చుండి యూరేగిరి.

విక్రమదేవ మహారాజుగారి యనంతరము రాజ్యమున కెవరు వత్తురా యని సంస్థానములో సందేహములు ప్రబలియుండెను. ఈ సందేహములన్నిటిని బాపి యెవరినైనను దత్తుచేసికొనవలెనని దివానుగారు సలహానిచ్చి కీర్తిగాంచెను.

(ఒకవిలేఖరి)

విద్యుచ్ఛక్తి దొంగతనము నేరము

కలకత్తా, జూన్ 6:—

విద్యుచ్ఛక్తి కంపెనీవారి మీటరులను వెనుకకుత్రిప్పి, ఇందుమూలమున కంపెనీకి నష్టముకలుగజేసిన నేరమునకు ముఖర్జీ, చౌకాని, మరొకనికి శిక్షవిధింపబడెను. హైకోర్టు అపీలుచేయదలచి వీరు దరఖాస్తుపెట్టిరి. అందుచే వీరిని జామీనుపై విడుదలజేసిరి. చౌకాని రు 15000 స్వంతబాండు, రు 500 చెల్లించు ఇద్దరు సెక్యూరిటీదారులును తక్కినవారి కిద్దరికి రు 2000 స్వంతబాండు, రు 1000 చెల్లించు సెక్యూరిటీదారులు కావలెనని కోర్టువారు ఉత్తరవుచేసిరి. (అ. ప్రె)

రాజుగారి జన్మదినోత్సవము ప్రధాన సేనాని అభినందనము

సిమ్లా, జూన్ 6,—

రాజుగారి జన్మదినోత్సవ సందర్భమున ప్రధాన సేనాని యీక్రింది అభినందన సందేశమునుపంపిరి,-

మీ జన్మదినోత్సవ సందర్భమున భారతదేశ సైన్యము తరపున నేను అభినందనములను పంపుచున్నాను,"

రాజుగారి ప్రత్యుత్తరము- "నాజన్మదినోత్సవ సందర్భమున అభినందనములను పంపిన భారతదేశసైన్యమునకు నేను కృతజ్ఞుడను, అ, ప్రె,

లాహోరు కరాచీ విమానటపా

సిమ్లా, జూన్ 6:—

లాహోరు కరాచీ టపా విమానము జూన్ నెల 15 తేదినుండి సుక్కూరు మీదుగా వెళ్లబడబాదు మీదుగా వెళ్లును. లాహోరు, కరాచీలలో బయలుదేరు వేళగాని, వచ్చువేళగాని మార్పు చెందదు. (అ. ప్రె.)

బొబ్బిలి రాజాగారికి అభినందనములు

బొబ్బిలిసంస్థాన కార్యాలయములు, చక్కరమిల్లు మూయబడుట

బొబ్బిలి, జూన్ 5:—

సార్వభౌముడు గౌ॥ బొబ్బిలి రాజాగారికి కే. సి. ఐ. ఇ. బిరుదము నిచ్చినందులకు సంతోషము తెలుపుచు శ్రీరామా చక్కరమిల్లువారు మైసూరులోనున్న రాజాసాహెబుగారికి తంతి వార్తనంపిరి. బొబ్బిలి సంస్థానకార్యాలయములును, శ్రీరామా చక్కరమిల్లువారు యీందుకుగాను ఒకరోజు మూసివేయబడెను. (పి. వి.)

అగ్నిప్రమాదము

అహమదాబాదు, జూన్ 7:—

బాడ్రోలీలోని అగ్నిప్రమాదమువలన 12 ఇండ్లు తగులబడిన వని తెలియుచున్నది. (అ. ప్రె)

తిరుపతిదేవస్థాన ఆదాయవ్యయములు

1344 ఫసలీలో అనుకున్నదానికంటె ఆదాయము 2 లక్షలు తగ్గుట

ఆయవ్యయపట్టికను విచారించుసభ జూన్ 10-వ తారీఖున జరుగనుండుట

ఉదకమండలము, జూన్ 6:—

తిరుపతిదేవస్థానముల మూడవబడ్జెటు సమావేశము జూన్ 10-వ తారీఖున జరుగును. ఈసభ తిరుమలతిరుపతి దేవస్థానముల శాసనము ననుసరించి జరుగును. సభలో 1344 ఫసలీయొక్క రివైజ్డుబడ్జెట్టు అంచనాలు (రెండవసారి అంచనా వేయబడిన ఆదాయవ్యయములు) ను, 1345 ఫసలీయొక్క మొదటి అంచనాలును విచారింపబడును. తిరుపతిదేవస్థానముల కమిషనరగు రావుబహద్దూరు కె. సీతారామరెడ్డిగారు ఆదాయవ్యయపట్టికను నివేదించును.

దేవస్థానముయొక్క ఆదాయము రొక్కపు కానుకుల మూలముగాను, బంగారు వెండి ఆభరణముల అమ్మకము మూలముగాను, ఎస్టేట్లవలన వచ్చు ఆదయము మూలకముగాను, దేవస్థానముయొక్క యితర ఆస్తివీద ఆదాయము మూలకముగాను, పెట్టుబడులమీద వడ్డీ రూపముగాను వచ్చుచున్నవి.

జరుగుచున్న ఫస్లీ (1344) లో గతించిన 8 మాసములయొక్కయు, మిగిలిన నాలుగుమాసముల యొక్కయు ఆదాయమునుబట్టి చూచినచో ఆదాయము రూ॥ 12,86,570 రూపాయలుగా నుండును. రూ॥ 14,91,000 ఆదాయమువచ్చునని అంచనావేయబడెను. గత ఫస్లీలో 11,36,020 రూపాయలు వసూలయ్యెను. ఈ ఫసలీలో మొదటి అంచనాకంటె రెండవ అంచనాలో 2 లక్షల ఆదాయము తగ్గినను గతఫసలీకంటె ఆదాయము హెచ్చని వనుమానపడుదును. ఈ రెండు లక్షలలో 1 లక్షల కానుకలలోను, 1 లక్ష ఎస్టేట్లపైన ఆదాయములోను తగ్గెను. దేశములో ప్రబలిన ఆర్థికధుస్థితివలన కానుకలును, ఎస్టేట్ల ఆర్థికమును తగ్గెనుగాని మరొకవిధముగా తగ్గెనని చెప్పుటకు వీలులేదు. దేవస్థానమునకు చెందవలసిన ఆదాయము దేవస్థానమునకు వచ్చుటలేదని తలయెటకు ప్రజలమధ్య కారణములు కలవు. ప్రజలలో ప్రబోధము కలిగించిన యెడలను, హోలీసు సహాయము యాత్రీకులకు యెక్కువగానుండినను స్థితిగతులు చక్కబడునని తలపడుచున్నను. ప్రస్తుత పరిపాలనముయొక్క ఉద్దేశమును బహిరంగపరచు కరపత్రములు జారీ చేయబడెను. ఈ విషయమును విచారించుటకు ఒక కమిటీ నియమింపబడెను. పదరు కమిటీ విచారణగావించుచున్నారు.

ఈ ఫసలీలో ఎస్టేటుమీదవచ్చు ఆదాయము అంచనావేయబడిన దానికంటె 1 లక్ష రూపాయిలు తగ్గినను గత సంవత్సరముకంటె యెక్కువగానే యుండెను. ఆర్థికదుస్థితివలన కొంతవరకును, 100 కి 25 వంతులు రెమిషనిచ్చుటవలన కొంతవరకు ఎస్టేట్లలో వానలు కురియకపోవుటవలన కొంతవరకు ఆదాయము తగ్గెను.

ఫసలీలో ఈ ఖర్చు 15, 39, 69, రూపాయలునని అంచనావేసిరి. గాని అసలు ఖర్చు 12, 17, 300 మాత్రముగా నుండునని అంచనా వేయబడినది. అనగా 3 కోట్లు ఖర్చు తగ్గినది.

1345 ఫస్లీకి అంచనాలు

1345 ఫస్లీ రూ॥ 1,31,450 మిగులుతో ప్రారంభము కానున్నవి. ఆదాయము 14,46,960 రూపాయలువచ్చునని అంచనా వేయబడినది. మొత్తము 15,78,410. ఖర్చు 14,62,880 గా నుండును. మిగులు 1,16,030. గతసంవత్సరము కంటె ఈసంవత్సరము దేవస్థానముయొక్క ఆర్థిక స్థితి బాగున్నదని చెప్పవచ్చును. (స్వ.వి.)

అక్రమ తపాలాఆఫీసు

ముగ్గురిని అరెస్టుచేయుట

అహమదాబాదు, జూన్ 7:—

సూరతులో కొందరు అక్రమ తపాలాఆఫీసును నిర్వహించుచున్నటుల పోలీసువారు కనిపెట్టిరి. ఢిల్లీయస్పెషలు మరొకరయిలు బండిని పోలీసువారు సోదాచేసి స్టాంపులేని ఉత్తరములను స్వాధీనపఱచుకొనిరి. తపాలాచట్టము నుల్లంఘించిన నేరమునకు ముగ్గురిని అరెస్టు చేసిరి. (అ. ప్రె.)

కాకినాడలో మరియొక అగ్నిప్రమాదము

5 పెట్టయిండ్లు పూర్తిగా కాలిపోవుట

రిజర్వుపోలీసువారి ప్రశంసనీయమగు సేవ

(స్వకీయ విలేఖరి.)

కాకినాడ, జూన్ 6:—

గోలీలపేటలో నిన్న సాయంత్రము 3 గంటలకు 5 యిండ్లు కాలిపోయెను. అగ్నిజ్వాలాగ్రస్తయంత్రము గంటసేపు పనిచేసి అగ్నిని చల్లార్చెను. అగ్నిని చల్లార్చుప్రయత్నమున రిజర్వుపోలీసులు చేసిన కృషి చాల ప్రశంసనీయము.

చీనా ఓడదొంగలు పట్టుపడుట

హాంకాంగు, జూన్ 5:—

నిన్న సాయంకాలము పరకుల నౌకయొకటి మంగుసుంకు సామగ్రితో పోవుచుండ ఓడదొంగలు అయిదుపడవలలోవచ్చి ఆనౌకను పట్టడించిరి. బ్రిటిషు యుద్ధనౌకనుండి తుపాకులను ప్రయోగించి ఓడదొంగలను బాధపెట్టిరి. నలుగురైనికులు ఓడదొంగలు దిడదొంటున ప్రవేశించి చాలమందిని అరెస్టుచేసిరి. (రూటరు)

ప్రివీ కవున్సిలు సమావేశం

సర్ సప్రూగారు రాజభక్తిప్రమాణమును గైకొనుట

లండన్, జూన్ 6:—

సార్వభౌముడు ఉదయమున ప్రివీకవున్సిలు సభను గావించెను. సర్ తేజబహదూరుసప్రూగారు ప్రివీకవున్సిలరుగ రాజభక్తిప్రమాణమును గైకొనిరి. (రూటరు)

బర్మా కృషీవలులు

హార్వాస్టి పెన్సనుగారి ప్రశంస

లండన్, జూన్ 6:—

వార్షిక విందు సందర్భమున,హార్వాస్టి పెన్సన్‌గారు బర్మా కృషీవలులు దారిద్ర్యమును ధైర్యముతో నెదుర్కొని సమయోచితముగ కాలమును గడపిరని కొనియాడిరి. ఈ ఫరలు నిలబడి ఆర్థిక పరిస్థితులు చెడకున్నచో ఈ సంవత్సరముకూడ బర్మా ఆర్థికపత్రము సరిపుచ్చబడును. బర్మా విభజనముచే దుస్థితియందుండ దనిరి. బర్మాకు గొప్ప రాజకీయ భాగ్యోదయమున్నదనిరి. కొందరనుకొనునటుల బర్మా విభజనమువలన పన్నులు తగ్గవు. వ్యయము విస్తరించునని. (రూటరు.)

అమెరికా రణధీరులకు బోనసు

వాషింగ్టన్, జూన్ 5:—

అమెరికా రణధీరులకు బోనసును రొక్కరూపముగా నీయనక్కరలేదనిరి. వచ్చేకాంగ్రెసు సభలో ప్యాల్మ్యాడ్‌గారి చట్టముమీదగూర్చి చర్చించెదరు. (రూటరు)

తాడేపల్లిగూడెం

జూను 6:—

తాడేపల్లిగూడెం తాలూకా గ్రంథాలయ మహాసభ యీనెల మూడవ వారములో ఆలంపురం గ్రామములో జరుగుననియు, సుప్రసిద్ధ కవి పుంగవులను బ్ర. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగా రధ్యక్షతన వహించెదరనియు తెలియుచున్నది.

(స్వకీయవిలేఖరి)

"కుప్పంతాలూకా రాజకీయ మహాసభ"

జూను 9 వ తేదీ జరుగును

ఇదే జూన్‌నెల 9 వ తేదీ ఆదివారం కుప్పంలో మూతనము గా అమర్చబడియుండు కాంగ్రెస్ పెండాల్‌లో కుప్పంతాలూకా మొదటి రాజకీయమహాసభ జరుపబడును. శ్రీయుతులు టంగుటూరి ప్రకాశంగారు ప్రారంభోత్సవము జరిపెదరు. ఋషిసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించెదరు. నేటివభిపు 9 వ తేదీ మహాజనసభ జరుగును నిమ్మర్తగా తెలియజేయుటవలన చిత్తూరుజిల్లాలోని కాంగ్రెసు మెంబరులను, నాయకులనును జేర్చెనుగా ఆహ్వానము సంపవీలు కానందుకు చింతిల్లుచున్నాను. కాన, దీనిని ఆహ్వానముగాదెంచి మహాసభకు జయచేయవలయునని ప్రార్థిస్తున్నాను. భోజనవసతుల ఏర్పాటులు చేయబడును.

యల్. సుందరరాజయ్యంగార్,

ఆహ్వానసంఘాధ్యక్షుడు.

బసవపురాణము వెల 2-8-0

గ్రంథకర్త:—పాల్కురికి సోమనాథకవి

పరిష్కర్త:- వేటూరి ప్రభాకరశాస్త్రిగారు

పంద్రెండవ శతాబ్దమున వెలసిన శైవ నుతప్రతిపాదకమగు ద్విపదకావ్యము. ఇందు శైవ మతోద్ధారకుడగు బసవేశ్వరునియు, పరమభక్తులు తత్త్వనుకాశీనులు నగు శివభక్తులయు చరిత్రములను సరసముగను, పాఠకులు మనసుకరగు రీతులను నట్లుగను, కవి వర్ణించినాడు. గ్రంథమంతయు మృదు మధురములగు జానుదెనుగు పలుకుల జాలువార్చి రచనమున మార్దులుగుర్తించినాడు. గ్రంథము భిన్నభిన్న మంచిలములకు చెందిన పెక్కు తాళపత్ర మాతృకలతో పరిశీలించి పరిష్కరింపబడినది. పాఠాంతరములు సూచింపబడినవి. పరిష్కర్త రచియించిన అమూల్యము పీఠిక (129 పుటలు) ఇందు గలదు. ఆకాలపు చరిత్ర పూర్వ పాశుపత చారిత్రక విశేషముల కెక్కడను మిక్కిలిగ నందు పరిష్కర్త చేర్చియున్నారు. ఆధునిక కవిపుంగవులకిది యల్పంతోపకారకము.

మేనేజరు, ఆంధ్రగ్రంథిమాల,

నెం. 2, తంబుచెట్టివీధి, మదరాసు.

విశాఖపట్టణము

చందాదారులకు పౌరులకు యొకమనవి

లోగడ మా తరఫున మా ఆంధ్ర దిన, వారపత్రికలకు, భారతి మాసపత్రికకు, ఏజంటుగా పని చేయుచున్న మెసర్సు విజాపురం అండ్ కంపెనీ ప్రొప్రయిటరు శ్రీయుత సుబ్బారావు గారికి బదులు 3-6-1935 తేదీ లగాయతు శ్రీయుత బి. సింహాచలంగారిని మా యేజంటుగా నియమించడమైనది. కావున సదరు సింహాచలముగారికే, ప్రత్త చందాదారులు లోగడ తాము చెల్లించియుండిన చందాల తాలూకు రశీదులను చూపించియు, క్రొత్తవారు చందాల పైకమును చెల్లించియు, వారివద్ద నుండి సదరు తేదీ లగాయతు మా ఆంధ్ర దిన, వార పత్రికలను, భారతి మాసపత్రికలను తెప్పించుకొనుచు వారికి సర్వవిధముల తోడ్పడ గోరుచున్నాము. వ్యవస్థాపకుడు.

వార్తావళి

దేశీయవార్తలు

భూకంపముగూర్చి మహాత్ముని నిర్వచనము 4

నూతనాంధ్ర ముద్రణాక్షరప్రదర్శన వివరములు 8

లక్నోలో మరల ఎండలవలన 11 గురు చనిపోయిరి. 9

విదేశవార్తలు

ఇండియాచట్టము ప్రభువులసభలో చర్చ ప్రారంభమయ్యెను. 7

సర్ తేజబహదూరు సప్రూగారు ప్రీవికౌన్సిలు సభ్యత్వము స్వీకరించిరి. 7

ఫ్రెంచి నూతనమంత్రివర్గమును లావెలుగా శేర్పరచిరి. 7

స్థానికవార్తలు 8

వ్యాయామక్రీడలు 9

ఆంధ్రపత్రిక

1935 వ సం॥ జూన్ నెల 7 వ తేది

శుక్రవారము

జెనీవా కార్మికసభ

జెనీవాలో యీనెల 4 వ తేదీని సమావేశమైన నానాదేశ కార్మిక సమావేశము చాల ముఖ్యమైనది. చర్చనీయాంశములను కార్మికావసరముల గూర్చి గట్టిగ బెట్టుచున్నటుల గాన్పించును. దాదాపు లక్షమంది యువకులును బాలికలును పనిలేకున్నారు. భారతదేశమునకు నియోగ బాధ లేకపోలేదు. కార్మికజాతి కిదట నేమైన పని దొరకినను యితర కష్టములుగలవు. వారల కిచ్చు భృతుల విషయమున సమాధానములు గుదురకున్నవి. ఈ సభకు భారత ప్రతినిధులును వెడలియుండిరి. ప్రభుత్వప్రతినిధులు సర్ భూపేంద్ర నాథ మిత్ర, సర్ జోసెఫు భోరుగారలు. యజమానుల పక్షమున బొంబాయి భారత వర్తక సంఘ అధ్యక్షులగు హుసేను భాయి లాల్జీ గారు వెడలిరి. కార్మిక ప్రతినిధి గవి. యం. రామస్వామి ముదల్యారు గారు వెడలియుండిరి. ఈ చర్చలయందు ప్రధానమైనది సానుభూతి యుండవలయును. కార్మికులు యెంతయో కష్టపడినగాని యజమానులైనను ధనమును నార్జింపజాలరు. కష్టబడునది కార్మికులు గదా యని వారు సర్వమును దమకు గావలెననియు గోరుట సమ్మతముగాదు. అయినను కార్మికులు న్యాయముగ నెట్టి కష్టములకు లోనై పనిజేయుచుండిరో యజమానుల పక్షమున వచ్చిన ప్రతినిధులు సానుభూతితో పరిశీలింపవలసి యుండును.

కార్మికులు బనిజేయు గంటలను తగ్గింపవలెనను నంశము గత వత్సరము 18 వ సమావేశమున చర్చకు వచ్చియుండెను. ఒక చిత్తు ఒడంబడికను గావింప బ్రయత్నించిరి. కాని అపుడెట్టి నిర్ణయమును గలుగకపోవుటచేత యీ సమావేశమున నా యంశము కార్యక్రమమునందు జేర్ప నంగీకరింపబడెను. ఈసారియైనను ఒకసారి చర్చించి ముగించెదరో లేక రెండు సార్లు చర్చించి పర్యవసానము దెల్పెదరో తెలియకున్నది. నేటి వార్తలను బట్టి చూడ వారమునకు 40 గంటల చొప్పున పని జేయించుటకు యజమానుల పక్షమున నాక్షేపణలు పెక్కులుగ నున్నటుల గాన్పించును. వారమునకు 40 గంటల చొప్పున పని యుండవలెనను నొడంబడికను సిద్ధము జేయు కమిటీ కార్యక్రమము నందు పాల్గొనుట యిష్టము లేదని దాదాపు దేశము లన్నియును దెల్పినటుల గాన్పించును.

స్వీడను ప్రతినిధి యజమానుల పక్షమున చెల్పిన యాక్షేపణలు గొంతవరకు పరీక్షింపదగి యున్నవి. ప్రప్రథమమున యీ తగ్గింపువలన పనిలేని వారెక్కువ గుదురని వారు జెప్పుచున్నారు. ఇట్టి నిర్ణయమునకు వారెటులవచ్చిరో తెలియుట లేదు. ఎక్కువమందిని జెట్టి తక్కువ కాలములో రోజుకు పూర్తిగావలసిన పనిని జేయించుకొనజాలక పారిశ్రామికాలయములను మూసివేసిన తప్ప, పనిలేకపోవుట యెటుల తటస్థించునో యూహింపజాలము. అన్ని దేశములకును ఒకేవిధముగ నుండు ఒడంబడిక కుదురుటయు దాని నందరును ఆచరణలో బెట్టుటయు గష్టమని వారి రెండవ యాక్షేపణ. దేశముల శీతోష్ణములబట్టి వీరికి కష్టము గాన్పించవచ్చును. కాని దేశములన్నియును గలసి వారమునకు 40 గాకున్న 42 గంటలో మరి యొక సంఖ్యనో నిర్ణయించుకొనుట కెట్టి యాటంకము నుండదని తలంచెదము. అందరు యేకీభావముతో నొక యొడంబడికను జేసికొందమను భావ మేర్పడిన యెడల దేశభేదముగాని శీతోష్ణములు గాని యేమాత్రము నడ్డము రాజాలవు. వివిధ దేశములందును యిచ్చునట్టి భృతు లేవిధముగ నున్నవో జీవితప్రమాణ మెట్టిదో విచారింపకుండ వారమున కెన్నిగంటలు పనిజేయవలెనను విషయమై నిర్ణయించుట దుర్లభమని వారు మూడవ కారణమును దెల్పిరి. ఇది నిజముగా విచారింపవలసిన విషయమే. భారత కార్మిక ప్రతినిధి యీ యంశమును ముఖ్యముగ నచ్చజెప్పవలసినదే. జీవిత ప్రమాణము పెరుగునట్టి భృతులను భారతదేశమున నిచ్చుటలేదు. వాని నెక్కువ జేయవలెనను విషయముతో బాటు పనిజేయు గంటలను గూడ తగ్గింపవలెనన్న భారత దేశపు యజమానుల ప్రతినిధిగాని యజమానులుగాని యంగీకరింపక పోవచ్చును. ఇప్పటివలెనే వారమునకు 52 గంటల చొప్పున పని జేయించినను జీవిత ప్రమాణము నెక్కువజేసి జీతములనెక్కువ జేసెదరని చెప్పుటకు నవకాశము గాన్పించుటలేదు. అటుల జేయకున్నను పనిజేయు గంటలను తగ్గించుటకైన నెట్టి యాక్షేపణ యుండదనియే చెప్పవచ్చును. తక్కువ గంటలు బనిజేయుట వలన పని గూడ మెరుగుగ జరుగునని తలంపవచ్చును. రోజున కిన్ని గంటలు జేయవలె, యింత పని గావలెనను నియమము లున్నపుడు పనిలో నాణెము తగ్గగలదు. ఇదంతయును పనియొక్క స్వభావమును బట్టి యుండును. ఈ విషయము నింతటితో కట్టిబెట్టవలె నని స్వీడను ప్రతినిధి తెల్పిన భావ మెంతవరకు యితర దేశ ప్రతినిధులచే యంగీకరింపబడునో చూడవలసి యున్నది.

యువజనుల నిర్వ్యాపారత్వమును, గనులలో ఆడవాళ్లను బనిజేయించు పద్ధతియును, శెలవుల నిచ్చి జీతముల నిచ్చుటయును, కార్మికులను పనుల లోనికి లాగుకొను పద్ధతియును యీ కార్మిక సభయందు విచారింప నుండుట వలన నవియును భారతదేశమునకు ముఖ్యమైన వగుటచేత యందుల గూర్చి యెట్టి నిర్ణయములు గావించెదరో చూడవలసియున్నది. భారత ప్రతినిధులును భారత కార్మిక పరిస్థితులను సానుభూతితో వీక్షించుచు నీ చర్చలయందు న్యాయమగు నిర్ణయముల గావించుటకు దోడ్పడెదరని నమ్మవచ్చును.

ఇండియాబిల్లు - ప్రభువులసభ

ఇండియా బిల్లు కామన్సుసభలో తురీయ పరీక్షను నెగ్గినది. ప్రభువుల సభలో నిన్న ప్రథమ పరీక్ష గూడ సులభముగనే యైనది. భారతమంత్రి కోరినటుల నియ్యది ప్రధానాంశముల నెట్టి మార్పు లేకుండ నచట గూడ నంగీకరింపబడుటకు ఆటంకము లేమియు నుండునటుల గాన్పించవు. కామన్సు సభనుండి వచ్చిన సందేశ మిటులగలదు. "కామన్సుసభవారు ఇండియా బిల్లు నంగీకరించిరి. అందులకు మీ ప్రభువుల అంగీకారమును గూడ ఆకాంక్షించుచున్నారు." అంగీకారము సులభము గావచ్చును గాని ఇర్విను ప్రభువు ప్రథమ పరీక్ష కంగీకరింపవలెనని యుపపాదించినపిదప సాలిసుబెరీ ప్రభువుగారి ప్రతిఘటనము జూడ కొంత అడ్డు ఆటంకము లిచటను బయలుదేరినటులనే దోచగలదు. కామన్సుసభయందు గావించిన ధోరణియే యిందును గలదు. హాలిఫాక్సు (ఇర్విను) ప్రభువుగారు సాలిస్బెరీగారికి ప్రత్యుత్తర మిచ్చుచు దమకు ముఖ్యముగ గావలసినది బిల్లు ఆచరణీయమా అను విషయమని అందులకు దగిన సమాధానమును జెప్పిరి. అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశమున కాంగ్రెసువాదులు శాసనసభలలోనికి బోయి ప్రతిష్టంభములు గలుగజేసి ఉద్యోగముల నంగీకరింపరాదను తీర్మానము మోడిపోవుటవలన నెట్టి యాటంకము నుండదను నమ్మకమును వారు దెల్పిరి. అసెంబ్లీలో జిన్నాగారి తీర్మానము గెల్చుటకు ముందు కాంగ్రెసు తీర్మానము బిల్లును తిరస్కరించుచుతేగా నది మోడిపోయిన యంశమునుజ్ఞప్తికి దెచ్చిరి అనివాడుల సహకారము వచ్చినపుడు బిల్లు పనిజేయక యెటుబోవునను నమ్మకము ఇర్విను ప్రభువుగారికి గలదు. ఇట్టి నమ్మకము ఆత్మవిశ్వాస ముండక తప్పదు. కాని కాంగ్రెసు యిప్పటికిని యెప్పటికి గూడ తిరస్కరణభావముతోనే యున్నదని వారు దెలుసుకొననచ్చును. సహకారము జేసి శాసనసభలలోనికి వచ్చుట అందేమో లాభములు ఒరుగునని కాదు. లోపము లెన్నెన్ని గలవో వానిని గుచ్చెత్తుటకే వారు వచ్చుచున్నారు. ఇండియాకును బ్రిటనుకు గరిష్ఠ సామాన్య ప్రతిపత్తి కుదిరెనని ఇర్వినుగారును హోరుగారును ఆ ధోరణి పత్రికలును చెప్పుటలోను వ్రాయుటలోను ఉద్దేశ మేమియో దేలియుటలేదు. ఎవరెవరితో ప్రతిపత్తి జేసికొనిరి. ఇదియంతయును మాటలుగారడి తప్ప యేమియునులేదు. ప్రభువులసభలో నేమైన మార్పులు జరుగునని యాశించువారు నోటిలో వేలు బెట్టుకొని కూర్చొన వచ్చును.

కీ॥ శే॥ డాక్టరు బి. మాధవాచారిగారు

బళ్ళారిజిల్లా హరపనహల్లిలో జన్మించి వైద్య పట్టభద్రులై కడప, కర్నూలు, గుంటూరు, కృష్ణా మండలములందును, జయపురం యేజన్సీలోను దాదాపు యిరువదియైదు సంవత్సరములు అసిస్టెంటు సర్జనుగ నుండి యెందరకో ప్రాణదానము గావించిన డాక్టరు బి. మాధవాచారిగారు 49 వ యేట నే మృత్యుముఖమున బడిరని మా బళ్ళారి విలేఖరియు, నరసరావుపేటనుండి డాక్టరు పి. కృష్ణదాసుగారును వ్రాయగా విని ఖిన్నులమైతిమి. నరసరావుపేటలో అసిస్టెంటు సర్జనుగనుండి యీ మధ్యనే శెలవు పుచ్చుకొన్నటుల గెజెటులో ప్రకటింపబడినది. అతిమూత్రవ్యాధిలో నేత్రవ్రణ మేర్పడి బళ్ళారి ఆసుపత్రిలో చనిపోయిరి. స్వయముగ వైద్యులు, యెప్పటి కపుడు శరీరవిషయముల దెలుసుకొని చికిత్సకు లోబడువారు. బళ్ళారిలో వైద్యసహాయ మెంతయున్నను ప్రయోజనము లేకపోయెను. భగవంతుడా విధముగ నిర్ణయించినపు డేప్రయత్నములు నక్కరకు రావుగదా!

వీ రెప్పుడును చిన్మయులుగ నుందురు. ఆనందస్వరూపులు. చిత్రకళాభిజ్ఞులు. సంగీతప్రియులే గాదు, స్వయముగ పాడెదరు. నాట్యకళయందు మంచి ప్రవేశము గలవారు. నాట్యరంగము నెక్కి పేరుబడినవారు. సంభాషణము నందు వారి కద్భుతమగు ప్రజ్ఞగలదు. స్వయముగ మాధవమధురమను పేర నొక బృందముతో వీరు గానదేవత నుపాసించుచుండిరి. వీ రెక్కడ నుద్యోగ రీత్యా యున్నను ప్రజా జీవితమున ప్రధానత్వమును సంపాదించి పేరు గాంచిరి. వీరి మరణమువలన చిత్రకళలకు నష్టము గలిగిన దన్న నతిశయోక్తిగాదు. ఇకను వీరిపై నాధారపడియుండు కుటుంబమునకు గల్గిన సంతాపమునకు మేరయే యుండదు. తల్లి వృద్ధురాలు. భార్యా, ఆర్గురు కూతుర్లు, కుమారుడు, బందుగులు, మిత్రు లెందరో వీరి యకాల మరణమునకు విలపిల్లువారు గలరు. వారందరకును మా పరామర్శ వాక్యముల దెల్పుచున్నాము. మాధవాచారిగారి ఆత్మ దొడ్డది, భగవ దైక్యమును బొందగల్గినది. వారి యాత్మకు భగవంతుడు శాంతిని జేకూర్చగలడనియే నమ్మెదము.

మున్నూరు కాపుసభ

నిజాం రాష్ట్రమున మున్నూరు కాపు మహాసభ కాహ్వాన సంఘాధ్యక్షులుగ నున్న శ్రీయుత సింగం సెట్టి వేంకటస్వామిగారు దమ యుపన్యాసమున మిగుల నుదారములగు భావములను దెల్పియుండిరి. "మనము ఆంధ్రులమన్న మాట మరువదగదు. మనము ఆంధ్రులము, మనది ఆంధ్ర జాతి, మన భాష ఆంధ్ర భాష, రాష్ట్రమునందు జరుగుచున్న ఆంధ్రోద్యమము సమష్టిగా అందరి వృద్ధికొరకైయున్నది." అని వారు దెల్పిన వాక్యములాంధ్రులైనవా రందర హృదయముల ప్రతిధ్వనించుననియే నమ్మెదము. మున్నూరుకాపు లెందరో బొంబాయికి పోయినటుల వారు చెప్పివారు. ఎక్కడికి పోయిననేమి ఆంధ్రత్వము యేమాత్రమును తగ్గిపోబాలదు. "ఆంధ్రుడనను భావము మున్నూరు కాపులమను విషయపు ఆలోచన తరువాత రావలయును." అనియు వారు జెప్పియుండిరి. కాని ప్రథమమున భారతీయుడను అనుకొనవలెననియు, తరువాతనే ఆంధ్రుడో మరియే రాష్ట్రీయుడో అనుకొనవలెననియు, ఆ తరువాత స్వకులాభిమానము వ్యక్తము గావలెననియు ధోరణి ఈకాలమున గలదు. సాధారణముగ మానవుడు తాను తన కుటుంబములో ప్రారంభించి పిదపనే తనకులము, తన రాష్ట్రము, తనదేశము సంగతి దలపెట్టును. ఎటులైనను ఆంధ్రత్వమును మరువకుండవలెనని వీరు గావించిన హెచ్చరిక ప్రశంసనీయముగ నున్నది.

ఇకను వీరు విద్యాభివృద్ధి విషయమును, పారిశుద్ధ్యమును గూర్చియు, ఆరోగ్యరక్షణమును గూర్చియు దెల్పిన భావములు ప్రశంసనీయములు. సంఘమునందు ప్రబలియున్న బాల్య వివాహములు, వరశుల్కములు, మతముపేర జరుగుచున్న బలులు, మద్యసేవనము, నిర్బంధ వైధవ్యము మున్నగువానిని వీరు గర్హించుచు సంఘ మేవిధముగ బాగుపడవలయునో యిట్టి దురాచారములు బోవలసిన యావశ్యక మెంతగలదో వారు వివరించి యుండిరి. ఇట్టి సమావేశములు సంఘ సంస్కరణమునకును, ఉన్నతి భావ ప్రచారమునకును మిగుల నను కూలించు ననుటకు సందియములేదు.

రిబెనుట్రాపు గారు

నౌకాదళములగూర్చి బ్రిటిషు మంత్రులతో రాయబారము జరుపవచ్చిన జర్మను మంత్రి.

ఆంగ్లో జర్మను నౌకాదళ సంభాషణలు

:o:

లండన్, జూన్ 6:—

బ్రిటిషు జర్మను నౌకాదళ సంఖ్యను గూర్చి నేటియుదయము ఆంగ్లో జర్మను ప్రతినిధులు సమావేశము కాలేదు. సాయంకాలము నౌకాదళాధిపతి నికలిసికొనెదరు. సావకాశముగ నుండుట కిట్లు చేసిరట. జర్మను ప్రతినిధులు బెర్లినతో ఆలోచించుటకు అవసరమేర్పడుటచే ఇట్లు చేసియుందు రనుకొనుచున్నారు. ఉభయపక్షములవారును ఈ యవకాశమును గైకొనెదరు. (రూటరు)

కనడా ఐర్లాండు అపీళ్లు

ప్రీవికౌన్సిలుకు పంపనక్కర లేదు

లార్డు ఛాన్సిలరు ప్రకటనము

లండను, జూను 6:—

నేరములకు సంబంధించిన అపీళ్లను కనడా ప్రీవికౌన్సిలుకు పంపుటను మానివేయు హక్కు కలదని లార్డు ఛాన్సిలరు ప్రీవికౌన్సిలులో తీర్మానించెను. వెస్టుమినిస్టరుచట్టము అమలుజరిగినదాదిగ విరిషు ప్రిస్టేటుకూడ అపీళ్లను ప్రీవికౌన్సిలుకు పంప నవసరములేదనిరి. (రూటరు)

విరిషు ఒడంబడికప్రకారము ప్రిస్టేటుపౌరులు సభాయుక్తుడైన సార్వభౌమునకు అర్జీపెట్టుకొనవచ్చును. విరిషుప్రిస్టేటు వెస్టుమినిస్టరుశాసనము ననుసరించి సామ్రాజ్యచట్టములకు భిన్నముగ శాసనములను గావింపగలదు. ఇపుడు ఆలోచనలో యున్నవిషయములో ప్రిస్టేటు ఆప్రకారము చేసెను. వెస్టుమినిస్టరు శాసనము ప్రకారము ప్రిస్టేటు ప్రభుత్వము విరిషు ఒడంబడికను రద్దుచేయగలదు. వారా అధికారమును వినియోగం కొనవచ్చునని న్యాంకీ ప్రభువనెను. (రూ. ప్ర. తం. కా. వై.)

చీనా జపాను తగాదా ముగియుట

న్యాంకింగ్, జూన్ 6:—

ఓలీహి గవర్నరు యాషేలెంగు సేనానిని ఇతర రాష్ట్రములకు మార్చుటచే చీనా జపాను తగాదా ముగిసెను. (రూటరు.)

అంతర్జాతీయ కార్మిక సభ

:o:

జనీవా, జూన్ 6:—

పనివాండ్రను పనిలోనియమించువిషయమై లేబడిన తీర్మానమును తక్షణము ఆలోచించుటకు అంతర్జాతీయ కార్మికసభవారు ఆమోదించిరి. 96 గురు అనుకూలముగను 17 గురు ప్రతికూలముగను ఓటుచేసిరి. ఆయాప్రభుత్వములకు సిఫార్సులను అందజేసెదరు. 7000000 యువకులు యువతులు పనిచేయుచుండుటచే ఈవిషయమై ఆలోచించవలెనని యాయారపుదేశములవారు కోరుటచే దీనికి అంతర్జాతీయ కార్మికసభవారు పూనుకొనిరి. పనిచేయు గంటలను తగ్గించుటచే పనిలేనివారిసంఖ్య హెచ్చునుగాని తగ్గదనియు, ప్రపంచమంతా సర్వత్రా అవలంబించుటకు వీలగు విధానమును నిర్ణయించుట సాధ్యముకాదనియు, వేతనములు జీవితప్రమాణమును ఆలోచించకుండ పనిచేయు గంటలను అంతర్జాతీయముగ పరిష్కరించుటకు సాధ్యపడదనియు స్వీడనుప్రతినిధి తెలిపెను. ఈవిషయమును మానుకొనవలెననిరి.

(రూటరు)

జనీవా, జూన్ 6:—

అంతర్జాతీయ కార్మికమహాసభ కూడునపుడు వారమునకు 40 గంటలు పనిచేయవలె నను కార్యక్రమమున పొల్గొనజాల మని తెలుపుటకు వారల నిశ్చయించిరి. (రూటరు)

మగ్డొనాల్డుమంత్రి రాజీనామా

నూతన మంత్రివర్గసూచనలు

లండన్, జూన్ 6:—

16/00 గంటలకు కామన్సుసభ గిసినపిమ్మట రేపు మగ్డొనాల్డుగారు రాజీనామా నిచ్చెదరు. ఆ తక్షణమే బాల్డ్విను గారి నాహ్వానించెదరు. ఆతడు బకింగ్‌హాము మందిరమున రాజుగారికి మంత్రుల పేర్లను తెలిపెదరు. బాల్డ్విను గారు ప్రధానామాత్యుడుగను - మగ్డొనాల్డుగారు కవుంసిలు ప్రెసిడెంటుగను, నెవిల్లీ చాంబర్లెనుగారు కోశాగార మంత్రిగను, హెయిలుషాం ప్రభువు హోమ్ సెక్రెటరీగను, కామన్సు డిప్యూటీనాయకుడుగను, సర్ జాన్ సైమను విదేశాంగమంత్రిగను, సర్ థ్యామ్యులు హోరుగారు ఇండియా మంత్రిగను, జట్లాండు ప్రభువు అధినివేశమంత్రిగను, మాల్కం మగ్డొనాల్డుగారు వైమానికమంత్రిగను, కన్నిలిఫ్టరుగారు విద్యాశాఖామాత్యుడుగను, ఆలీకు స్టాన్‌లీగారు డొమినియను మంత్రిగను, ఎర్న్‌స్టు ప్రభువుగారు వ్యవసాయమంత్రిగను, వాల్టరు ఎలియటు గారు లార్డు ప్రివీసీలుగాను ఆంథోనీ ఈడెన్ గారు పూర్వపు పదవిలోనే ఉందురట. (రూటరు)

అమెరికా వ్యవసాయశాఖ పరిపాలనచట్టము

వాషింగ్టన్, జూన్ 7:—

సుప్రీముకోర్టు తీర్పుచే పాలనాలు యభివృద్ధి యగుమార్గము అడగంటెను. అట్టిదుర్దశ లేకుండుటకు ఇంకొకచట్టమును రచించి వ్యవసాయ మంత్రి వాలేసుగారు ప్రకటించిరి. అదనముగ నిలవయున్నపంటను తీసివేయుటకు స్పష్టముగ ఒక నిబంధనను సూచించిరి. ఆక్షేపణ లేకుండ రైతులకు సలహా నిచ్చుటకు నిపుణులను నియమించవలెనిరి. వ్యవసాయమునే పండించినపరకులను ఎగుమతి చేయుటకు ప్రతిపాలన వసూలుచేయబడిన సుంకములలో కొంతమొత్తమును ఉపయోగించవలెననిరి. సంవత్సరమునకు 100,000000 డాలరును ఖర్చుచేయవలెనిరి. పంచదార పరిశ్రమకు సహాయమును చేయుచునేయుండవలెనని. బెల్లపునీరునకు సహాయము చేయుటను మానవలెనిరి. పత్తి, లను నూటికి 21కొలిసహాయించవలెనిరి. లేదా ప్రస్తుతమందున్న రేటులే ఉండవలెనిరి. (రూటరు)

అమెరికా జాతీయాభివృద్ధి చట్టము

:o:

ముఖ్యవిషయములను 1936 ఏప్రిలు 11 వ తేదీవరకు సాగింపబడును

వాషింగ్టన్, జూన్ 5:—

ఎన్. ఆర్. ఎ. చట్టములో ముఖ్యవిషయములను 1936 ఏప్రిలు మొదటి తేదీవరకు ప్రతినిధిసభ సెనటు సభ పరిపాలనాధ్యక్షులవారు ఏకీభవించిరి. న్యాయమగుపోటీని పాటించుటకు అధ్యక్షునకీయబడిన అధికారమునంతను తీసివేయవలె ననిరి. (రూటరు)

స్టాకుమారకము

లండన్, జూన్ 5:—

స్టాకుమారకపుదరిద్రులు బాగున్నవి. విద్యుచ్ఛక్తినాటాలు యభివృద్ధిగాంచెను. ప్రత్తిధరలెగ్గెను. విదేశమారకములు హెచ్చుదిగానున్నవి. నగరము లోమరల పౌనుకు గిరాకీ తగిలెను. (రూటరు)

ఇండియాబిల్లు

ప్రభువులసభలో చర్చ

సాలిస్‌బరీగారి తీవ్ర ప్రతిఘటనము

మొదటిరీడింగు వోట్లుతీసుకోకుండ అంగీకరింపబడుట

లండన్, జూన్ 6:—

ప్రభువుల సభవారు ఇండియా బిల్లుయొక్క మొదటి రీడింగును వోటుతీసుకోకుండ నామోదించిరి. (రూటర్)

సాలిస్‌బరీగారి ప్రతిఘటనము

కామన్సుసభ రంగీకరించియుండిన ఇండియా బిల్లును చర్చించుటకు ప్రభువులసభవారు సమావేశమైనప్పుడు 50 మంది ప్రభువులు సభనలంకరించియుండిరి. "కామన్సుసభవారు ఇండియా గవర్నమెంటు బిల్లును ఆమోదించిరి. ప్రభువుల సభలో సభ్యులైన తమరుగూడ తమతో నేకీభవింపవలెనని వారు కోరుచున్నారు" అను కామన్సుసభ సందేశమును ప్రభువులసభయొక్క సమాప్తి చదివినప్పుడు హాలిఫాక్సు ప్రభువు తేచి బిల్లు మొదటిసారి పఠింపబడవలెనని కోరెను.

సాలిస్‌బరీగారు తేచి బిల్లు చాల ముఖ్యమైనదియు, క్లిష్టమైనదియు నగుటవలన నిబంధనలవలన కలుగజేయబడిన అవకాశమును చేపట్టి మొదటి రీడింగునందే బిల్లును సభవారు చర్చింపవలెనని కోరెను. మొదటిరీడింగునందే చర్చజరుపుటకు ఇంతకంటె మంచి కారణముగూడ కలదు. ఇండియా బిల్లు సభలో నిశితరకు చర్చింపబడినప్పటినుండియు అనేక పరివర్తనలు జరిగెను. పార్లమెంటు వారికిని ప్రజలకును యెఱుకవ సంగతులు తెలిసెను. పార్లమెంటువారి యెదుటను, ప్రజలయెదుటను తెలుపబడిన క్రొత్త సాక్ష్యమును సభవారు జాగ్రత్తగా విచారింపవలెను. బిల్లు ప్రతిఘటన యేమియు లేకుండ అమలుపరుపబడునని ప్రభుత్వమువారు తలపవచ్చును. అట్టి భ్రమలను సభవారు తొలగింపవలసి యున్నది.

ఫెడరేషనుస్థాపించుటలో యిబ్బందులు

గతసమయమున తెలుపబడిన ముఖ్య వాదములకు ప్రత్యుత్తర మొసంగబడి యుండ లేదని సాలిస్‌బరీప్రభువుగారు చెప్పిరి. రాష్ట్రముల లోను, సంస్థానములలోను, రాజ్యాంగవిధానము నేర్పరుచుటతోబాటు ఫెడరేషనును యేర్పాటు చేయ బ్రయత్నించుటయందు యిబ్బంది విశేషముగా కలదని ఆయన చెప్పెను. అదిగాక ఫెడరేషనులో చేరు రాష్ట్రములు, సంస్థానములలో రాష్ట్రములకంటె సంస్థానముల కెక్కువ అధికారముండునని ఆయన చెప్పెను.

సాంఘికవిభేదములవలన కలిగిన యిబ్బందులను తొలగించుటకు యేమియు చేయబడలేదనియు, పరోక్ష ఎన్నికలవిధానమునకు సంబంధించిన యిబ్బందులను తొలగించుటకుగూడ నేమియు చేయబడలేదనియు ఆయన చెప్పెను. పరోక్ష ఎన్నికలవిధానము అమలు పరుపజాలనిదై యున్నది. దీనివలన లంచగొండితనము హెచ్చును. సభను రద్దుచేయు నధికారమునుగూడ అది అరికట్టును. బిల్లు ఆమోదింపబడిన తరువాత యేర్పడగల డబ్బుకసాలానుగూర్చి ఆయన వివరించెను. విప్లవోద్యమములను నియమించుటగూడ అవశ్యకమనునని ఆయన చెప్పెను. రాజ్యాంగ విధానమంతయు బొమ్మరిల్లువలె కూలినతప్పు పార్లమెంటువారు జోక్యముకలిగించుకొన వీలులేని స్థితి యేర్పడునని ఆయనచెప్పెను. ఈవిషయములన్నియు ప్రాతఃకాలమైనను క్రొత్తవిషయములు గూడ ననేకములు కలవనియు, రాజ్యాంగవిధానము జరుగవలెనన్న నికముందు ప్రభుత్వమువారు ప్రజల దాక్షిణ్యముపై నాధారపడుదురనియు సాలిస్‌బరీప్రభువు చెప్పెను.

భారతదేశమునందలి ప్రజలయభిప్రాయము

సెలక్టుకమిటివారు ప్రస్తావించియుండిన 'సెంట్రల్ ఇంటిగ్రిటీ' (ముఖ్యుల అభిప్రాయము) గూర్చి తెలుపుచు భారతదేశములో నట్టియభిప్రాయము మృగ్యమని సాలిస్‌బరీగారు చెప్పిరి. ఇప్పుడు ప్రభుత్వమువారు సంకల్పించుచున్న రాజ్యాంగమువిధానమునకంటె మంచిదియగు చెప్పు చున్నట్టి విధానమేమ భారతీయులకు యెఱుకవయిన్నదని సర్ఛెంబర్ ఆఫ్ ఇండియాపత్రిక వ్రాసిన మాటలను ఆయన ఉల్లేఖించెను. తమ యభిప్రాయము భారతదేశములో మితవాదుల యభిప్రాయమని ఆయనచెప్పెను. భారతశాసనసభలో జిన్నాగారి ప్రతిపాదనము అంగీకరింపబడుటవలన బిల్లును భారతశాసనసభ్యులు లండనును నిరాకరించిరని స్పష్టమగుచున్నది. జిన్నా మహమ్మదీయుడు. ప్రభుత్వమువారికి దేశములోగల అభిమానమునకు వారు మహమ్మదీయులపై నాధారపడుచున్నారని ప్రభుత్వమువారికిని ప్రజలకునుగూడ తెలియదు. ప్రభుత్వమువారి సూచనలమేరల నెవ్వరికిని ప్రీతి లేదు. రాజ్యాంగ విధానము బొమ్మరిల్లువలె కూలినట్లయ్యెడు భారతప్రతినిధు లేమంటారుగ? అది జనికిమాలినదనియు, అమలులో నుంచదగినదనియు మేము చెప్పుచుండలేదా, మాకది యెంతమాత్రమును యిష్టముగా నుండియుండలేదు. అని వారందురు. ఇట్టి స్థితిగతులలో ప్రభుత్వమువారివిధానము యెట్లు జయప్రద మగునని ఆయన యడిగెను. ఈవిషయములు నన్నిటిని విచారించి ప్రభుత్వమువారు తమపద్ధతిని పునర్విచారించుకొనవలెనని ఆయన కోరెను.

రక్షణలప్రయోజనము

రక్షణల ప్రయోజనము గోరంతలు కొండంతలు చేయబడవచ్చునని తాను యెల్లప్పుడును తలచుచుండినట్లు సాలిస్‌బరీ ప్రభువు చెప్పెను. బర్మా శాసనసభాధ్యక్షుని తొలంచిన తీరుదంతము నుగూర్చి ఆయన ప్రస్తావించి గవర్నరు తన స్వంతఅభిప్రాయము మార్చుకొనక పోయినను శాసనసభవారి యభిప్రాయమునకు లొంగక తప్పివచ్చినదని చెప్పెను. "ఇది యెంత మాత్రమును సరసముగా లేదని యింకను నేను తలచుచున్నాను" అని సాలిస్‌బరీగారనిరి. ఇందు విషయమై దరిమిలాను హాలిఫాక్సుగారు తెలిపిన యభిప్రాయములను సాలిస్‌బరీ గారు ఉల్లేఖించి తప్పులు చేసి వానిని దిద్దుకొనుటకు శాసనసభకు అధికారముండవలెనని ఆయన చెప్పియుండెనని నెను. రక్షణవలన ప్రయోజనమింతేనాయని ఆయన ప్రశ్నించెను. గవర్నరు, గవర్నరు జనరలు ఏకీభవించిన విషయములలో గూడ శాసనసభవారి యభిప్రాయము నెగ్గుట పాడియగునాయని ఆయన యడిగెను. రక్షణ లిట్టివగునో అని నిష్ప్రయోజనమైనవని ఆయన చెప్పెను.

సంస్థానాధిపతుల స్థితి

సంస్థానాధిపతుల స్థితినిగూర్చి సాలిస్‌బరీగారిట్లు చెప్పిరి. సంస్థానాధిపతులను బలవంతపెట్టిరను తంతులు విస్తారముగా భారతదేశమున కంపబడెను. కొంద రీవిషయములలో ద్రవ్య మిచ్చెదమను ఆశలు కల్పింపబడెను. మరికొందరు యితర పద్ధతులవలన ప్రోద్బలము చేయబడిరి. ఒకసంస్థానముయొక్క సలహాదారుడు యెంగుకు రాజీనామానిచ్చెనో హాలిఫాక్సు చెప్పవలెనని సాలిస్‌బరీగారడిగిరి. తరువాత బొంబాయిలో జరిగిన సంస్థానాధిపతుల సభనుగూర్చి సాలిస్‌బరీగారు ప్రస్తావించిరి. ఈసభకు సంబంధించిన విషయములు మార్నింగ్ పోస్టు పత్రికలో ప్రచురింపబడియుండెను. ఈ దీర్ఘవివాదమునందు మార్నింగ్ పోస్టు గావించిన కృషికందరును కృతజ్ఞులై యుండవలెనని ఆయన చెప్పెను. సర్వాధికారము(ప్యారమౌంటసీ)ను గూర్చి బొంబాయి సభలో చర్చ జరిగెనని చెప్పి ఈ విషయమును ప్రభుత్వమువారు రెట్లు పరిష్కరింపదలచిరని ఆయన యడిగెను.

సివిల్ సర్వీసు

తరువాత సాలిస్‌బరీగారు సివిల్ సర్వీసును గూర్చి ప్రస్తావించెను. ఎంతకష్టము సంభవించినను వారు తమ విధ్యుక్తము చేసెదరా రని ఆయన చెప్పెను. వారుకూడ ప్రభుత్వమువారి పద్ధతిని అభిమానించుటలేదు. బెంగాల్ సివిల్ సర్వీసువారు చేసిరని చెప్పబడిన విజ్ఞాపనము విషయమై తరువాత సాలిస్‌బరీగారు ప్రస్తావించి, అది యెంతవరకు నిజమో తాను చెప్పజాలరుగాని, చాలవరకు నిజమని మాత్రము తనకు తెలియవచ్చెను. ప్రభుత్వమువారి పద్ధతికిది తీవ్రప్రతిఘటనము తెలుపునదిగా నున్నది. బిల్లును అంగీకరించువారెవ్వరని సాలిస్‌బరీగారడిగినదివ్వరికిని యిష్టములేదని చెప్పెను. ఆంగ్లదేశములో బిల్లుకు అనుకూలురగువారు చాల తొద్దిమంది. మితవాదులకు ఐరోపీయులను, భారతీయులను బిల్లుకు అభిముఖులవారుగా లేరు. ఈసందర్భమున ఆయన స్టేట్సుమెన్ పత్రికనుండి యుల్లేఖించి భారతీయులు బిల్లుకొరకై వాంఛించుచున్నారని యనువారు పొల్డ్విన్ కోరుగారలుతప్ప నెవ్వరును లేరని పత్రికవ్రాసినమాటలు నిజమేనని చెప్పెను.

సైమన్ కమిషనులో లోపమేమి?

తాముచేసిన సూచనలు మంచివిగానుండునట్లు ప్రభుత్వమువారు చూడవలెనుగాని తమ సూచనలకు ప్రత్యామ్నాయముగా సూచనలు గావింపబడియుండ లేదను విషయముపై నాధార పడరాదని ఆయన చెప్పెను. సైమన్ కమిషను రిపోర్టులో లోపమేమని ఆయన యడిగెను. అది భారతీయుల ఆశయములను తిరస్కరించుచున్నదని నీలుగారనిరి. ప్రభుత్వ సూచనము పనికిమాలినవిగా తిరస్కరించ బడినవని సాలిస్‌బరీగారనిరి. సైమన్ సూచనలలో గల సుగుణములను సమర్థింప వీలగును. బిల్లు విషయమున నట్లుచేయుట సాధ్యము కాదు. బిల్లు ఆమోదింపబడునో చెనుకకు తిరుగుట వీలుకాదని ఆయన చెప్పెను. బిల్లులో నసేకములున్నవి. భారతీయుల తోడ్పడెదరను ఆశయావంతయు లేదు. రాజ్యాంగవిధానము సంపూర్ణముగా విఫలమై అక్రమములు, రక్తపాతము విపత్తులు సంభవించినగాని పార్లమెంటువారు జోక్యము కలిగించుకొన జాలరని ఆయన చెప్పెను.

సాలిస్‌బరీ ప్రభువుగారు, మొదటి ప్రతిపాదన సమయమునకే ఒక గంటకాలము వేధించుటకై స్టాండింగు ఆర్డరులకు విపరీతార్థము కల్పించుట బాగులేదని పొన్నను బీప్రభువుగారనిరి.

మొదటి ప్రతిపాదనయందు, కమిటీ స్టేజిలోను ఆఖరు ప్రతిపాదనయందు ఎట్లు నిర్ణయింపవలెనో అంతయు ఒక్క ఉపన్యాసమునందే సాలిస్‌బరీగారు తెలిపిరనిరి. చట్టమంత ప్రమాదకరమయినదని సాలిస్‌బరీగారు దలంచినచో, మొదటి ప్రతిపాదన సమయమునే వోట్లు లెక్కింప కోరవలసియుండెనని.

ఇర్విను ప్రభుని జబాబు

హాలిఫాక్సు ప్రభువు (ఇర్విను ప్రభువు) సాలిస్‌బరీగారికి వెంటనే జబాబు చెప్పుటకు యింకా దీర్ఘముగ ఉపన్యసించినచో సభవారు నన్నిందింపవలెననిరి. సాలిస్‌బరీగారు తాము సూచించిన చిక్కులన్నింటిగూర్చి, సంజాయిషులన్నింటికి ప్రత్యుత్తరము ఒసంగబడలేదను చున్నారు. ప్రతిదానికి ప్రత్యుత్తరము లొసంగబడుచునేయున్నది కాని సాలిస్‌బరీగారికి ఏదియు సంతృప్తికరముగలేదు, ఉండునని నేననుకొనలేదు.

"పరోక్షపు ఎన్నికలు చిక్కులు తెచ్చిపెట్టునని యు, ప్రత్యక్షపు ఎన్నికలు సాధ్యముకాదని యు, వారి అభిప్రాయము అయినచో యెట్టి ఎన్నిక లుండవలెనన్నమాట 31-5-35 తేదీన నేను బర్మా శాసనసభాధ్యక్షుని తొలగించుటగూర్చి చెప్పినదానికి వారు పెడర్థము తీయుచున్నారు. శాసనసభ అభిప్రాయమునకు విరుద్ధముగా అధ్యక్షుని ఎంతో కాలము గవర్నరు అధికారమునందుండుట ప్రస్తుత చట్టముప్రకారము న్యాయము కానియు, నేను చెప్పియుండినిని, గవర్నరు అనుమతి యీబిల్లు ప్రకారము ఎట్లవసరమగునో నాకు సాలిస్‌బరీగారు చెప్పజాలకుండిరి. ఈ అంశమునకును బిల్లు ప్రకారము గవర్నరుల కొసంగబడు ప్రత్యేకాధికారములకును యెట్టి సామ్యము లేదు.

నరేంద్రులగూర్చి అవసరమగు ఆదుర్దా

"ఈ చట్టముపట్ల నరేంద్రుల అంత్యనిర్ణయము యెట్లుండునో సాలిసుబరీగారు యిపుడు జోస్యము చెప్పకుండుట నయమే అయినది. ఈ తెలివి కామన్సుసభలో చట్టము చర్చింపబడుచున్నపుడు జోంబాయిలో నరేంద్రుల సభ చట్టముయొక్క అంతమును సూచించునని దలిపినపుడుండిన బాగుండును. నరేంద్రులను ఫెడరేషనులో చేరుటకు లంచము లిచ్చిరనుమాట వట్టి అబద్ధము. వారి కట్టుబడులు తగ్గించు విషయము యిపుడు క్రొత్తగ వచ్చిన సూచనగాదు. ఫెడరేషనుమాట ఆలోచనలోనికి వచ్చినప్పటినుండియు యీ విషయము విచారింపబడుచున్నది. సాలిసుబరీగారు యికముందు యిట్టి సూచనలను చేయరనుకొందును.

"పరిపాలనా ప్రతిబంధకములు యేర్పడునని భయపెట్టుచున్నారు. వైస్రాయిగారు మంత్రులకు జడిసి తమకుగల పారమవుంట్సీ అధికారము నుపయోగించుటకు జంకుచున్నారని చెప్పుటలో సాలిసుబరీగారు ఫెడరేషను, పారమవుంట్సీకి గల స్వాతంత్ర్యమును తెలుసుకొన జాలకున్నారు. నరేంద్రులకు తమకేది మంచియో, యేది చెడుగో తెలుసుకొను జ్ఞానముగలదు. ఇంగ్లాండులో నుండియే వారికి బోధచేయ నెంచువారికన్న నరేంద్రులకే ఆవిషయము యెక్కువ తెలుసు నను కొందును. వారి ఎంచుకొనవలసిన స్వేచ్ఛ కొసంగినచో తప్పక మంచినే యెంచుకొందురు. నరేంద్రుల మంత్రులు చట్టములో చేయబడినమార్పులు తమ ఆక్షేపణలను తొలగించునవిగ నున్నవని చెప్పియుండిరి.

సివిలుసర్వీసువారి ఆక్షేపణలు

"సివిలుసర్వీసు ఉద్యోగులుగూడ యీ చట్టమునందు తమ పంజేహములన్నియు తీరిపోయినట్లే యెంచుచున్నారు. బెంగాలుఉద్యోగుల ప్రజాళికమునుగూర్చి సాలిసుబరీగారు మరల పేర్కొనుట వింతగనున్నది. ఆ ప్రజాళిక బెంగాల సర్వీసువారు అధికారత్యాగ పంపినదికాదు. (సాలిసుబరీగారందుకు అంగీకరించలేదు.)

హాలిఫాక్సుగారు:—బెంగాలు సివిలుసర్వీసువారు ఆ ప్రజాళికను ఆమోదించలేదు.

కాంగ్రెసుతీర్మానమును ఉదాహరించుట

అసెంబ్లీయు, రాష్ట్రీయ శాసనసభలును అనేకవిధములచట్టమును విమర్శించినమాటనిజమే. కాని సంయుక్తరాష్ట్రములును, బెంగాలును అట్టి అయిష్టతను ప్రకటింపలేదు. అసెంబ్లీవారు జిన్నాగారి ప్రతిపాదనకు అంగీకరించుటకు పూర్వము, చట్టము నిరాకరించవలెనని కాంగ్రెసువారు ప్రతిపాదించిన తీర్మానమును నిరాకరించిరి. అసెంబ్లీ వోటింగునుగూర్చి వ్యాఖ్యానము చేయుచు ఎంతసేపయిన మాట్లాడవచ్చును కాని మనమిపుడు ఆలోచింపవలసినది చట్టము అమలు జరుపబడునా లేదాయనువిషయము. అనేకమంది భారతీయ పెద్దలు చట్టము అమలుజరుపబడుననియే తెలిపియుండిరి. అఖిలభారత కాంగ్రెసు సంఘము, "ఉద్యోగములు నిరాకరించి ప్రతిఘటనముచేయుటకే శాసనసభల నాక్రమించవలెను" అను తీర్మానమును నిరాకరించియుండెను. ఏకాదిక్రింపట్టి తీర్మానము నిరాకరింపబడియుండెడిదికాదు. కావున అతివాదులుగా నుండినవారు కూడ యిపుడు సహకారము జేయుటకే తలపడుదున్నారని నా యభిప్రాయము.

"సాలిసుబరీగారి ఉపన్యాసముల వంటివి యీ సమయమున యిండియాలో సహాయము చేయబడున్న వారికి కూడ సందేహములు కలిగించి దూరము తొలగించును కావున, యిట్టి ఉపన్యాసములు ప్రమాదకరములు."

"భారతీయుల సమర్థతను, పద్ధతిని శంకించు పలుసార్లు సాలిసుబరీగారివంటివారు వ్యాపించుటయే యీ చర్చ యందలి విషాదాంశము. ఇట్టి ఉపన్యాసము లెక్కువయిన కొలదిని ఇండియాలో నోరియులవిశ్వాసమును బడయుటకు ప్రయత్నించుగారి పని మరింత కష్టమగుచుండును. భారతీయుల అనుమతి యుండవలెనని ఎంతకాలము సాలిసుబరీగారు కోరియుండలేదు. ఇండియాలో యేప్రాంతమునందైనను బహిరంగసభచేసి ప్రభుత్వమువారి పద్ధతియే సరియైనదని జనులు చేయగల్గుదును. బ్రిటను ఇండియాలకు అంగీకృతముగ నుండునట్టి అర్థాధికారాంశములు తెలుసుకొనుటకే ఆసనండియా పని చేయుచుంటిమి. బ్రిటను విషయ మటుండ ఇండియాలో మాత్రమే చాల రొక్కువగుండియుండెడి దమును బహుసుగలిగితిమి. సాలిసుబరీగారిమాట అంగీకరింపగు శాసనసభల ఓట్లపలనగూడ అంత స్పష్టముగా అవిషయము తెలియదు. సాలిసుబరీగారు అనుసరించు పద్ధతి చాల విషాదకరముగనున్నది. ప్రజాభిప్రాయము బాగుగ గుర్తించి, వారు చట్టమును కొనసాగింపరోడ్పడిన కొలుచుండును. చట్టము బాగుచేయుటకే మేము తోడ్పడెదము.—అని హాలిఫాక్సుగారనిరి.

జేనిడ్సను కమిటీవారి నివేదికయందు, సంస్థానములు ఫెడరేషనులో చేరినపుడే కట్టుబడులు, సుంకములు మున్నగు వవి తగ్గించబడునని చెప్పబడినందున, సాలిసుబరీగారి అభిప్రాయము సరియైనదేయని యెంచుచున్నట్లు లాయము ప్రభువుగా రనిరి.

బిల్లు ప్రథమ పరీక్షముగినెను. (రూటరు)

ప్రభువులసభ కార్యక్రమము

లండను, జూన్ 6:—

ఇండియాబిల్లు ప్రభువుల సభలో రెండవప్రతిపాదనము చర్చ యీవెల 18 వ తేదీనుండి 20 వ తేదీవరకు మూడుగోజులు జరుగును. జులయి 1-11 తేదీలలో కమిటీ స్టేజిచర్చ జరుగును. రిపోర్టు స్టేజి చర్చ 22, 23 తేదీలలో జరుగును. జులయి 25 వ తేదీన మూడవ ప్రతిపాదన జరుగును. అవసరమగుచో యీ కార్యక్రమము మార్చబడును. (రూటరు)

లండనులార్డు మేయరు క్వెట్టాభూకంపహాయనిధి

రాజుగారు 500 పౌనులున్నూ రాణీగారు 250 పౌనులున్నూ యిచ్చారు

లండను, జూను 6:—

లండను లార్డుమేయరుగారు క్వెట్టా భూకంపనష్ట పరిహారం నిమిత్తం మినహుమహోత్సవంలో నిధిని యేర్పాటు చేశారు. ఈ నిధికి శ్రీ జార్జిచక్రవర్తిగారు 500 పౌనులున్ను శ్రీ మేరీ మహారాణిగారు 250 పౌనులున్ను యిచ్చారు. ఇండియామంత్రి రాజప్రతినిధిగార్లు కోరినందున లార్డుమేయరు రేపురాత్రి 9 గం. 57 నిం॥ దీనిని కరించి రేడియోద్వారా ప్రకటన చేస్తారు.

భూకంపానికి దొరతనంవారు 50 వేల పౌను లియ్యాలని హోరుగారు చెప్పారు

రాజుగారి రజతోత్సవంలో పాల్గొనడానికి యిండియానుండివచ్చిన సంస్థానాధిపతులు మొదలైనవారి గౌరవార్థం బ్రిటను దొరతనంవారు హైదుపార్కు హోటేలులో విందుచేశారు. ఇండియామంత్రి ఆసభకు అధ్యక్షతవహించాడు. బరోడా, దేవాసు, నవనగరు, కాశ్మీరు, రాజపిపు, పోరుబందరు సంస్థానాధిపతులు ఆగాఖాను, సింహా, సర్ తేజబహదూరుసప్రూ, అతుల్‌ఛటర్జీ, మానుభాయిమెహతా, ఉమరు హయతుఖాను, అబ్దుల్ ఖాదిరుగార్లు జట్లుండు. లినులిత్గో ప్రభువులు, ఆస్టిను చేంబర్లైను, మార్క్వెస్ బట్లరు, వార్‌డ్లామిలిను, ఆర్. ఎ. బట్లరు, ఫ్రాన్సిసు ఎంగుహాబ్బుడు, స్టాన్లీజాక్సను, ఫ్రెడ్రిక్ సెక్సు, డెనిసుబరీ, జాను థామ్సను, ఎడ్వర్డు విలియంగార్లు మొదలైనవారు 90 మంది వచ్చారు. ఆసభలో క్వెట్టాభూకంపాన్ని గురించి హోరుగారు మాట్లాడారు. "లండను మేయరుగారు క్వెట్టా భూకంపనిధిని యేర్పాటు చేశారు. మరి 50 వేల పౌనులను యీలాటిపనికి వ్యయపరుపవలసిందని నేను దొరతనంవారిని కోరుతాను. ప్రజలలో ఐకమత్యం వృద్ధికావాలి. మీ కందరికి మనఃపూర్వకమైన స్వాగతం ఇస్తున్నాను" అని హోరుగారన్నారు. బరోడా మహారాజు, ఆగాఖాను, సప్రూగార్లు ప్రత్యుత్తరం యిచ్చారు.

పార్లమెంటులో భూకంపాన్ని గురించి ప్రశ్నోత్తరాలు

మొదట భూమికొద్దిగా చాలాసారులు అదురుతుండేగాని భూకంపంరాదు. అందువల్ల ముందుగానే జాగ్రత్తపడడానికి అవకాశముంది. కాబట్టి ఆర్సుఫర్డులోవున్న అంతర్జాతీయ సిస్మిలాజికలు సంఘమువారిని, లండనులో వున్న జియలాజికలు సంఘంవారిని యిండియామంత్రి దీన్నిగురించి అడగడం చాలా అవసరం. న్యూజిలండు, జపాను, కాలిఫోర్నియా దేశాలలో భూకంపానికి పడిపోయిన భవనాలను కట్టించారు గనుక వాటిని గురించి తెలిసినవారిని సివిలు ఇంజనీరులు, జియాలజిస్టు సెసిమాలాజిస్టు మొదలైనవారిని ఒక ప్రవీణులసంఘం యేర్పాటుచేయాలి. ఇల్లుకట్టడానికి మంచి ఉక్కుచట్రాన్ని యీ సంఘంవారు తెలియచేయాలి. భూకంపాలుకలిగే ప్రదేశాలలో ప్రజలు ఆలాటియిళ్లను కట్టుకోవడానికి వీలుగావుండాలి." అని కార్లటనుగారన్నారు. "ఈ విషయాన్ని దొరతనంవారికి తెలియజేస్తాం. ఈసారి అతిదారుణమైన భూకంపం కలిందిగనుక దొరతనంవారు అన్నివిషయాలలోను శక్తివంచనలేకుండా పనిచేస్తారు." అని బట్లరుగారన్నారు. (రాయిటరు)

సిల్వర్ జూబిలీఫండు

బొంబాయిమాత్రము రూ॥ 511648లను ఇచ్చియుండెను

బొంబాయి, జూన్ 6:—

సార్వభౌముని రజతోత్సవనిధికి బొంబాయి రాజధానిలో రూ॥ 1428106 లు వసూలైయుండెను. ఆ మొత్తములో రూ॥ 511648లు బొంబాయి నగరముమాత్రము యిచ్చియుండెను. అ. ప్రె. స్వె.

నూతన ఫ్రెంచిప్రభుత్వము

లావాలుగారు ప్రధానామాత్యుడు

ప్యారిస్, జూను 7:—

నూతన ఫ్రెంచిప్రభుత్వ మేర్పడనేమ. ల్యావెలుగారు ప్రధానామాత్యుడు. మాస్సెలుగారు నిజాంగమంత్రి. రిగ్నయరుగారు ఆర్థికమంత్రి. నౌకాదళమంత్రి పియట్రీగారు. యుద్ధమంత్రి కర్నలు పాబ్రిగారు. వైమానికమంత్రి డిసెయిసునేనాని. హోరియటు మరీఖ్ప్లాండినుగార్లకు ప్రత్యేకశాఖ లెవ్వియు లేవు. ర్యాడికల్సునుండి రైటు పక్షముపక్షమున్నారు. రిగ్నయిరుగారిని ఆర్థికమంత్రిగ నియమించుటయే ఆశ్చర్యముగ నున్నది. ఇతడు ర్యాడికలు సెనటరు ప్లాండినుకాలమున దేశీయమంత్రి. విద్రోహకరమగు ఫ్రెంచిరాజకీయసముద్రమున నూతన ఫ్రెంచి ప్రభుత్వమును నేడు చాల అస్థిరముగ నుండునటుల మొదట కన్పించును. (రూటరు)

లావాలుగారు
నూతన ఫ్రెంచి ప్రధానామాత్యుడు

ముందువార్తలు

నిర్మాణ ప్రయత్నములు

ప్యారిస్, జూన్ 6:—

ప్రభుత్వము నేర్పరచవలెనని లెఫ్టుపబ్లికను పక్షమువారు చెందిన పియట్రీగారిని కోరగా నతడు రాజకీయ నాయకులతో సంప్రదించుచున్నారు. లెఫ్టుపక్షము వారు ప్రభుత్వమున పాల్గొనవలెనని పత్రికా ప్రతినిధులతో ఆతడనెను. ప్రస్తుతమందేర్పడెడి ప్రభుత్వమునకైన సర్వాధికారము నీయవలెననెను.

లెఫ్టుకాలెటలు ప్రభుత్వము ఏర్పడునిధానమును సోషలిస్టులు ర్యాడికల్సులకు తెలియచేసిరి. సర్వాధికారము నీయరాదనియు, ముఖ్యపరిశ్రమలను ప్రభుత్వమువారే నిర్వహించవలెననియు. కొన్నిసందర్భములందు ఫ్రెంచి బ్యాంకును ప్రార్థించి పార్లమెంటును రద్దుచేయవలెననియు, ఎన్నికలను సల్పవలెననియు

సర్ హెూరుగారిని పొగడుట

ఇండియాబిల్లు చర్చపై ఆంగ్లపత్రికల విమర్శలు

లండను, జూను 6:—

ఇండియాబిల్లు మూడవ ప్రతిపాదనపై చర్చను గూర్చి పత్రికలలో విమర్శలు వెలువడెను.

టైమ్సు:—నట్టమునుగూర్చి ప్రభుత్వమువారును, కామన్సుసభవారును గర్వపడవచ్చును. చర్చలలో సర్ శామ్యూలు హోరుగారి కృషి ప్రశంసనీయము. అతిశాంతముగ, విసుకులేకుండ, విషయపరిజ్ఞానము విశేషము కల్గి, విపులముగ వివరించి చెప్పుశక్తి గల్గి, భావిసూచనల నెరుంగగల సమర్థతతో హోరుగారు చర్చ నడిపించిరి. బట్లరుగారు వారికి తగిన సహాయము చేసిరి. సుంచిశిక్షణ పొందియుండిరి. చట్టము అతిశ్రద్ధగ పరిశీలింపబడినది. సంస్థానముల గూర్చిన క్లాజులును, సంస్థానములకు చక్రవర్తిగారికిగల సంబంధమునకు భంగము కలుగకుండను సవరింపబడెను. ఈసవరణలు నరేంద్రుల వారిమంత్రుల సందేహములను తొలగింపగలవు.

డెయిలీ టెలిగ్రాఫ్:— ఆంగ్లదేశము చరిత్రయందు అనేకమూల్యమగు నూతన పరిశోధనలు జయప్రదముగ కొనసాగింపబడెను. వాటన్నింటిలో గొప్పది యిది ఇయ్యెడి ఆశాజనకముగ నున్నది. ఈ నట్టము ఆమోదించుట బ్రిటిషువారి సామర్థ్యమును వెల్లడిచేయుట యగును. దీనివలన చాల వైషమ్యములు కలిగినవి. కాని భారతీయులు, ఈ రాజ్యాంగవిధానమును భారతీయ ప్రజాభివృద్ధికి నిరోధింపబడునట్లుపయోగించినచో ఈ పడేశ్రేయము, కలిగిన వైషమ్యములనుగూడ మరుపబడును.

డెయిలీ హెరాల్డు:— ఈనట్టము భారతదేశమునకు సంకెళ్లువేసి స్వేచ్ఛగ విడిచినది. ఆ సంకెళ్లు త్రెంచుకొనుటకు తీవ్రయత్నములని విడిచినది.

డెయిలీమెయి :—ప్రమాదకరమగు ఈనట్టమున కుమ్మటమున సూచనలన్నియు ఆశ్లేషించబడినవి.

న్యూసుక్రానికలు:—నట్టములో పనులు లేనిది కాదు గాని, ప్రస్తుతము యెంతవరకు వీలగునో అంతవరకు అందరి అంగీకారముపడినదిం ఆశాజనకముగనున్నది. (రూటరు)

నూతన బ్రిటిషుమంత్రివర్గ సూచనలు

లండన్, జూన్ 6:—

ఇదివరలో తెలుపబడిన అంచనా లన్నియు సరిగానే యున్నవిగాని ఒక్కలండన్ డర్బీప్రభువు విషయమై మార్పు కల్గెను. ఇతడు ఈడెన్‌గారి స్థానానే లార్డుప్రివీసీలుగ నుండును. ఈడెన్‌గారు విదేశాంగకార్యాలయమున పనిచూచుచుండును కాని ఇతని కెట్టి శాఖయు ఉండదు. కింగ్స్లీ వుడ్‌గారు ఆరోగ్యమంత్రిగా నుండురట.

బట్లరుగారు ఇండియాకార్యాలయపు ప్రతినిధిగ నుందురు. హ్యాలిఫాక్సు ప్రభువు యుద్ధకార్యాలయ మంత్రిగ నుందురు. (రూటరు.)

సార్వభౌముని విందు

లండన్, జూన్ 5:—

ఆగాఖానుగారు సార్వభౌముని ఆతిథ్యమును పొందిరి. సార్వభౌముడు ఆగాఖానుగారి ఆరోగ్యమును కాపాడవలెనని దైవమును ప్రార్థించెను. (రూటరు)

ఇంగ్లాండు ప్రధానామాత్యుని విందు

లండన్, జూను 6:—

నెం 10 డౌనింగువీధిలో ప్రధానామాత్యుడొసగినవిందుకు హెచ్. హెచ్. ఆగాఖాన్ గారును, వారి పతియు, దేవాన్ (జానియరు) మహారాజు, మహారాణియు, పోర్బందరు మహారాజు, మహారాణియు, కోట్సుదంపతులును, హైలాను ప్రభువు, లేడీ హైలాసుగార్లు అతిథులుగా హాజరైరి. (రూటరు)

బింగు ప్రభువుఅంతరించుట

లండన్, జూన్ 6:—

బింగుప్రభువు అంతరించెను. ఇతడు విరోపా మహాసంగ్రామమున మహాత్సేవకునొనర్చెను. 1921-26 లో కెనడా గవర్నరుజనరలుగ నుండెను. 1928-31 లో మెట్రాపోలిటను కమిషనరుగ నుండెను. రిచరెండ్ హారస్బీగారు చనిపోయిరి. 1880-84 లో ఇతడు కలకత్తాలో నుండెను.

కలకత్తాలో విమ్పుకాలేజీలో పూర్వము ప్రిన్సిపాలుగనున్న రిచర్డుగీగారు చనిపోయిరి. (రూటరు)

ఒకప్రకటనమును కొందరు గావించిరి. సోషలిస్టుల కార్యక్రమమున పెక్కువిషయములు నచ్చలేదని ర్యాడికల్సు తీర్మానించిరి. అందుచే లెఫ్టుపక్షమువారికి గత్యంతరములేదు. అందుచే పియట్రీగారే ప్రభుత్వము నేర్పరచవలసియుండును. (రూటరు)

మరల బోయిసన్‌గారినే ఆహ్వానించుట

ప్యారిస్, జూన్ 6:—

తాను మంత్రివర్గము నేర్పాటుచేయజాలనని తెలుపుటచే లిబ్రడ్‌గారు మరల బోయిసన్‌గారి నాహ్వానించిరి. మొదట ర్యాడికల్సులను, పియట్రీగారికిని రాజీ పూర్తిగాకుదిరెను కాని చివరన చిక్కులేర్పడెను. అందుచే పియట్రీగారు ముందంజవేయజాలరైరి.

ల్యావెలుగారు మరల ప్రయత్నించుట

మరల ల్యావెలుగారు రెండవసారి నేమనలు యానియను ప్రభుత్వము నేర్పఱచుటకు పూనుకొనెను. ర్యాడికల్సు లెఫ్టురైటుపక్షమువారు కూడ ఉందురు. నేను ప్రభుత్వము నేర్పాటు చేయబోవుచున్నాను. అయ్యది నానిధ్యుక్త ధర్మము. నేను తప్పించుకొనవలను. అని ల్యావెలుగారు ప్రకటించిరి. ల్యావెలుగారు విదేశాంగ మంత్రిపదవిని స్వీకరించెన రనుకొనుచున్నారు. హెరియటు డెల్బోగారును మంత్రివర్గమును నిర్మించుటకు నిరాకరించిరి. (రూటరు)

ఫ్రెంచి బ్యాంకురేటు

ప్యారిస్, జూను 6:—

ఫ్రాంకు నిలబడెను. ప్రభుత్వసాయము లేకున్నను పడిపోలేదు. ప

కడపటివార్తలు

నేటి ప్రత్తిధర

బొంబాయి, జూను 7:—

నేడు ప్రత్తిధర (ఏప్రిలు, మే) రూ. 210-4 లతో ప్రారంభమయి, కొద్దిగ వ్యాపారము జరిగెను.

	చివరధర:
బ్రోచ్	రు 227-4-0
డిటో జూలై,	210-12-0
ఉమ్రా	205 0-0
డిటో జూలై,	187-12-0
బెంగాలు	141 0-0
డిటో జూలై	136-0 0

(అ. ప్రె. స్పె)

నేటి ఎండవేడిమి

నేడు అత్యధికోష్ణము	104.1	డిగ్రీలు.
అత్యల్పోష్ణము	81.6	డి

గంజాములో ఎండలు

114 డి. గ్రామములలో నల్లుమరణము

(స్వకీయ విలేఖరి)

బరంపురం, జూను 7:—

ఇచట ఎండలు చాలా తీవ్రముగ నున్నవి. నేడు 112 డి నిన్నను 114 డిగ్రీ లున్నవి. ఎండల వలన గోబర గ్రామములందు యిరువురు మనుష్యులు చనిపోయినట్లు తెలిసెను. సురడాలో క్రైస్తవ మిషనరి ఫాదరు జోసెఫుగారు రనూలు కొండపు నాల్గుమైళ్ల దూరమున ఒక గ్రామమునుండి తిరిగివచ్చుచుండగ ఎండబాధకు చనిపోయిరి. ఒక గ్రామము కాలిపోయినది.

వాతావరణస్థితి

1935 సం॥ జూన్ నెల 7 వ తేది శుక్రవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలో వర్షము	జూన్ 1-వ తేదినుండి వర్షపుకోత	సామాన్యము కన్న ఎక్కువ, తక్కువ
గోపాలపూర్	91	83	0	0	—0.7
విశాఖపట్టణము	88	84	0	0	—0.9
కాకినాడ	97	85	0	0	—0.5
మచిలీపట్టణము	106	85	0	0	—0.9
కర్నూలు	105	82	0	0	—0.4
బళ్లారి	101	79	0	0	—0.6
కడప	07	84	0	0	—0.7
నెల్లూరు	104	84	0	0	—0.2
కడలూరు	101	81	0	0	—0.3
వెల్లూరు	07	84	0	0	—0.5
సేలము	98	78	వర్షము	0.5	—0.5
కోయంబుత్తూరు	98	74	0	0	—0 3
తిరుచునాపల్లి	102	81	0	0	—0.4
నాగపట్టణము	99	82	0	0	—0 2
మధుర	106	82	0	0	—0.5
పాంబన్	93	83	0	0	—0.1
పాలంకోట	0	0	0	0	—0.2
తిరువేంద్రము	87	79	0.1	0.2	—0.5
కొచ్చిన్	86	77	0.2	1.0	—5.0
మంగళూరు	87	77	0.2	1.1	—5 8
మెర్కారా	81	65	0	0	—8.9
మద్రాసు	103	82	0	0	—0 5
బెంగళూరు	90	69	0.1	3.8	+2.1
కూనూరు	77	56	0	0.1	— 0
కొడైకెనాల్	63	1	—	0.9	—0.8
కాలికట్టు	89	78	0.1	0.7	—5.9
కొలంబో	8	76	0.1	1.9	—0.7
బొంబాయి	98	83	—	0	—2.1
కలకత్తా	9	8	0	0	—1.8
కాన్పూరు	106	82	0	0	—0.8
ఢిల్లి	110	84	0	0	—0.1
కరాచి	87	80	0	0	+ 0
లాహోరు	110	78	0	0	—0.1
లాల్కో	116	85	0	0	—0.1
మైసూరు	96	70	0	0	—0.9
నాగపూర్	111	89	0	0	—1.2
పెషావర్	0	0	0	0	— 0
రంగూన్	91	73	0 3	3.3	—0.2
సిమ్లా	8	65	0	0	—0.7
అనంతపూర్	0	0	0	0	— 0

పూనా, జూన్ 7:—

బంగాళా ఖాతమున గాలివేగము తగ్గినది. అరేబియా సముద్రములో ఆగ్నేయ మూలనుండి వర్షపుగాలి వీచుచున్నది. అస్సాం, మలబారు బర్మా, కొంకణులలో వర్షము కురిసినది. బొంబాయి దక్కన్, ఉత్తర హైదరాబాదులో తుపాను గాలితోకూడిన వర్షము కురిసినది. బెంగాలు, తూర్పు మధ్య రాష్ట్రములో అక్కడక్కడ వర్షము కురిసినది. ఢిల్లీలో, బీహారు ఒరిస్సా, పశ్చిమ వంగరాష్ట్రము, మధ్యరాష్ట్రము, పెనిసులా లో ఎండ వేడిమి మామూలుకంటె 10 నుండి 15 డిగ్రీల వరకు ఎక్కువగానున్నది.

అంహెర్స్టు 1½ అంగు, ఎన్‌యో 1, టవాయి, డైమన్సర్వీపము, మేమో ½, చెరపుంజి 9, సిద్‌సాగర్ 3, టెజ్‌పూరు 2, డిబ్రుగర్ 1½, సిల్‌చార్ 1, జల్‌పైగురి ½, మైమెన్‌సింగు ½; కర్వార్, పోలాంపూరు ½, పూనా, బొంగాబాదు, మంగళూరు ½ అంగు వర్షము కురిసెను.

సూచన:— బర్మా, అస్సాం, పెనిసులాకు పశ్చిమ సముద్రతీరమున వర్షములు కురియును. బెంగాలు, పెనిసులాలో అక్కడక్కడ వర్షము కురియును.

పెనిసులాలో 1935 సం॥ మామూలుకంటె 15% హెచ్చు తక్కువగా వర్షములు కురియును. భారతదేశమునకు వాయవ్యమూల మామూలు ప్రకారము వర్షముండును.

రాయలసీమ క్షామనివారణనిధి

ఈ నిధికి ధన మొసంగగోరువారు మదరాసులో ఆంధ్రపత్రికకుగాని అనంతపురములో కె. ఎస్. రాఘవాచార్లు బి. ఏ., బి. ఎల్. గారికిగాని పంప ప్రార్థితులు.

ఇదివరలో చేరిన మొత్తం 8323-8-9

ఆంధ్రపత్రికకు నేడు మని-ఆర్డరుద్వారా పంపబడిన మొత్తములు

కృష్ణాజిల్లా కొండపల్లిపోస్టు కవులూరులో జువ్వా వెంకటేశ్వరరావుగారు రు 2 లు, భోగినేని సూర్యప్రకాశరావుగారు రు 1 లు, ఇతరులు రు 4-1-0 లు మొత్తం ప్రకాశరావుగారు పంపినది. 7-1-0

8010-1-0 రాఘవాచారిగారికి పంపబడినది.

వసూలైన మొత్తము రు. **8331-9-9**

తిరుపతి కొండమీదికి రైలుమార్గము

మద్రాసు హిందువుల యభిప్రాయము

మద్రాసు, జూను 7:—

తిరుపతికొండమీదికి రైలుమార్గము వేయవలె నా లేదా యను విషయమును చర్చించుటకు నిన్నరాత్రి మద్రాసుధార్మిక హిందూసంఘము వారి యాజమాన్యమున పగడాలవీధుల వీధి యందలి రామాంజులుచెట్టి బోతశాలలో సభ జరుపబడెను. శ్రీ టి. కే. జగన్నాథాచార్యాగారు అధ్యక్షతవహించిరి. పలువురు చర్యయందు పాల్గొనిరి. అనేకప్రశ్నలను శ్రీ జగన్నాథాచార్యాగారు బదులు చెప్పుచూ, తిరుపతికొండకు నూతన రయిలు మార్గము నిర్మించుటవలన డోలీలు అంతమొందవనియు, క్రొత్త రైలుమార్గముతోపాటు ప్రాతమార్గముకూడ నుండబడునుగాన డోలీలు మోయువారు యాత్రికులను గొంపోవవచ్చునని యు నుడివిరి. కాని మనుష్యుని వాహనముగ వాడుట పాపము. రైలు నిర్మాణమువలన తిరుపతి కొండయొక్క ప్రభావమేమాత్రము తక్కువకాజాలదనిరి. తుదకు సభవారు తిరుపతి కొండకు రయిలు నిర్మింపబడవలెనని దేవస్థానము కమిటీవారిని కోరుచు, ప్రస్తుత ఆచారములో నుండు వాడుకలలో నేలాటిమార్పు కలుగజేసుకుండవలెననియు కోరుచూ తీర్మానమును గావించిరి.

వి. వి. గిరిగారు

(:o:)

స్వగ్రామమున కాంగ్రెసు ప్రచారము

(స్వకీయవిలేఖరి)

బరంపురం, జూన్ 7:—

వి. వి. గిరిగారు బారిస్టరు, అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యులు నిన్నసాయంకాలము, ఆంధ్రభాషాభివర్ధనీ సభాసమీపమందు బ్రహ్మాండమగు మహాసభలో నసెంబ్లీ యందు ఉపన్యసించిరి. పండిత ఉన్నవ రామిలింగంగారు అధ్యక్షత వహించిరి. ఆంధ్ర, ఉత్కళ కాంగ్రెసు సంఘములు సమష్టిగా నీ సభను యేర్పాటుచేసిరి. చాలమంది పురప్రెద్దలు విచ్చేసిరి. త్రివేణి సంపాదకులగు కోలచెన్ను రామకోటీశ్వర రావుగారునుకూడ సభకు వచ్చియుండిరి. గరిమల్ల కుమారస్వామిగారు గిరిగారినికూర్చి దెలిపిరి. దివాకర పట్నాయకు గారు ఉపన్యాసానంతరము వందనము లర్పించిరి. గిరిగారు తమ ఉపన్యాసమును ముగించుచు, ప్రజలు ఎక్కువగా కాంగ్రెసు సంస్థయందు సభ్యులుగజేరి తోడ్పడవలెనని హెచ్చరించిరి.

భారత సంగీత వేదవిపాఠశాల.—

పై పాఠశాల పూర్తి ఉత్సవము రేపు 8 వ తేదీని సాయం 5-30 గం. తిరువల్లిక్కేణి హిందూ హైస్కూలులోలో జరుపబడును. పాఠశాల ఉపాధ్యాయు, విద్యార్థులు సంగీతప్రదర్శనము లొనరింతురు, రా. బ. సి. వి కృష్ణస్వామి చెట్టిగారు అధ్యక్షత వహించెదరు.

నమ్మించి ద్రోహము చేసిన బారిస్టరు

18 నెలలు కఠినఖైదు విధింపబడుట

రంగూన్, జూన్ 6:—

రంగూన్ న్యాయవాదులలోకెల్ల ఎక్కువ అనుభవముగల బారిస్టరు యస్. యన్. బాణ్ణోర్జి గారు నమ్మించి ద్రోహముచేసి, బన్లు ఎస్టేటులో రు 31,000 ఎస్. బి. జె. విలెగారి నుండి రు 25,000 అపహరించిరను నేరము అరోపింపబడెను. పైదేరమునకు జిల్లా మేజిస్ట్రేటు బారిస్టరుకు 18 నెలలు కఠినఖైదు విధించిరి. హైకోర్టుకు అపీలు చేసెదరని తెలియుచున్నది. (అ. ప్రె.)

అశాస్త్రీయ గ్రంథములు గల పెట్టె దొరకుట

రాజసాహి, జూన్ 6:—

60 సం. వయస్సుగల బ్యాంకు బంట్రోతు స్వాధీనమున అరుతోటాలు, అశాస్త్రీయ గ్రంథములు 57 గల పెట్టె కనబడినది. దీనిని పోలీసువారు స్వాధీనపరచుకొనిరి. బ్యాంకును సోదాచేసి మరికొన్ని గ్రంథములను స్వాధీనపరచుకొనిరి. బ్యాంకు సెక్రటరీ, కాషియరు ఇండ్లు సోదాచేసిరి. (అ. ప్రె).

భారతాశయములు యూరోపియనుల వైఖరి

శ్రీ. యఫ్. యి. జేమ్సుగారి ఉపన్యాసము

కాంగ్రెసువారి పద్ధతుల నాక్షేపించుట

మదరాసు జూన్ 7:—

భారతజాతీయ సభయందు యూరోపియన్ ప్రతినిధియగు శ్రీ. యఫ్. యి. జేమ్సుగారు నిన్నటిరాత్రి మదరాసు మెహానిక్ భవనమందు ప్రస్తుతము "ప్రస్తుత రాజ్యాంగపరిస్థితులను" గురించి ఉపన్యసించుచు యూరోపియనుల వైఖరి పునర్నిర్ణయించి, కాంగ్రెసువారి పద్ధతులను విమర్శించిరి. కాంగ్రెసువారు తామదేశభక్తికల వారమనియు, తెలివితేటలుగాని, శక్తిసామర్థ్యములుగాని తమసొత్తే మనియు తలంపజనదనిరి. ప్రభుత్వోద్యోగములందున్న భారతపుత్రులు తమసోదర దేశీయులతో తమకుగల రక్తసంబంధమును, విశ్వసత్యాన్యోన్యతను గుర్తింపజాలకున్నారని శ్రీ. భూలాభాయి దేశాయిగారు కూనూరు ఉపన్యాసమందు పలికిరి యండిరని యూ అట్లు చెప్పుట తగవుగాదనియు, కాంగ్రెసు వాదులెంతటి దేశభక్తులులో అంతటి దేశభక్తులు ప్రభుత్వోద్యోగులందును కలరనియు, ప్రభుత్వోద్యోగులను శేషించిన భారత సంఘమునుండి ప్రత్యేకింప జూచుట పొబు కాదనియు నుడివిరి. భారతదేశము యొక్క ప్రగతివృద్ధి చాలభాగము ప్రభుత్వోద్యోగిపైననే ఆధారపడి యున్నది. కాంగ్రెసువారు పరిపాలనాధికారమును చేబూనినను ప్రభుత్వోద్యోగులు శేషింపక చేయజాలరు. అందుచే వారలను ప్రజావిరోధులుగ చిత్రించుట అన్యాయమేకాక, అవివేకమును అనిపల్కిరి.

కాంగ్రెసు అసెంబ్లీప్రవేశము

కాంగ్రెసువారు అసెంబ్లీయందు ప్రవేశించి నందులకు తాము సంతసించితి మనిరి. కాని, పార్లమెంటరీ సాంప్రదాయములందు ఉత్కృష్టధర్మములను కాంగ్రెసువారే నెలకొల్పెదరు పత్యూర్తిగారి వాక్యములు కొంతవరకు ప్రగల్భములవచ్చును. ఏలననగా గడచిన భారతశాసనసభా సమావేశారంభమున కాంగ్రెసువారితో భిన్నాభిప్రాయములను సభ్యులు మాటాడినపు డంతయు పలువిఘనములుగ పరిహసింపబడిరి. అధ్యక్షులవారు తరుచు జోక్యము కలిగించు కొనవలసివచ్చెను. ఐనప్పటికిని అసెంబ్లీ యందలి వివిధపక్షములవారికొక్కరు సంయోగము కుదిరెనను విషయము మాత్రము తామంగీకరింపగ తప్పదనిరి. ప్రభుత్వోద్యోగులు హాజరైన విందులు మొదలైనవానికి కాంగ్రెసువారు నిరాకరించుట మాత్రము సమంజసముగాదే దనిరి. అయ్యరిపార్లమెంటరీ సంప్రదాయాను వర్తనమునకు విరుద్ధమును, అబలలు తుణమనియు పల్కిరి.

"బ్రిటిషు సామ్రాజ్యమునుండి భారతవర్షము తొలగిపోవు విషయములోను, భారతదేశపు పక్షమున బ్రిటిషు ప్రభుత్వమువారు కావించిన బుజాయింపులను నిరాకరింతుమను విషయమునందును కాంగ్రెసువారి అభిప్రాయములు నూర్పు చెందలేదని పల్కిరి. భారతదేశమునకు గాను బయటచేసిన అప్పులుతిరిగి చెల్లింపబడునవికి అభ్యంతరము లేనంతవరకు, దేశమునందలి అప్పులకు మాత్రము భద్రతఎట్లుచేకూరగలదు? కొత్తఋణములనుచేయుట కెట్లుసాధ్యమగును? చౌకవడ్డీకి ధనము భారతదేశమున కెంతయో ఇప్పుడవసరమై యున్నది. తెలిసి, తెలియక ఋణములను నిరాకరింతుమని అస్పష్టముగా మాట్లాడుచుండినచో అప్పుచౌకగా దొరకుట దుర్లభము. అనియును గాక, పారిశ్రామికాభివృద్ధి నాంధ్రనీయమే గాని అర్థికముగా ఉండినంతలోనే కాళ్లుచుచు కొంటమనెడి సిద్ధాంతము మాత్రము దేశమునకు శ్రేయోదాయకము కాదు అందువలన వ్యవసాయదారులకు నష్టపడుటయు, పరిశ్రమల యజమానులు లాభములందుటయు జరుగగలదు.

యూరోపియనుల వైఖరి

భారత జాతీయాశయము పట్ల యూరోపియనుల వైఖరి ఏమని శ్రీ సత్యమూర్తి గారు ప్రశ్నించియుండిరి. భారతీయుల స్వపరిపాలనాశయమునకు యూరోపియనులు తెగగా ఎన్నడును ప్రతికూలులైయుండ లేదు. కొన్ని రాష్ట్రములందు యూరోపియనుల కనేకములగు అగ్రహారములు కల్పింపబడినప్పటికిని భారతీయుల అధిదేశస్వపరిపాలనాభివృద్ధికి దోహద మొసంగుచునే యుండిరి. జాయింటు సెలెక్టు కమిటివారొసంగిన సాక్ష్యమును బట్టి తమవైఖరి ఎట్టిదో శ్రీ సత్యమూర్తిగారెరింగియుండ వచ్చును కదా! యూరోపియనులు సంరక్షణలను కొనుట నిక్కువమే. కాంగ్రెసువారు నూతన విధానమును నిరాకరించిరి కావున సంరక్షణల సమస్య ఇప్పుడయించనే ఉదయించదని భూలాభాయి దేశాయిగారాడిన మాటలు సహాయకారులు కాజాలవు. సత్యమూర్తిగారు మాత్రమునై నారితిసంఘముల సంరక్షణలుతిప్ప తక్కిన సంరక్షణలను కాంగ్రెసువారంగీకరింపరని నుడివియుండిరి. కాంగ్రెసువారి ప్రవర్తనను బట్టియు, వారింతవరకును కావించుచున్న శాసనముల ఫలితముగనే యూరోపియను లీ సంరక్షణలను కోరవలసి వచ్చినది. ఈ దేశమందలి యూరోపియనులను కాంగ్రెసువారు విదేశీయులనుగ పరిగణింప నేలనని ప్రశ్నించిరి. కాంగ్రెసువారి విరుద్ధమైన అభిప్రాయములను అసెంబ్లీలో పలుమారులు ప్రకటించి యుండుటం బట్టియే యూరోపియనులు శంకచే నీ సంరక్షణల నాశ్రయింపవలసినవారైరి. యూరోపియనులకు గల ఈ యనుమానములు తొలగిపోవునట్లు చేసినచో సంరక్షణలను కోరుట కవకాశమే యుండక పోవును. వర్తక, వ్యాపారములందు భారతీయులు, యూరోపియనులకు సఖ్యము, సహకారము కలదు. రాజ్యాంగ వేత్తలే బహుకాలపు డీ సంబంధమును విపరీతముగా చేయుచున్నారు. కాని, భారతదేశపు ఆర్థిక సమస్యలను చక్కబెట్ట గలందులకై ఈ జాతి విభేదములను, పరస్పరావమానములను సమసిపోవలెనెడి భావ మభివృద్ధియగుచున్నది.

అసెంబ్లీయందు ఆయవ్యయ పట్టికపై పర్‌లెస్లీహడ్సనుగారు కావించిన ప్రకటన యనంతరము యూరోపియనులు ఆయవ్యయ పట్టికపై వోటింపు సమయమున తటస్థులుగా నుండక తప్పినది కాదు. అర్థిక్యపు పన్నుల వలన వసూలైన ఆదాయమునుండి క్రొత్తసంస్కరణలకై వెచ్చింపరాదని జాయింటు సెలెక్టు కమిటీవారి యెదుట యూరోపియనులు సాక్ష్య మొసంగియే యుండిరి. యూరోపియను జనసంఘ మంతయు అసెంబ్లీయందలి తమప్రతినిధుల చర్యను ఆమోదించుచు తృప్తిపడి, అసెంబ్లీలో యూరోపియనులు మొగమోటములకు గాని, ఆగ్రహానుగ్రహములకు గాని లోబడక స్వతంత్రముగ చరింపగలవారు.

కాంగ్రెసు వారు శాసనసభలలో ప్రవేశించుటవలన శాసనసభలద్వారానే అధికారము, స్వాతంత్ర్యము లభింపగలదని గుర్తించినట్లు విదితమైనది. తుదకు వారికార్యక్రమమేదియైనను శాసనసభలను త్యజించినచో ఆకార్యక్రమము నెరవేరదని వారు గుర్తించుటమాత్రము ఎన్న దగియున్నది. శాసనసభాప్రవేశము అధికారస్వీకారమునకు దారి తీయక తప్పదు. సత్యమూర్తిగారీ విషయమై ఖండితముగ పల్కుచునే యున్నారు. కాంగ్రెసువారీ విషయమై నిర్ణయమునకు రాక తప్పదు. సహాయనిరాకరణసిద్ధాంతము దుర్గ్రహణము పొలైనది. పరుల నాక్షేపించు టెంతైనను సులభమేకాని, తాను పనిచేసిచూపుట కష్టసాధ్యము కాంగ్రెసువారు సంస్కరణలనమలు జరుపగలరని యే నమ్ముచున్నామనిరి. కాని కాంగ్రెసువారధికారమును వహించినను, సహింపకున్నను సంస్కరణలనమలు జరుపగల సమర్థులు. కాంగ్రెసేతరులందెందరోగలరనిరి.

ప్రస్తుతము దేశమునందు ఆర్థికక్షామస్థితి పరిష్కార మత్యావశ్యకము. రాచకీయ రాద్ధాంత సిద్ధాంతములతో ప్రజలప్రాణములు విసుపుచెందినవి. సామ్యవాద సిద్ధాంతములు దేశమునందు ప్రచారమునందుటయు ఇందులకు నిదర్శనమే. కావున దేశముయొక్క ఆర్థిక పరిస్థితుల నవగాహనమొనర్చుకొని, ప్రభుత్వవిధానములను ఏతత్సమస్యాపరిష్కారమునకై వినియోగించుకొనుటకు సంసిద్ధులై యుండుదురని హెచ్చరించిరి. ఈవిషయమునందు టిటుపై భారతీయులును, యూరోపియనులును కలిసి సద్భావముతో పనిచేయవలసునని ఆశించిరి.

ఉపన్యాసకు లింకను మాట్లాడుచు ప్రపంచమునందు భారతదేశముయొక్క ఆర్థికస్థితి చాలా వెనుకబడియున్న దనియు, వ్యాపారపరిస్థితులు అనుకూలముగా నున్నవనియు పల్కిరి. అటువాటిదం బడికవలన భారతదేశపు వర్తకము నష్టపడలేదని సమర్థించిరి. నష్టమునకు కారణము ప్రపంచమందంతటను ఏర్పడిన పరిస్థితులే నని రి. ఐనప్పటికిని కొన్నింటి విషయములో ఈదేశమున ననుకూలపరిస్థితుల నేర్పరుపగలందులకు అటువాటి యొడంబడికను మార్పుచేయుట అవసరమని తలంచిరి. భారతదేశము యొక్క అంతర్జాతీయ వ్యాపారమును అభివృద్ధి జేయు నెంచినచో, సామ్రాజ్యమందు భారతదేశముతో తుల్యపరిస్థితులను కలిగియుండు దేశములతో ఒకటిబడిక లేర్పరుచుకొనుట యుక్తమనిరి.

ఉపన్యాసమును ముగించుచు, యూరోపియను సంఘమువందు యూరోపియను లందరును సభ్యులుగా చేరవలెననియు, కాంగ్రెసువారి కట్టుబాటు, వారిసంఖ్యలే వారిపేరుప్రతిష్ఠలకు కారణము కావున యూరోపియను సంఘమునుగూడ అవధముగా బలపరుపవలసు నని పల్కిరి.

అంతట సభ ముగింపబడెను.

సైకిలుపై భారత దేశపర్యటనము

తిరువల్లి, జూన్ 6:—

చిటగాంగువాస్తవ్యుడగు డి. యస్. నాగ్‌గారు సైకిలుపై భారతదేశమంతా పర్యటనము సలుప నిశ్చయించిరి. వీరు కన్యాకుమారినుండి నిన్న ఇక్కడికివచ్చిరి. వీరి రింతవరకు 21,000 మైళ్లు ప్రయాణము చేసిరి. (అ. ప్రె.)

గాంధ్రెసుప్రముఖులకు సన్మానము

ట్రాంక్విబార్, జూను 6:—

కాంగ్రెసుప్రముఖులు బూలాభాయి దేశాయి, యస్. సత్యమూర్తిగార్లు 11 తేదీ ట్రాంక్విబార్ సందర్శించెదరు. ఆ సందర్భమున వీరికి సన్మాన పత్రము సమర్పింపవలెనని ప్రాయవరం సూచిసి పౌరులువారు తీర్మానించిరి. (అ. ప్రె.)

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

రేపు 8 వ తేదీ సాయం. 7-4 గం.
9 వ తేదీ సాయం. 7-5 గం.

మద్రాసు రాష్ట్ర రేడియోసంగీతము

రేపు 8 వ తేదీ సాయం. 5-30 గం. రాజకళీరవ శ్రీ. టి. కే. రామస్వామి అయ్యంగారు - దక్షిణదేశపు సంగీతము (గాత్రము).

9 వ తేదీని సాయం. 5-30 గం. శ్రీమతి రుక్మిణమ్మగారు (తిరుచినాపల్లి) - దక్షిణదేశపు సంగీతము (గాత్రము).

తపాలా ప్రకటన:—మారిషసు ద్వీపములకు కొలంబోమీదుగా పంపబడు టపాకాబోవు 9-వ తేదీని సాయం 6-25 గం. మద్రాసు జనరలు పోస్టాఫీసునందు కట్టబడును.

రాకపోకలు

మద్రాసు, జూన్ 7:—

శ్రీ. కే. నాగేశ్వరరావుపంతులుయం.యల్. ఏ గారు బెంగుళూరునుండి నేడుదయమున చెన్నపురికి తిరిగి వచ్చిరి.

హెచ్. యస్. కోలం ఏజంటు, ఆర్. డి. కే, మెయనార్డు జీప్ అపరేటింగు సూపరింటెండెంటు యం, యస్, యం, రైల్వే గార్లు నిన్న బెంగుళూరుకు వెళ్లిరి,

డి, యం, అమ్సల్ గారు గవర్నమెంటు టెస్టుపైలు ఇన్‌స్టిట్యూటు ప్రిన్సిపాలు నిన్న రాత్రి కొయంబత్తూరుకు వెళ్లిరి.

దక్షిణ ఇండియా వాణిజ్యసంఘము

మద్రాసు, జూను 1:—

యస్. ఐ. రైల్వే సలహాసంఘములో దక్షిణ ఇండియా వాణిజ్యసంఘపు ప్రతినిధిగనుండిన మహ్మద్ మీరాలాతరు, యం. యల్. సి. గారి పళ్ళత్వికాలపరిమితి పూర్తి యగుటచే, వారి స్థానము ఖాళీ పడెను. ఆ స్థానమునకు నామినేషనులు జాబితాలు చేయుటకు నిన్న కడపటిరోజు యగుటచే యస్. యం. మహ్మద్ ఇస్మేలు రౌతరు మహ్మద్ మీరా రౌతరుగారు అభ్యర్థులుగ నామినేషను పత్రములు దాఖలు జేసిరి. ఎన్నిక జూలాబోవు 18 వ తేదీని జరుగును.

దొంగతనమునకై శిక్ష

మదరాసు, జూన్ 7:—

ఆరుముగం గ్రామణి అనునతడు తండియార్పేటయందు నివసించుచుండిన 6 యేండ్లబిడ్డ దేహమునుండి వెండికడియాలను గత 16-5-35 వ తేదీని దొంగిలించె ననునేరమునకై సి. డబ్ల్యు. ట్రయనేరుగారు. వాల్లవరాష్ట్రి మేజిస్ట్రేటు 3 నెలల కఠినశిక్ష విధించిరి.

తుళసిఅమ్మాళ్ అనునామె ఆరుముగం వీధియందు పడుఘటంటి నొకదానిని నిర్వహించెనను నేరమునకై నేడు రాష్ట్రి వాల్లవ మేజిస్ట్రేటు ప్రేమనారుగారెనుట ఛార్జి పెట్టబడెను.

ప్రాతనేరస్థునికి శిక్ష

మద్రాసు, జూను 7:—

శ్రీ యస్. కోయిలపిళ్లగారు రాష్ట్రి రెండవ మేజిస్ట్రేటు నేడు నులాము మొహిదీను అనుప్రాతనేరస్థునికి 1 సంవత్సరము కఠినశిక్షయును, విడుదలైన తరువాత రెండు వత్సరముల వరకు అతడు పోలీసువారికి తన ఉనికిని తులుపు చుండవలెననియు శిక్ష విధించిరి.

గత 17-4-35 తేదీని జరలుఆసుపత్రికెదురుగా మైలాపూరులు వెళ్లుచుండిన బస్సుపై శ్రీ సుందరరాజ అయ్యంగారు ఎక్కబోయినపుడు అతని జేబులోనుండి పైకముసంచిని ముద్దాయి అపహరించినటుల నేరము మోపింపబడెను. ముద్దాయి నేరమును ఒప్పుకొనక పైకముసంచి తనదే యనియు, పోలీసులక్రమముగ తనపై కేసుపెట్టిరనియు వాదించెను. ప్రాసిక్యూషను తరపున ముగ్గురు సాక్షులు విచారింపబడిరి. మేజిస్ట్రేటు ముద్దాయికి పై తెలుపబడిన శిక్ష విధించెను.

పి. డబ్ల్యూ. డి. పనివాండ్ర సభ

మద్రాసు, జూను 6:—

పి. డబ్ల్యూ డి పనివాండ్ర యొక్క కష్టనష్టములను వెలిబుచ్చుటకు నిన్న సాయంకాలము చాకలపేటయందు దక్షిణామూర్తి దేవాలయము ఆవరణలో బహిరంగ సభ జరుపబడెను. వంతుబ్రకారం పనివాండ్రకు పనులూసగు పద్ధతివలన చాలా కష్టము కలుగుచుండుటచే పనివాండ్రు ఎక్కువ అసంతృప్తి పడుచున్నారని యు, వస్త్రాపురాని చిన్న మేస్త్రీలు కూడా ఎక్కువ అధికారమునలాయించుటకు యత్నించుట భావ్యముకాదనియు, వారుమాడా సాధారణ పనివాండ్రయొక్క కష్టనిష్ఠురములను గమనించి తోడుకూడా యితర పనివాండ్రతో కలసి మెలగవలెననియు, యిటుల అందరు ఐకమత్యము కలిగియుండినచో గాని పనివాండ్రకు మేలు కలుగదనియు, శ్రీ. పి. ఆర్. వి. శర్మ, తాయుమానవర్ గార్లు ఉపన్యసించిరి. "జనవయాగం" అను తమిళ వారపత్రిక త్వరలో ప్రచురించుటకు ఏర్పాటులు చేయబడుచున్న దనియు, పనివాండ్రు యీ కార్యమునకు తోడ్పడవలెననియు వారు కోరిరి.

వ్యాయామక్రీడలు

ఇండియా హాకీజట్టుకు మరొక విజయము

దక్షిణ క్యాంటర్బరీజట్టు 12-0 గోలులతో ఓడింపబడుట

వెల్లింగ్టన్, జూన్ 5:—

న్యూజీలాండు పర్యటనను గావించుచున్న ఇండియా హాకీజట్టు దక్షిణ క్యాంటర్బరీ జట్టును 12-0 గోలులతో ఓడించెను. భారతీయులు వచ్చినప్పటినుండి క్రీడాభిమానులు వారిసంకములను కోరుచుండిరి. భారతీయ ఆటకాండ్రు తమ ప్రతిపంతకమునకు 6 పెన్నీలు చార్జిచేసి లభించెడు ఆదాయమును క్వెట్టా భూకంప సహాయనిధి కొసగుటకు నిశ్చయించిరి. (రూటరు)

యస్. ఐ. ఏ. ఏ. హాకీ పందెములు

ఈస్టరన్ క్లబ్బు మెడికల్ కాలేజి (బి) జట్టును క్రీడించుట

మద్రాసు, జూన్ 8:—

యస్. ఐ. ఏ. ఏ. హాకీపందెముల కొరకు నిన్న సాయంకాలము మద్రాసు ఈస్టరన్ క్లబ్బువారు మెడికలు కాలేజి (బి) జట్టును 2 ౧ గోలులతో ఓడించిరి.

ఈస్టరన్ క్లబ్బు ఆటకాండ్రు బాగుగ ఆడుచూ ఎదిరిజట్టు గోలును ముట్టకిచిరి. మెడికలు కాలేజి (బి) జట్టువారి ముట్టకిని ప్రతిఘటింప అసమర్థులైరి.

రేపటి పోటీ

రేపు 8 వ తేదీని మద్రాసు యునైటెడు క్లబ్బుకును ఎ వర్సెస్ బాలురజట్టుకును పోటీ జరుగును.

* * *

మహ్మద్ నిస్సార్‌గారు చనిపోవుట

భారతీయ క్రికెటుకు గొప్పనష్టము

క్వెట్టా భూకంపమునకు గురియగుట

క్వెట్టా, జూన్ 5:—

సుప్రసిద్ధబాలరును, ఇండియను టెస్టు క్రికెటు ఆటకాడునగు మహ్మద్ నిస్సార్‌గారు చనిపోయిరి. క్వెట్టాలో భూకంపమువచ్చినపుడు నిస్సార్‌గారు అచ్చట యుండినందున శిలకొలది జనులతో వారుకూడా మడిసిరి. (హిందూ)

* * *

గోల్ఫు ఛాంపియన్‌షిప్ పందెములు

పిట్సుబర్గు, జూన్ 7 :—

అంతేగా ఎక్కువ ఖ్యాతి లేని ఆల్విన్ గ్రూగర్ అను ఆటకాడు గోల్ఫు ఛాంపియనుషిప్ మొదటి రౌండులో 71 పాయింట్లతో అందరికన్నను పైచేయిగా నున్నాడు. నాథెజెన్ అను నతడు 75 పాయింట్లతో ౨ వ స్థానమును, షిడ్ బ్రూస్‌గారు 76 పాయింట్లతో 6 వ స్థానమును, హేజెన్‌గారు 77 పాయింట్లతో 7వ స్థానమును, డీజెల్‌గారు 82 పాయింట్లతో 8 వ స్థానమును వహించియున్నారు. (రూటరు)



తృతీయ ఆంధ్ర క్షత్రియమహాసభ

ప్రథమత్రియ యువజనవిద్యా ప్రకాశకసభలు

పెద్దాపురం (సామేలీ) తూర్పుగోదావరి

జూను 19, 20, 24 తేదీలలో

పెద్దాపురం, జూన్ 3:—

ది 31-5-35 వతేదీ తృతీయాంధ్ర క్షత్రియ మహాసభాధ్యక్షసంఘమువారు శ్రీవత్స వాయి సత్యన్నారాయణరాజు, బి. యే. బి. యల్. గారి అధ్యక్షతక్రింద సమావేశమై యీక్రింది తీర్మానములను గావించిరి.

1. జూనుసెల 19, 20, 21 తేదీలలో తృతీయ ఆంధ్రక్షత్రియ మహాసభలు జరుపుటకును, అందు 19 వతేదీ మధ్యాహ్నము 2 గంటలకు తృతీయ ఆంధ్రక్షత్రియ మహాసభ ప్రారంభించుటకును 20 వతేదీ ఉదయము క్షత్రియ యువజనసభ ప్రారంభించుటకును 20 వతేదీ మధ్యాహ్నము క్షత్రియ విద్యాప్రకాశకసభ ప్రారంభించుటకును 21 వతేదీ రాత్రితో మూడుసభలను పూర్తిచేయుటకును తీర్మానించడమైనది.

2. ఈసభలు జరుపుటకు మూడుసభల ఆహ్వాన సంఘాధ్యక్షులను, ఈమహాసభలనిమిత్తమేర్పాటుచేయబడిన కోశాధిపతియను, కార్యదర్శులిరువురును, అసలుమహాసంఘము యొక్క అధ్యక్షులును, కార్యదర్శులిరువురును కలిసి ఇమ్మిదిమంది ఈ సభల నిమిత్తము కార్యనిర్వాహకవర్గముగ ఏర్పాటు చేయడమయినది.

3. తృతీయాంధ్ర క్షత్రియ మహాసభకు శ్రీయుత నడింపల్లి సుబ్బరాజు గారిని (కోదూరుపాడు) ఆహ్వాన సంఘాధ్యక్షులుగను, శ్రీరావు బహదూరు గొట్టుముక్కల జగన్నాథరాజు బి. యె. బి. యల్. యం. యల్. సి గారినిఅధ్యక్షులుగను, శ్రీరావుబహదూరు చింతలపాటి వెంకటసూర్యవరసింహరాజు, బి. యె. బి. యల్. గారిని సభాప్రారంభకులుగను, ఏకగ్రీవముగ ఎన్నుకోవడ మయినది.

4. యువజన సభకు శ్రీయుత పద్దారు దండు నారాయణరాజు. బి. యే. బి. యల్ గారిని అధ్యక్షులుగను శ్రీయుత దంతులూరి లక్ష్మీనరసింహరాజు. బి. యె. బి. యస్. సి గారిని సభాప్రారంభకులుగను శ్రీయుత సాగిరాజు సత్యన్నారాయణరాజు బోర్డు మెంబరుగారిని ఆహ్వాన సంఘాధ్యక్షులుగను ఎన్నుకోవడ మైనది.

5. క్షత్రియ విద్యాప్రకాశక సభకు శ్రీపూలపాటి కుమారస్వామి రాజు. బి యె.యం. ఎల్. ఏ. గారిని అధ్యక్షులుగను, రాజోలుతాలూకా బోర్డు ప్రసిడెంటుగ పనిచేసిన శ్రీయుత అల్లూరి పెదసూర్యనారాయణ రాజుగారిని సభాప్రారంభకులుగను, తునితాలూకా బోర్డుప్రసిడెంటుగ పనిచేసిన శ్రీరాజా వత్సవాయి వెంకటకృష్ణంరాజుగారిని ఆహ్వాన సంఘాధ్యక్షులుగను ఎన్నుకోవడ మయినది.

6. వీరుగాక శ్రీయుత పూసపాటికుమార వెంకటపతిరాజు, బి. యె. గారు, శ్రీయుత పెనుమెత్స పెద్దిరాజు. బి. యె. బి. యల్. యం. యల్. సిగారు, శ్రీభూపతిరాజు సీతారామరాజు బారిస్టరుగారు, శ్రీపూసపాటి లక్ష్మీనృసింహరాజుగారు, శ్రీదంతులూరి జోగిజగన్నాథరాజుగారు, శ్రీదంతులూరి నారాయణరాజుగారు, శ్రీసాగిసత్యన్నారాయణరాజుగారు, శ్రీఅల్లూరి రామకృష్ణంరాజుగారు, ఆర్. కె. యస్. గజపతిరాజుగారు బి. యె. బి. యల్, శ్రీబుద్ధరాజు రాఘవరాజు, గోపాలరాజు, బి. యె. బి. యల్. గార్లు శ్రీమిర్జానల్ల పరాజు అచ్యుతరామరాజుగారు, శ్రీకవిరాజు, కవిభూషణసత్యనారాయణ వెంకటనీలాద్రిరాజు గార్లలో ఎవరినైన పైనుమహాసభల ముఖ్యస్థానముల నలంకరించుటకు దయచేయువారి భాళీస్థానములో ఏర్పాటుచేయుటకు కార్యదర్శికి అధికారి మీయడమయినది.

7. శ్రీసత్యనారాయణ సత్యన్నారాయణరాజు, బి. యె బి. యల్ గారిని కోశాధిపతిగను, ఆర్. వి. ఆర్. జగపతివర్మగారిని కార్యదర్శిగను, బాలకవి శ్రీసత్యనారాయణ సత్యన్నారాయణవర్మ గారిని (దేవరపల్లి) సహాయకార్యదర్శిగను ఈమహాసభల కార్యనిర్వహణము నిమిత్తము ఎన్నుకోవడ మైనది.

8. క్షత్రియ యువజన సభలో యువజనుల ధర్మమును గూర్చియు, కర్తవ్యమును గూర్చియు తన ప్రబోధము కల్గించు ఉపన్యాసము లిప్పించుటకును, క్షత్రియ విద్యాప్రకాశక సభలో క్షత్రియుల విద్యను ప్రకాశింపజేయుటకు వలయు కార్యనిర్వహణమునకు తగిన క్షత్రియేతరుల నాహ్వానించుటకు కార్యదర్శికి అధికార మీయడమైనది.

9 ఆంధ్రభారతీ తీర్థమువారి వసంతోత్సవములుకూడ యీ సభలతో జరుగుటకును, క్షత్రియులలో విద్యను కళాఖుశలతను పరీక్షించి తగినవారిని ప్రోత్సహించుటకు తగిన బిరుదములు నిప్పించుమని సదరు భారతీతీర్థ అగ్రగణ్యులను కోరుటకును, సదరు బిరుదములను విద్యాప్రకాశక సభాధ్యక్షులచే యిప్పించుటకును, సదరు ఆంధ్రభారతీతీర్థ ప్రధాని శ్రీయుత డాక్టరు బుర్రా శేషగిరిరావు యం. యె. సి. పిహెచ్. డి. గారిని విద్యాప్రకాశక సభకు మంత్రులుగను, ఉపదేశకులుగను ఉపన్యసింప ప్రత్యేకముగ గోరుటకును తీర్మానించడ మైనది.

10. ఇదివరలో ఎన్నుకొనిన వారినిగాక యీక్రింది వారినికూడ అహ్వానసంఘ సభ్యులుగ ఎన్నుకోవడ మయినది. (1) కంటేటి వెంకట్రాజుగారు (అంతర్వేదిపాలెం) (2) ములకపాటి కృష్ణంరాజు గారు (కొంకూరు) (8) కలిదిండి బంగార్రాజు గారు (పాడగట్ల పల్లిరామచంద్రపురం) (4) పి. వి. కె. వి. సూర్యనారాయణరాజుగారు (కుమారిల్లపల్లి) (5) అల్లూరి సత్యన్నారాయణ రాజు గారు (పడిమెల్లంక) (6) పండితకలిదిండి బాపిరాజుగారు (పోతుమట్ల) (7) దెందుకూరి నరసింహరాజుగారు (రాజోలు) (8) రుద్రరాజు వెంకట్రామరాజుగారు (సభినేటిపలి) (9) పెన్మత్స విశ్వేశ్వరకుమార వెంకటనరసింహరాజుగారు (పుమ్మిడివరం) (10) పిన్నంరాజు జోగిరాజుగారు (పడింలంక) (11) దంతులూరి వెంకటకృష్ణంరాజుగారు (చినేళ) (12) డాక్టరు పూసపాటి రామచంద్రరాజుగారు (పెద్దాపురం)

విన్నపము

క్షత్రియ మహాసభలను ఈసంవత్సరమైన జరిగింపవలెనని నా యోపినికొలది కృషిచేసితిని. సభలు జరుగుతేదీ సమీపించుచున్నది. మహాసంఘ కార్యనిర్వహణమునకును, రాజపుత్ర సమాజ కార్యనిర్వహణమునకును ఈ సభలకును ఏర్పడైన సంబంధమును లేదు. క్షత్రియసోదరులారా చోట సమావేశమై తమసంగీయులను గూర్చి మంచిచెడ్డలను ముచ్చటించుకొనుట క్షత్రియ జాత్యభివృద్ధికిని, తద్వారా భారతీయాభివృద్ధికిని చాల తోడ్పడగలదని ఈసభల నేర్పఱచితిమి. క్షత్రియసోదరులు తరలిరమని యీసభల విజయమునకు తోడ్పడవలెనని ప్రార్థించుచున్నాను.

ఆర్. వి. ఆర్. జగపతివర్మ,
కార్యదర్శి ఆహ్వానసంఘ కార్యాలయం.

తణుకు హరిజనసేవక సంఘము

తణుకు లోకల్ హరిజన సేవకసంఘము యొక్క వార్షికోత్సవము 1-6-35 తేదీని శ్రీయుత పోతాప్రగడ శ్రీరామారావుగారు బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షతన సమావేశమై సదరు సంఘము యొక్క వార్షికనివేదికను (1-8-34 నుండి 30-4-35 వరకు జరిగిన పని) నందూరు బుచ్చి రామానుజాచార్యులుగారినే శెక్రటరీగారికి జదువుగ నివేదింపవలెను. పిదప అధ్యక్షుని కోరికపైని తెన్నేటి కోనండరామయ్యగారు (వకీలు) న్ను, కొప్పర్తి గోపాలరావుగారున్ను, మదుగంటి జగన్నాథశాస్త్రిగారున్ను, శ్రీ పేరం బూనూరు సత్యనారాయణగారున్ను, మలపాక రామమూర్తిగారున్ను, ప్రస్తుతము హరిజనులకు ఈ గ్రామములో జరిగిన అభివృద్ధికి సంతసించుచు ఏ కొలది మంది వ్యక్తులో హరిజనసేవకు తోడ్పడుట కన్న గ్రామములోనున్న సమస్త జనులును ఈ గారైతుసోదరులు సయితము పూనికొనినచో యింతకు చాలరెట్లభివృద్ధికి రాగలదనియును. ముందు సంవత్సరమునందు అందరుకలిసి సహాయపడినచో బాగుండుననియు హెచ్చరించుచు తమ పుపన్యాసముల నిచ్చిరి.

పిదప ఆధ్యక్షులు జరిగిన కార్యమునకు తమ సంతసమును బలిబుచ్చుచు ఏ కార్యమునకైనను తోడ్పడవలయు ననినచో దానికి ఒక ఉత్కృష్టపైనటువంటిన్ని-ఆకర్షణీయకమైన నటువంటిన్ని వ్యక్తియొక్క సహాయము గాని-ప్రభుత్వ సహాయము గాని లభించినచో గొప్ప ఫలితము చేకూరగలదు గాని సామాన్యమైన మనబోటి ప్రజల సహాయములో తగినంత ఫలితమే చేకూరగలదని సెలవిచ్చుచు భావికర్త వ్యమునకు ద్విగుణీకృతోత్సాహముతో గడంగునట్లు తణుకు పురజనులను హెచ్చరించుచు సభను పరిసమాప్తి చేసిరి.

వార్షికనివేదిక

పై సంఘము 31.7.34 తేదీని సమావేశమై తణుకు భాస్కరరావుగారు ఎల్. ఎమ్. అండ్ ఎస్. డాక్టరుగారిని ప్రెసిడెంటుగను, నందూరు నమ్మళ్వారు ఆచార్యులుగారిని సెక్రటరీగా నున్ను ఎన్నుకొనబడెను. ఈ సంఘమువారు తణుకులో చందాలను వసూలుచేసి హరిజనులకు విని యోగించుటయే ముఖ్యోద్దేశ్యము. సంఘము తరపున వసూలుచేసిన చందాల వివరములు.

	రు. అ. పై.
1. తణుకులో డాక్టర్లువలన	24-10-0
2 ఇతరులవలన	10-12-3
3. బోర్డుహైస్కూలు ఉపాధ్యాయులసెలల వారిగ మొత్తం	25-12-0
4. తాడేపల్లిగూడెములో ప్యాకీలాల్ గారి ధర్మము	1-0-0
5. పర్వతనేని రామచంద్రారెడ్డిగారు (కలీరు) (గూడెము మజాకా)	5-0-0
6 బోర్డుహైస్కూలు టెన్నీస్ కమిటీ	2-0-0
7. స్త్రీ సమాజమువారి ధర్మము	5-0-0
8. టవునుహాలు నాటక సమాజమువారి ధర్మము	15-0-0
9. బోర్డు సెకండరీపాఠశాల బాలుర ధర్మములు	18-12-3
10. Fort gate Dug House మందులపాపువారి ధర్మము	4-0-0
11. బోర్డు సెకండరీ పాఠశాలలోని పెద్దాటుల ధర్మము ఉండ్రాజవరము-అత్తిలి తీర్థములందు	20.15-3
12. ఒక వ్యక్తిగారు (ఆంధ్రపత్రిక క్రిందను)	7-8-0
13. నందూరు బుచ్చి రామానుజాచార్యులు	4-4-0
14. దీపావళిభిక్షలు	6-7-3
15. నిడదవోలు మారువాడీధర్మము	2-8-0
16. బోర్డు సెకండరీపాఠశాల ప్రధానోపాధ్యాయుని సహాయమునకు బియ్యము రూపమున	110-0-0
17. నర్సాపురము ఖద్దరు వస్త్రాలయము వారు (గాంధిజయంతీవారమున నందూరు బుచ్చి రామానుజాచార్యులుగారు ఖద్దరు హాకింగు చేయుగా వారికిచ్చిన కమీషను)	16-0-0
18. ఎ. ఐ. ఎస్. ఏ. ఖాదిభాండాగారు, పాలకొల్లువారు గాంధిజయంతి వారమున చేసిన హాకింగునకు నంబుబుచి రామానుజాచార్యులుగారికిచ్చిన కమీషను	15-0-0
19. గాంధిజయంతివారమున పద్దారు గొల్లపూడి సీతారామశాస్త్రిగారు నంబుబుచి రామానుజాచార్యులుగారితో కలిసి ఖద్దరు హాకింగు చేయగా వారిచ్చిన కమీషను	4-0-0
20. సీతానగరము ఆశ్రమమువారు వారి ఖద్దరుహాకింగు చేసినందువలన నంబుబుచి రామానుజాచార్యులుగారికిచ్చిన కమీషను	40-0-0
21. ఆదాయవ్యయ తేడాలుక్రిందను నంబుబుచి రామానుజాచార్యులుగారిచేతి ధనము	27-8-9
22. బోర్డు సెకండరీపాఠశాల ప్రధానోపాధ్యాయిని యొద్దకి జిల్లాహరిజన సేవకసంఘము శెక్రటరీగారగు చెంగల్వ చిట్టిపంతులుగారు పంపిన నగదు	50-0-0
23. సెకండరీపాఠశాలలోని కామనుసుడ్ ఫండు బాపతు	85-0-0
చెరకి మొత్తము	446-1-9

ఖర్చు వివరము

1. హరిజన బాలుర భోజనవసతి గృహము క్రిందను	255-5-9
2. హరిజన రాత్రి పాఠశాలకు	56-0-0
3. హరిజనులకు వస్త్రదానాలు(ఖద్దరు)	30-0-0
4. పత్రికలు వగైరాలు	11-12-0
5. హరిజనులకు కుష్టువాని యింటి బాగుచేత క్రిందను	1-0-0
6. పుస్తకములు పలకలు వగైరా యితరవస్తువులకు	7-0-0
7. సెకండరీ పాఠశాలలోని విద్యార్థుల జీతము క్రిందను	85-0-0
	446-1-9

ఈ సంఘమువారు ఈ సంవత్సరములో 14 మంది [illegible] విద్యార్థులకు హైస్కూలులో విద్యనున్ను, భోజన వసతిగృహమునందు ఉచితముగా భోజనమున్ను, కట్టుకొనుటకు ఖద్దరు వస్త్రములున్ను యిచ్చిరి.

ఇద్దరు హరిజనసోదరులను రెండు రాత్రి పాఠశాలలో ఉపాధ్యాయులుగా నియమించి వారికి జీతము లిచ్చి పోషించిరి. సదరు పాఠశాలలో సుమారు 50 మంది హరిజనవిద్యార్థులకు పుస్తకములు పలకలు యిచ్చి విద్యను గరపించిరి. సదరు బాలురలో కొందరికి వస్త్రదానము గూడ చేసిరి. పై ఉపాధ్యాయులలో నొకరిచేతికి మందులు గూడ ఉచితముగా నిచ్చి వైద్య సహాయము చేసి సదరు హరిజన పేటలలోకి కొన్ని దినముల పాటు రాత్రిపూటలందు నందూరు బుచ్చి రామానుజాచార్యులు గారిచేతను, పురాణము, పత్రికలు చదివి వినిపించుట, ఆరోగ్యము, ఆర్థికవిషయములు, మతప్రచారము, భక్తులు భగవంతుడు మొదలైన వారలను గూర్చి ప్రబోధము గావింప నియమించిరి.

కొంతమంది భక్తులు సహాయము చేత కొన్ని దినములు భజనలు మొదలైన కాలక్షేపములు చేయించిరి ఉత్సవమైన దేశభక్తులగు పద్దారు గొల్లపూడి సీతారామశాస్త్రిగారున్ను, సీతానగరాశ్రమ స్థాపకులగు డాక్టరు బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యము గారున్ను తణుకు విచ్చేసినప్పుడు వారల దర్శనమును హరిజనులకు కలుగజేసి వారిచ్చిన సలహాలను సదరు హరిజనులకు బోధింపజేసిరి. పై హరిజన ఉపాధ్యాయులలో నొకరికి ప్రెస్ పనిని నేర్పించుటకు యేర్పాటు గావించిరి. కొంతమంది హరిజనులను టవునుహాలు నందును సెకండరీ పాఠశాలయందును ఆటలకు సేవకులుగ ప్రతి ఫలము మీద ఏర్పాటు చేసిరి.

వ్యక్తులు కొందరు పనాతేములు కొంతమంది హరిజనులను సేవకులుగా నియమించుకొనిరి.

ఈసంగము తరపున ఈతాలూకాలో 100 గ్రామములలోను సుమారు 86 గ్రామములందు కాలిన డకమీద నందూరు బుచ్చిరామానుజాచార్యులు గారిని పంపించి సభలను గావించి హరిజన సమస్యను గూర్చియును పనాతేములు హరిజనులందు యెట్లు తమహృదయ పరివర్తనమును జూపించవలయునో హరిజనులు ఎట్లుఆరోగ్యవంతులై తమ ఆర్థిక సాంఘిక మతవిషయకము లందు అభివృద్ధి నొందవలయునో వారలకు బోధపడునట్లు ప్రచారము చేయించెను.

సంఘమువారు ఈగ్రామము సుమారు 80 హరిజనులకు ఖద్దరు వస్త్రదానము చేయించిరి, ఈ సందర్భమున దసూర్దార్ వారు వయలులకు డా॥ గారు తమ ఆశ్రమమునుండి యిచ్చుటకి దయచేసి 40 విలువగల ఖద్దరును 30 లనేమాకిచ్చి వానిని రాజమండ్రిలో స్వయముగా హరిజనుల కుపయోగపడు నట్లు వివిధ తరగతులవ పలువిధముల చొక్కాలను - బనియనులు కుట్టించి స్వయముగ తెచ్చి తమ సమక్షములో హరిజనులకు యిచ్చిరి.

ఈ సంఘమువారు శ్రీరామకృష్ణ వర్ధంతి సమయమున 500 మంది హరిజనులకు అన్నదానము చేసిరి. ఈ సంఘమునకు డిస్ట్రిక్టుబోర్డువారు వారి పాఠశాలలున్ను- మల్లీన అచ్చన్నగారు తమ సావకినిన్న రాత్రి పాఠశాలలుంచుటకు యిచ్చిరి. చిట్టూరి సుబ్బారాయుడు గారు తమ పెంకుటిల్లును హరిజన భోజనవసతి గృహమునుంచుకొనుట కిచ్చిరి. సంఘమువారు హరిజన సేవను స్వల్పముగా చేయుటయందు మాకు తోడ్పడి పై వ్యక్తులకును- మాకునిరంతరము పోస్టులు వ్యవహారములలో తోడ్పడిన సెకండరీపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వారి సహాయోపాధ్యాయులకున్ను- గ్రామములో హరిజన పుస్తక భాండాగారమునభివృద్ధిచేయుట యందు పుస్తకముల నొసంగి యితర వ్యక్తులకును- రామకృష్ణసేవా సమితి వారికిన్ను- మాకుతగిన సలహాలు నొసరించుచు సహాయముచేసిన యితరవ్యక్తులకును మాసంఘము తరపున హృదయపూర్వక నమస్కారములు.

తణుకు భాస్కరరావు,
ప్రెసిడెంటు.
(తణుకు 2-6-35)

ప్రథమ, ద్వితీయ సంపుటములు అచ్చుకమునకు సిద్ధముగా నున్నవి

ఆంధ్ర విజ్ఞానసర్వస్వము

ప్రథమసంపుటమునందు డిమ్మీ ౮-వ ఆకృతియందు ౬౦౦ పుటలు గలవు. ఇందు 'అ' నుండి "అధ్వర్య" వరకును గల విషయము గలదు. త్రివర్ణపటములు ౮, ఇతరపటములు ౧౨౫, వివిధ విషయములు ౪౦౦ కలవు.

రెండవ సంపుటమునందు డిమ్మీ ౮-వ ఆకృతియందు ౬౦౦ లకు మించిన పుటలుకలవు. "అన్" మొదలుకొని "అశ్విని"వరకు గల విషయముగలదు. త్రివర్ణపటములు ౧౦. వానిలో ౨ అమరావతీస్తూపమునకును, ౨ అనాహతమునకును చెందినవియు, ౬. దేశచిత్రపటములును గలవు. ఇవిగాక మరి ౫ సాదాదేశపటములు కలవు. ప్రాచీనాంధ్రుల కళాసంపదను వ్యక్తముచేయు అమరావతీస్తూపమును గురించిన గొప్పవ్యాసమునందు అమరావతీశిల్పమునకు సంబంధించిన హాఫ్‌టోన్ బొమ్మలు రమారమి ౧౦౧ ను, వేషభూషాదుల వెల్లడించు బొమ్మలు ౫౦వలకును గలవు. మరియు అభినయమను వ్యాసమున భరతశాస్త్రమునందలి వేఱువేఱుహస్తములను సూచించు బొమ్మలు ౫౭ ను, 'అనాహతము' నందు నట్టక్రాదుల చిత్రములును గలవు. ఇట్లు ఆయావ్యాసములకు చెందిన చిత్రములు మొత్తము మీద ౨౫౦ కి పైగా నున్నవి. వివిధవిషయములసంఖ్య ౪౦౦ వరకు నుండును.

సంపుటము చక్కని స్వదేశీచర్మముతోడను బంగారు రేఖలతోడను సంపుటీకృతము. ప్రతిసంపుటమున ౬౦౦ పుటలుండును. ప్రతిసంపుటము వెల రూ. ౧౦-౦-౦. ప్రవేశరుసుము రూ. ౧-౦-౦. మొత్తము రూ. ౧౧-౦-౦. పోస్టుద్వారా: రూ. ౧-౮-౦; రైలుద్వారా: దగ్గరచోట్లకు ఖర్చులు అ. ౧౨.

పోస్టు—రైలుఖర్చులు ప్రత్యేకము. చందాదారులు అడ్వాన్సు రూ. ౫ పంపవలెను.

మూడవ సంపుటము ముద్రణమున నున్నది. అందు ఆంధ్రదేశ చరిత్ర, వాఙ్మయము, భాష మొదలయిన విషయములకు సంబంధించిన వ్యాసము లనేకములు కలవు. పండితసాహాయ్యమునను, అపార సాధనసంపదల మూలమునను సాధ్యము గాదగిన ఈ కార్యమును తలపెట్టుట సాహసమును, అనాలోచితమును అయినను ఆంధ్రమహాజనుల సాహాయ్యమున నీప్రయత్నము సఫలము గాగల దని నమ్ముచు నెల్లగు యథాశక్తిని సహాయముచేయుటకు వేడుచున్నాము.

ఆంధ్ర విజ్ఞానసర్వస్వ కార్యాలయము, నెం. 7, తంబుచెట్టివీధి, మదరాసు.

సయింటిఫిక్ బంగారు ఆభరణములు,

హైకోర్టు జడ్జీలు, ప్రభుత్వ మంత్రులు, కాంగ్రెసు ప్రసిడెంట్లు, కాసపక్షములు మొదలగు గొప్పవారిచే ప్రశంసింపబడి, ఈ కంపెనీ గవర్నమెంటులో రిజిష్టరు చేయబడినది.

పూర్తి కేటలాగు ఉచితము.

ది సైంటిఫిక్ గోల్డుబాంగిల్సు కంపెనీ, లిమిటెడ్.

బ్రాంచి:—104 చైనాబజారురోడ్డు. హెడ్డాఫీసు 43, బైరాగిమఠం వీధి. మద్రాసు.

(187-35)

స్వర్గీయ డాక్టరు బి. మాధవాచారిగారు

బళ్లారిలో నిన్న చనిపోయినారు

బళ్లారి, జూన్ 7;—

గుంటూరుజిల్లా వరసారావుపేటలో అసిస్టెంటు సర్జనుగా చాలకాలమునుండి పనిచేస్తున్న డాక్టరు బి. మాధవాచారిగారు యిక్కడికివచ్చారు. వీరికి జ్వరంవచ్చినందున అయిదురోజులక్రితం యిక్కడి ఆసుపత్రిలో చేర్చారు. వీరికి కంట్లో కురుపు కలిగింది. గొప్పగొప్ప డాక్టర్లు చికిత్సచేశారు కాని నిన్నమీరు ఆసుపత్రిలోనే చనిపోయారు. వీరికి వయసు 49 బళ్లారిజిల్లా హరవనహల్లిలో వీరు పుట్టారు. కడప కర్నూలు గుంటూరు కృష్ణ జయపూరు ఏజన్సీలో అసిస్టెంటు సర్జనుగా పనిచేశారు. సంగీతం లలితకళలు మొదలైనవాటియందు వీరికి చాలా అభిమానం. వీరు వీదలపాలిటి పెన్షిధి ప్రజలకు వీరంటే చాల గౌరవం. భార్యను ఆరుగురు కుమార్తెలను ఒక కుమారుని వదలి తల్లిదండ్రులను స్నేహితులను దుఃఖంలో ముంచి వీరు దివంగతులయినారు అని స్వర్గీయవిలేఖరి తంతివార్తను పంపారు.

అతిమాత్రంవల్ల కలిగిన మూర్ఛవల్ల వీరు మృతినొందారని వరసారావుపేటలో డాక్టరు పి. కృష్ణదాసుగారుమాకు 6 వ తేదీన విచారమెరుపు వ్రాశారు.

సర్ ఫ్రాన్సు వాయిస్ గారి ఇంగ్లాండు ప్రయాణము

సిమ్లా, జూన్ 6:—

సర్ ఫ్రాన్సు వాయిస్‌గారు భార్యతోగూడ ఇంగ్లండుకు ప్రయాణమై బొంబాయివెళ్లిరి.

(అ. ప్రె.)

ఒక నూతన సంస్కరణము

(రాయసం- వెంకటశివుడుగారు)

"బ్రహ్మచారిపతి", "కన్యదొర" అను విపరీత నామములు ఆంగ్లేయులలో గానవచ్చుట కొక మిత్రుడాశ్చర్యముండెను! కాని, నిజమానవిచో, ఏదేశమందును మనుజుల పేళ్లును, ముఖ్యముగ వారలవంశనామములును, సామాన్యముగ నిరర్థకములయిపోయిన సాంకేతికము లనియు, అవి యేర్పడుటకు మొదట నొకింత కారణ మున్నను, ప్రస్తుత మవి సార్థకములు గానవనియు నందరికిని దెలియును. ఈ పంగతియొక్క యాథార్థ్యము, జనులపేళ్లలోకంటె వారి వంశనామములం బధికముగ ప్రస్ఫుటమగుచుండును. కావున, విపరీతములు వికృతములు నని విదేశీయుల యింటిపేళ్లను మనము వెక్కిరింపనక్కరలేదు. తిరిచి యాచినచో మనదేశమున గల పైపరీత్యములను మన కన్నులకు గోచరింపగలవు.

ఆంధ్రుల గృహనామములు సాధారణముగ వంశకుల యాదిమ నివాసస్థలములపేళ్లే. కొన్ని మాత్రము సుప్రసిద్ధ వంశకర్తల నామములు. ఈ రెండవతరగతి పేళ్లనుపట్టి, జాతివృత్తులనుగూడ గనుగొనవచ్చును. వైదిక బ్రాహ్మణుల యిండ్లపేళ్ల గొన్నిటికి, భోట్లు, ఒజ్జలు మున్నగు గురుతులుగలవు. దీని కుదాహరణము-కృష్ణాభోట్లవారు హనుమంతవజ్ఝులవారు. వారివారి వృత్తియనుగు, పరికరములు, సాంప్రదాయములను, ఒక్కొక్కప్పుడు ఇంటిపేళ్లు గలుగుటకు హేతువులగుచుండును. దర్భలవారు, చతుర్వేదులవారు, స్వయంపాకులవారు మొదలగుపేళ్లు ఇట్టివే యేర్పడినవి. నియోగులలో పేరొందినవారికి పూర్వము రాజు, మంత్రి, ప్రెగ్గడ, అను గౌరవనామము లుండెడివి. వీరిని బట్టి యాకుటుంబములకు 'రామరాజు' వారు 'మంత్రి ప్రెగడ'వారు మొదలగు పేళ్లు గలిగినవి. క్షత్రియ కక్కినవర్ణములలోగూడ భూపతిరాజువారు, రంగిసెట్టివారు వాసిరెడ్డి వారు, గన్నాబత్తుల వారు నను గృహనామము లుత్పత్తియైనవి. ఒక్కొక్కప్పుడు ఏదో ఒకవృత్తిశేషమె యింటిపేరుగ బరిణమించినది. మొట్టమొదటిదినములలో 'ఆవు' వారి కావులెక్కుగను, గేదలవారికి గేదె లధికముగను నుండవచ్చును. 'పెద్దుగారి కొకపే యొద్దును, బండివారి కొక బండియును, మొదట ఆస్తికావచ్చును. వంశమున నెవరో సంపాదించిన ప్రతిష్ఠ రానురాను ఇంటిపేరగుచుండును. 'చెలికాని' 'పైడిగంట వారు' 'ప్రతివాదిభయంకరు' అనుపేళ్లు ఈరీతినే పుట్టియుండవచ్చును.

ఒక్కొక వంశమందలి పురుషుల ప్రజ్ఞాసామర్థ్యములను బట్టియు, నీతియుమువుమూలమునను, ప్రపథమమున నేర్పడినయింటిపేళ్లె పిమ్మటి పరిస్థితులలో నిరర్థకములుగను హాస్యాస్పదముగను బరిణమింపవచ్చును. "ఇంటిపేరు కస్తూరి వారె కాని, ఇల్లంతయు గబ్బిలములకంపె" అను పామెత యీపంగతిని సూచించుచున్నది. మూలపురుషుల భుజశక్తివలన లభించిన 'కఱ్ఱ' యు, మేధాశక్తిచే వచ్చిన 'బుఱ్ఱ'యును, తమ కిపుడు తలవంపు లగుచున్న వని అవతరీకులు కొందరు తలపోయవచ్చును! 'శొంఠి'వారు, 'మిరియాల'వారు, 'ఇంగువ'వారును, తమపూర్వీకులకు గౌరవ మాపాదించిన యా వస్తువులతో తమ కిపుడేమోక్యమును లేకున్నను, పూర్వవాసనల మాత్రము తమ్మను వీడకున్నవని మొఱలిడుచున్నారు. 'నేతి'వారి నేతిని 'నూనె' వారి నూనెను, వారికిటీలలగిలిగిన వేరుసెనగ నూనె మీది మక్కువ యొక్కడంపజాలకున్నది! ఇంకక 'జిడ్డువారి జిడ్డును, ఎన్ని సికాయ కుంకుడు కాయలను, స్వదేశి విదేశి సబ్బులను, వదలింపలేకున్నవి! 'పప్పు'వారికి, 'పులగము'వారికి 'పెసలు'వారికి, 'సెనగకాయల' వారికిని, వంశక్రమాను గతమయిన గౌరవమునకు గారణము మిత్రుల యనుగ్రహమో, శత్రుల యాగ్రహమో స్పష్టముగ తెలియకున్నది. తమ యింటిపేళ్లు కేవలము పౌరుషనామములే యని పరిపెట్టుకొని సంతోషించుగడ్డను, కుఱ్ఱను, రాయను, పంగనామములు మున్నగు నింటిపేళ్లవారు ఒక్కొక పరిసరుల పరియాచకములకెతావలమగుచున్నారు!

ఈ నిర్బంధ నిరర్థక గౌరవ గృహనామముల దాడినుండి తప్పించుకొనుట యెటులాయని పలువురు పలవించుచున్నారు. తనకెన్నడుగానిరుచింపని చప్పని తోటకూర సంపర్కము తోలగిన యెడల, దూరపు గుంటూరునకు బల పోయి, జిహ్వకు పుల్లగ పగులుగోసుటలక నాశయించుచున్నవని గోదావరితీరస్థుడు రాజకుమారు డొకడును, తనకుటుంబమువారిని బొత్తిగ తలయెత్తనీయకుండు "పచ్చిపులుసు" విత్తిగిపోయిన యెడల, పడుమటి దెస పయనమున జానెంత పెచ్చించవలసినను మంగళగిరిస్వామి పాదములయొద్ద "పానకమును" నిరతము సేవించుదని విశాఖపట్టణ వైశ్యశిఖామణి యొకడును, మొన్నపత్రికలలో ప్రకటించిరి. కాని, క్రొత్త చుట్టములుకూడ ప్రాతబంధువులవలెనే యనతి కాలమునసే పిశాచములై బాధింప దొడంగుదురని మన మనుమానపడక మానము. ఐనను, "సాహసే లక్ష్మీ" అను నార్యోక్తి యొన్నగును వ్యర్థము కాజేరదు. వైష్ణవ మతావలంబులయెడల, ఆవాదిగవచ్చుచున్న యీ యింటిపేళ్ల పిశాచము లొక్కనూలుగ మటుమాయమగుటకు లేదా? ఐనను, ఈ సందర్భమునగూడ గొంత హెచ్చరిక యగత్యము. పాపూర్వ సహపాఠి హరిజన నారాయణుడు, ఇటీవల "నల్లిపోతు వలేనియలై పగవాలు సాహస మవలంబించి, ఇంటిమలక మంచపుపిశాచముల పీడనుండి యిప్పటికైనను విముక్తి నొందకుండుట విషాదకరము గదా! దీనికంటె, అంబాజీపేట వాస్తవ్యుడు 'ఆముదాల' అమరయ్యచెట్టి, ఒక్కదాటున "మంచిగంధపు" సువాసనలతో తన షష్టిపూర్తి మహోత్సవము జరుపుకొనుట గృహనామ సంస్కరణాభిమానుల కెంతయు సంతోషదాయకముగ నుండును. 'ముష్టి'వారి బుడుత డొకడును 'కుడితి'వారి యీవకుడొకడును తమయింటి పేరు మార్చుకొని యీజన్మమునసే పూర్వవాసనల బాపుకొనగోరుచు, వెనుకటియింటిపేరును గొంతవఱకు పోలినను క్రొత్త సుగుణములు గురిపింపగల చక్కని యింటిపేరు తమకు నూచించు బుద్ధిశాలికి గొప్పబహుమతి నొసంగుదుమని ప్రకటించినారు. దుర్భరమయిన యీయార్థిక దుస్థితితో జీవనోపాధి దొరకక యల్లాడుచుండు విద్యార్థిశిఖలకును, ప్రజానురాగమునకు బరితపించుచుండు భావకవులకును, తమ ప్రజ్ఞను ప్రకటించి సార్థక పరుచుకొనుట కిది మంచియదనని హెచ్చరించుచున్నాము.

నిజాంరాష్ట్ర మున్నూరు కాపుమహాసభ

అహ్వానసంఘాధ్యక్షోపన్యాసము

ఆంధ్రోద్యమాభివృద్ధికి పాటుపడు యాచన్యాత

హైదరాబాదు, మే 31:—

శోభనదాయమగు ఏమానేశమైన నిజాంరాష్ట్రమున్నూరు కాపు ప్రథమ మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీయుత సింగంసెట్టి వేంకటస్వామిగారిట్లుపన్యసించిరి:—

విద్య

ఈ రాష్ట్రమందలి మనవారల సంఖ్యమున్నూరు నాలుగు లక్షలవరకు గలదు. ఇంత గొప్పసంఖ్యగల మనజాతిలో విద్యావంతుల సంఖ్యచాలతక్కువగానున్నది. విద్యావ్యాప్తి కవసరమగు సాధనములను మనమాలోచించి అమలులో పెట్టుటకు కృషిసలుపవలసియున్నది. మనకులములో ఇతరులకువలె వృత్తి నియామకము లేదు. వివిధవృత్తులనవలంబించువారు గలరు. కాని విద్యాభివృద్ధి చాలినంత లేనందున నాగరకతగల ఇతరకులముల వారితో సమానమైన గౌరవమునకు లేదు. ఉన్నతవిద్యయొక్క విలువను మనవారింకను గ్రహించలేదు. ధనవంతులు సహితము ఈవిషయమున ఇంకను విముఖులై యున్నారు. పట్టభద్రుడగు యువకునికంటె వ్యాపారముచేయువారికెక్కువ ప్రాశస్త్యము నిచ్చుచున్నారు. ఆర్థికస్థితిబట్టి ఇది పరియే గావచ్చును. కాని వ్యాపారస్థుడు గూడ పట్టభద్రుడై యుండినచో మేలుగదా! ప్రపంచ పరిస్థితులను తెలిసికొనుటకు విద్యావంతుడైన వర్తకవ్యాపారమునకు పూనుకొనినచో నెక్కువ ప్రకాశించగలడనుట నిర్వివాదాంశము. విద్యాసంపాదన కేవలము భుక్తికొరకు గాదు. అట్లు తలచుట వివేకవంతుల లక్షణము కాజాలదు. విద్యలేకపోవుట చేతనే మనకులము నందలి నవయువకులబుద్ధి వికసించుటలేదు, మరుగుపడియున్న ప్రతిభ విజృంభించుటలేదు. సహజమైన చురుకుదనము పన్నెకువచ్చుటలేదు. విద్యావ్యాప్తికై మనమెక్కువ కృషిసలుప వలసియున్నది. మనసంఘములోని పెద్దలు ధనవంతులు ఉదారభావముతో సాయపడుట కుద్దేశించినచో నవయువకుల భవిష్యత్తును కాంతివంతముగ జేయుట కెంతేని అవకాశముగలదని మనవిచేయుచున్నాను. విద్యవలన గలుగులాభముల నిచ్చుటవివరింపబని లేదు. తామందరెరిగియే యున్నారు. విద్యతోబాటు సత్ప్రవర్తన, నైతికజీవన పద్ధతులను చేర్చి ఇతరకులముల వారితో సమానమైన గౌరవమును సంపాదించునట్టి ఏర్పాటవసరమై యున్నది.

బాలురవిద్యతోబాటు బాలికల విద్యయెడగూడ మనము శ్రద్ధవహించ వలసియున్నది. బాలికల విద్యావిధానము వారిజీవిత విధానము కనుకూలముగా నుండవలెను. పూనాలోని మహిళావిశ్వవిద్యాలయము ఉత్తమమైన ఆదర్శమును కలిగియున్నది. దానితో జతపరచబడి యోగ్యమైన విద్యావిధానముతో బనిచేయుచున్నట్టి నుల్వాను బజారులోని బాలికల ఉన్నతపాఠశాల చేయుచున్నసేవ ప్రశంసనీయమై యున్నది. మనబాలికలు ఈపాఠశాలవలన లాభమును బడయవలెను.

దయామయులగు మనప్రభువులగారు ఉస్మానియా విశ్వవిద్యాలయమును స్థాపించియున్నారు. దీనివలన లాభమును బడయుటకు మనయువకులు తమకుగల అవకాశములను వదలుకొనకూడదు. మనమాతృభాష యగు తెలుగులో మాట్లాడుటకు గాని, వ్రాయుటగాని మనవారెక్కువ కృషిసలుపుట అవసరమై యున్నది. తల్లిభాషయెడ మనము జాపకూడదు. ఉన్నతవిద్యవరకు మాతృభాష ద్వారా విద్య నేర్పు పద్ధతి అవసరమని యిప్పుడంగీకరించియే యున్నారు. విద్యాభివృద్ధి కేవలము ప్రభుత్వమువారిపై ఆధారపడి యుండజాలదు- దేశీయులశ్రద్ధ, అభిమానమావశ్యకము. ప్రతిసంఘము వారు తమసంస్థీయుల విద్యాభివృద్ధికై ప్రయత్నించినచో మనదేశాభివృద్ధి కరతలామలకమగును గనుక మనకవసరమైన సాధనములనుగురించి మనమూలోచించి క్రియారూపమున మనముచేయు తీర్మానములను పెట్టవలెను.

సాంఘిక దురాచారములు

మతమువేర మనలోనెన్నియో అవసరమైన లాంఛనములు ఆచరణలోనున్నవి. దీనినిగుర్తించి విద్యావంతులైనవారుగూడ ఆలోచించుటలేదు. ఇట్టి అనర్థకరమైన ఆచారములకు సంఘమునందలి కట్టుబాట్లనుబట్టి మనలోచేయుటకు జంకుచున్నారు. ఆంధ్రాయనుగా తప్పనిసరియని చేయుచునే యున్నారు, శాస్త్రవిహితమైనవా కావా యను విషయము నాలోచించుటయే లేదు. వీనివలన శుభాశుభకార్యములందు అమిత వ్యయమునకు బాల్పడి ఋణబద్ధులై కష్టనష్టముల ననుభవించుచున్నారు వీనినిగురించి ఉపన్యసింపవలసిన అవసరము గలదు. నీతి నాగరకతకు దూరమైన ఆచారములు అనాదిగా వచ్చుచుండిన కారణమువలన ఆచరణయోగ్యములుకాజాలవు. పరిపక్వములు, బాల్యవివాహములు, వివాహకార్యములందు దనవసరమైన ఆడంబరవ్యయము, మతమునపేరిహింస, బలి, వింగులలోన, ప్రేత సంస్కారసమయములందును మత్తుపదార్థములను సేవించుట, నిర్బంధనైరగ్యము వివాహములలో జేగాడింపు మొదలగు అశాస్త్రీయమైన కలాపములు నిర్మూలించ దగినవని నాయభిప్రాయము. అతిబాల్య వివాహములఫలితమే బాల వితంతువుల సంఖ్యాభివృద్ధియని చెప్పవచ్చును. ఇట్టివితంతువుల నిర్బంధవైధవ్యమే సమాజముయొక్క పతితావస్థకు కారణము. కనుక ఈ రెండింటిని గురించి మనమాలోచించ వలసియున్నది. మనలోనొన్ని చోట్లచీర, రవికపద్ధతిగలదు. కానినిశాస్త్రీయముగ పునర్వివాహమునోనర్పప్రోత్సహించ వలెను. అట్టివంపతులకు వారి సంతానమునకు సంఘమువందు గౌరవమైనస్థానమునొసగ వలెను. వితంతువులు నిర్బంధవైధవ్యదశలో చేయుదురాచారములను చూచిసహించుటకంటె శాస్త్రీయ పునర్వివాహ పద్ధతినేల ప్రవేశపెట్టరాదు? హైద్రాబాదులోను జిల్లాలోనున్న అత్యధిక సంఖ్యాకుల వితంతువులయెడ దయదలచివారివలన సమాజమునకు గలుగు తలవంపులు అపకీర్తి ఒక్కసారి మనమున్మూలనరుగ తెచ్చుకొనినచో మనము మాకర్తవ్యమును నిర్ణయించు కొనకమానము మనలక్ష్యమున కీవిషయము సత్వరముగా రానిచో దినదినము మనసంఖ్యతగ్గిపోయి పతితులమగుదుము.

ఇట్టిమహాసభయందు మనలోనున్న మరియొక దురాచారమునుగురించి పడుపుటకు నాకుసిగ్గగుచున్నది. కాని ఈవిషయము రహస్యముగానుంచదగినదికాదు- కర్తవ్యాంశములను నిర్ణయించుటకే మనమిచ్చట సమావేశమైనారము గనుక జంకుటపాడిగాదు- త్రాగడుపిశాచము మనసంఘము వారిని పీల్చిపిప్పిచేయుచున్నది. సంపాదించిన దంతయు ఆబ్బాటికర్పించుటతోనే సరిపోవుచున్నది. కుటుంబపోషణ పిల్లలశిక్షాభివృద్ధిని గురించు ఆలోచింపబడుటలేదు. ఇంతేకాదు ఈయలవాటుకలవారు బహిర్గతముగా తమజిహ్వరుచికై అంతులేనిదాహమును తీర్చుకొనుటకై నిర్భయముగా నిస్సంశయముగా తమపిల్లలయెదుటనే ఇట్టిఅకార్యమును జేయుచుందురు. ఇట్టిగుర భ్యాసమునకలవాటుపడినపెద్దవారు దీనిని వదలివేయుజాలనిచో రహస్యముగా జరుపుకొన వలెనే కాని చిన్నప్రాయమువారియెదుట త్రాగుటమానవలెను- సంఘములోనుండు నవయువకులు దీనిని నిర్మూలించుటకు సర్వవిధముల కృషిసలుపవలెను. నగరమునందు మనకులమువారిలో కొన్ని కుటుంబములందీయలవాటు బొత్తిగాలేదు- తమ కుటుంబ క్షేమమువరకేగాక కులసోదరులందరిని గూడ, ఈవ్యసనమునుండి తప్పించుటకు- ప్రయత్నములు జరుపవలెను. అంత్యసంస్కారసమయమున ఈదురాచారమును మొట్టమొదలు మాన్పించి ఇతరులకు మార్గదర్శకులైన శ్రీయుత కీసరిసత్తయ్యగారు ప్రశంసార్హులు.

ఆరోగ్యము

మనముందు గృహములు అందుముఖ్యముగా నగరములో మనవారిబస్తీలు అనారోగ్యప్రదములైయున్నవి. చాలినంతగాలి వెలుతురులేకపోవుటయేగాక గృహపారిశుద్ధ్యమునగూడ శ్రద్ధచాలినంత జూపబడుటలేదు. ఏతత్కారణమున నానావిధములైన రోగములబాల్పడి వ్యయప్రయాసములకులోనై అమూల్యమయిన ప్రాణములను గోల్పోవుట సంభవించుచున్నది. ఆరోగ్యమే మహాభాగ్యము. ఆరోగ్యము లేనిచో మనము కుటుంబ మనకేగాక సంఘమునకు ప్రపంచమునకు ఎందుకుబనికిరాని వార మగుదుము.

మనఉద్యమము

హైద్రాబాదులో నొకదేవాలయము బాగుచేయుటకు నిమిత్తము పైసాఫండుపేర పదివేల రూపాయలు జమచేయబడినవి. ఇటీవలచక్కా రాజన్నగారు ఇట్టికార్యమునకే 1500 రూపాయలువిరాళము నొసగియున్నారు. ఇది మనవారి కార్యోత్సాహమునకు దీటు కు నిదర్శనములు

గొల్లఖిడ్కీలో నొక బాలికలపాఠశాలను స్థాపించి ద్రవ్యసహాయము చేసి మంచి అభివృద్ధికి తెచ్చిన మా మిత్రులు గుమ్మళ్ల నారాయణస్వామి గారి సేవనిస్మరించదగినది. ఇట్లేపట్లబస్తీలో గొల్లఖిడ్కీలో బాలురపాఠశాలలు శ్రీపతిరంగయ్యగారి యాజమాన్యమున జరుగబడుచున్నది. ఈసామియా జబారులో మరియొక పాఠశాలకొరకు ఆహ్వానసంఘకార్యదర్శులకు బొజ్జం నరసింహులుగారు కృషిసలుపుచున్నారు. మనకులస్థులు గొల్లఖిడ్కీలో గ్రంథాలయమును గూడ నడుపుచున్నారు. శ్రీయుత పెద్ది నరసయ్యగారు స్వకుల విద్యార్థులకు సహాయమొనర్చుట కేర్పాటుచేసి వారి విద్యాభివృద్ధిని ప్రోత్సహించుచున్నారని తెలియుచున్నది. 100 పెండ్లిండ్లును చేయించి బీదవారికి దోడ్పడినట్టి కీ॥శే॥ బాదె రామన్నగారు మనకులము కలంకారప్రాయులుగదా! ఇవ్విధమున మనకులస్థులను వారెందరో ప్రజాహిత కార్యశీలురులై ప్రకాశించుచున్నారు. అందరిని పేర్కొనుట సాధ్యముకాదు. గ్రంథవిస్తరభీతిచేత గూడ విడలివేయ వలసివచ్చుచున్నది.

రెడ్డి బాలబాలికలకొరకు ప్రత్యేకముగా వేర్వేరు వసతి గృహములను నెలకొల్పి విద్యాసౌకర్యములను గల్పించిన రాజాబహదూరు వేంకటరామారెడ్డిగారికేవ మనకాదర్శప్రాయముగా నుండదగినది. మనకులస్థులకు వారితోరకు ప్రత్యేకముగా మనమిట్టి వసతిగృహమును నగరమునందు నెలకొల్పినచో వానిఫలితమును మనము నెడ్డిహాస్టలు అంతగాక బోయినను ఇంచుమించుగాబోల్చుకొన వచ్చును. మనవారికార్యమునకు బూనుకొనినచో సులభముగా నిర్వహించగలరు. విద్యావిధానముతో సాటిలేదియును గాదు. మనలో కార్మికులుగలరు. వర్తకవ్యాపారము చేయువారిసంఖ్య విశేషము. వ్యవసాయమేవృత్తిగాగల వారధిక సంఖ్యాకులు. ప్రభుత్వోద్యోగములలోగూడ మనవారు లేక పోలేదు. కానివిద్యాభివృద్ధి చాలినంతలేక పోవుటచేత ఉన్నతోద్యోగములకై పోటీచేయువారు లేరు. మనకులమువారికి నమ్మకముగా పనిచేయువారన్న కీర్తిగలదు. ప్రభుత్వమువారి ధనాగారములు మనవారిస్వాధీనమై యున్నవి. కోశాధిపతి పదవులయందు మనవారే ఎక్కువగా నున్నారు. స్వామిభక్తి పరాయణత్వము నందు మనవారు ప్రసిద్ధికెక్కియున్నారు.

విద్యాభివృద్ధి సౌకర్యము లున్నచో ఏవృత్తిలోప్రవేశించిను ఏకార్యమునకు బూనుకొనినను మనవారే పైమెట్టున నుండగలరు. కనుక ఈవిషయమై సమాలోచించి మనకర్తవ్యమును మనము నిర్ణయించుకొనవలెను

మూడువందల సంవత్సరములక్రింద ఈప్రాంతమునుండి బొంబాయి రాజధానికి వలసపోయిన మనమున్నూరు కాపువారి కుటుంబము లెన్నియో గలవు. వారిగృహనామముల వలననే వారు మనకు బహుళోటిలోని వారని తేటపడగలదు. నీలంవారు, ఆకులవారు, లక్కావారు, జక్కులవారు అను ఇండ్లపేరుగలవారు ఇక్కడ అక్కడను న్నారు. వారివేషభాషలు బొత్తిగా మారిపోయినను ఇండ్లలో ఇప్పటికిని తులుబీ తెలంగీనేవారు మాట్లాడుచున్నారు. వారు తెలుగువారన్నమాట మరువలేదు. వారు విద్యావంతులై, ధనవంతులై ప్రభుత్వమువారి యాదరణమబడసి ఉన్నతదశ నందున్నారు. అయినను మనలో పుట్టికిని సంబంధ బాంధవ్యములు గలిగియుండ వలెననియే ఆశించుచున్నారు. వారిప్రాభిమానమునకు మన ముకృతజ్ఞులమై యుండవలెను. మనము వారిని గురించి ఒక్కవారియైనను తలపెట్టకున్నను వారు మనలను మరవకుండ నుండుటయే వారియందుగల విశేషమును జాటుచున్నది. వారు ఇప్పటికిని మున్నూరు వారనియే వ్యవహరింపబడు చున్నారు.

మనము మున్నూరు కాపులను విషయమును మొదలు ఆలోచించవలెను. అటుతరువాత ఆంధ్రులమన్న మాటగూడ మరువదగదు. మనము ఆంధ్రులము మనది ఆంధ్రజాతి, మనభాష ఆంధ్రభాష రాష్ట్రమునందు జరుగుచున్న ఆంధ్రోద్యమము సమష్టిగా అందరివృద్ధికొరకై యున్నది. మనకులస్థులలోనొక్కరే హైకోర్టుజడ్జీలగు శ్రీయుత మిట్టా లక్ష్మీనరసయ్యగారు ఆంధ్రజనస్థానము సంఘమునందు సభ్యులుగానుండి ఆంధ్రులసేవ యొనర్చుచుండుట మనకెంతయో గౌరవప్రదమైనది. అన్నికులములవారి యభివృద్ధియే ఆంధ్రోద్యమముయొక్క ఆశయము- ప్రత్యేకముగను, సమష్టిగను మనము కృషిసలుప వలసియున్నది.

వడగాళ్ళవలన మరణము

వారములో 70 మంది

లక్నో, జూన్ 6:—

లక్నోనగరమున నిన్న 11 మంది వడగాళ్ళవలన చనిపోయిరి. లక్నోయక్స్‌ప్రెసులో ప్రయాణము చేయుచున్న ప్రయాణీకు లిద్దరు వడదెబ్బతగిలి చర్బాగ్ స్టేషనులో దిగిరి. వైద్యసహాయముచేయుకపూర్వమే వీరు మరణించిరి. సిటిస్టేషన్‌లో దిగినప్రయాణికులు ఐదుగురు సోడా త్రాగినవెంటనే స్పృహతప్పి పడిపోయిరి. వీరిలోముగ్గురు వెంటనే మరణించిరి. తక్కిన ఇద్దరు ఆసుపత్రిలో మరణించిరి. మేజరు బ్యాంక్సుతోడ్డుపై నడచుచున్న బాటసారులు వడదెబ్బతగిలినందున చౌలాహిజగ్గర మరణించిరి. మంకీబ్రిడ్జిదాటుచు ఒకడు చనిపోయెను. అర్జున గంజిలో వేరొకడు మృతినొందెను. లక్నోచుట్టుప్రక్కల గ్రామములలో ఈ వారము 100 మందికి వడదెబ్బతగిలినది. వీరిలో 70 మంది మరణించిరి. (అ. ప్రె.)

పీఠాధిపతిసొత్తు అపహరింపబడుట

బొంబాయి సి. ఐ. డి. పోలీసువారికి

హెచ్చరిక

బొంబాయి, జూన్ 6:—

కొలది దినములక్రితము కాశీలోనున్న శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య స్వాములవారికి చెందిన 15 విగ్రహములు అపహరింపబడినవి వీటివిలువ కొన్నివేలుండును. దొంగలను పట్టుకొనవలసినదని బొంబాయి సి. ఐ. డి. పోలీసువారికి హెచ్చరిక గావించిరి. (అ. ప్రె. ప్రెస్)

రజతోత్సవ నిధివసూలు

సైనిటాల్, జూన్ 6:—

మే 28 తేదివరకు రజతోత్సవనిధికి రు 10,40,402 వసూలైనదిం. (అ. ప్రె.)

మాతృభూమి కేరళభాషా దినపత్రిక

పోస్టు బాక్సు 55 కాలికట్టు, మలబారు

ఈ పత్రిక కేరళ భాషలో దిన పత్రికగాను సచిత్ర వారపత్రికగాను కాలికట్టునుండి వెల్వడుచున్నది. 1935 వ సచిత్ర వార్షిక సంచిక నిటుడు ప్రకటించిరి. ఇది పెద్ద సైజులో 200 పేజీలు కలిగియున్నది. దీనిలో ఆరు త్రివర్ణచిత్రములను మరి పెక్కు యితర చిత్రములను గూడ కలవు చాల వ్యాసములను కథలును గూడ కలవు. దీనివల ఒక రూపాయి. ఇది గ్లేజు కాగితముల మీద చక్కగా ముద్రింపబడెను. తిరువాన్కూరు రిటైర్డు జడ్జి చంగనచెరి పరమేశ్వరం పిళ్ళ, దక్షిణాస్త్రికాలో శాస్త్రి కాలేజిలో ఒక ఆఫీసరుగా నుండిన పి. కె. కోరు, కే. పి. కేశవ మీనను, ఎస్. ఏ. రామవర్మగార్లు మున్నగు పలువురు వ్రాసినవ్యాసములు దీనిలో నున్నవి. కేరళమున ప్రజారంజకుడగు కవిపల్లత్తూరు నారాయణమీనను గారు మున్నగువారు వ్రాసినపాటయు చాల ఆకర్షణీయములైన కథలనుగూడ దీనిలో నున్నవి.

బాబు రాజేంద్రప్రసాదు, ఖాను అబ్దులు గఫూరుఖాను, ఎం. నారాయణమీనను, స్వర్గీయ సర్ శంకరనాయరుగార్లు మున్నగు చాలమంది ప్రముఖులపటములు దీనిలో నున్నవి. సంచిక వెల ఒకరూపాయి.

గుంటూరు వైశ్యయువతి విద్యాలయము

గుంటూరు, జూన్ 4:—

వేసంకెలవు అనంతరము ది 4-6-35 తేదీన తెరువబడినది. గాన మావిద్యాలయములోను, హాస్టలులోను, చేర్చదలచిన బాలికలను చేర్చుటకు తెరచిన వారంరోజులలోగా అప్లికేషనులు విద్యాలయ మేనేజరుగారికి పంపించుకొనవలయును.

కాళింగి శేషమాంబ

మద్రాసు స్టీమరు వార్తలు

7—6—1935

పోర్టులో నున్న స్టీమరులు

స్టీమరుపేరు	వెళ్లనున్న స్థలము	బయలుదేరు తేది
		జూన్
సిమ్లా	(మార్సెల్సు, ఆంట్వెర్పు, రాట్టర్‌డాం, హాంబర్గు)	—
నాగపూర్	(లండన్, రాటర్‌డాం, డన్‌డీ, ఆంట్వెర్పు)	—
ఓల్పి	(ట్యూటు అండు వేసైస్ కలకత్తా ద్వారా)	—

పోర్టుకు రానున్న స్టీమరులు

స్టీమరుపేరు	వెళ్లనున్న స్థలము	రానున్న తేది
		జూన్
ట్రాటన్‌ఫెల్సు	(కలకత్తా)	7
నూర్జెహాన్	(కొచ్చిన్, బొంబాయి)	8
జెనరల్ మెట్‌జింజల్	(సింగపూరు, సైగాన్, హైఫాంగు)	11
మాన్‌మాన్ ఫుర్లేన్	(లండన్, డన్‌కర్క్)	11
ఫర్ చిన్‌హారు	(మోజి, కోబ్, ఒసాకా, యోకహామా నాగోయా)	18
క్లాన్ మేక్‌ఫేడెన్	(కలకత్తా, చిటగాంగు)	14
సుమత్రో	(కలకత్తా)	14
రాజాలా	(పినాంగు, సింగపూరు)	15
మార్డ్డపూర్	(కలకత్తా)	15
కథియవార్	(రంగూన్, కలకత్తా, సౌత్ ఆఫ్రికన్‌పోర్టు)	15
మిర్టిల్ బాంకు	(కలకత్తా)	11
మోడసా	(మార్సెల్సు, లండన్, ఆంట్వెర్పు, హాంబర్గు)	18
కంసీన్	(మార్సెల్సు)	18
న్యూ ఆర్లియన్సు	(కాకినాడ, కలకత్తా)	21
మహారాజా	(పోర్టుబ్లెయర్)	21
మగోబ్రా	(కలకత్తా)	28
హూగ్‌కర్క్	(కలకత్తా)	28
క్లాన్‌మాసీల్వర్తు	(కలకత్తా, చిటగాంగు)	28
మార్కొమోర్	(కలకత్తా)	30
		జూలై
జట్లండు	(మార్సెల్సు, లండను, ఆంట్వెర్పు, హాంబర్గు)	1
ఈస్టారి	(కలకత్తా)	

భార్యఅప్పులకు నేరములకు భర్త బాధ్యుడుకాడు

లండన్, జూన్ 5:—

భార్యలుచేయు సివిలు తప్పులకును వారు కంట్రాక్టుపు భిన్నముగ ప్రవర్తించి నందులకును భర్తలు బాధ్యులుకారని ప్రవేశపెట్టబడిన చట్టం రెండవసారి ప్రభువులసభలో ఆమోదింపబడెను. భార్య ఆస్తిపై భర్తకు హక్కు లేకుండ చేసిరి. ఇది ప్రాత ఇంగ్లీషు భర్తశాస్త్రమునకు భిన్నము. ఇంగ్లీషు శాస్త్రముప్రకారము భార్యఆస్తికంతకును భర్తహక్కుదారుడు. ఆమెపనులకు భర్తయే బాధ్యుడుగా నుండును. 48 గంటల లోపుగ జవాబుచెప్పవలసి యుండెను. (యూటరు)

సిలోనులో మన్యజ్వర మరణములు

శామన్సులో ప్రశ్న

లండన్, జూన్ 5:—

1934 నవంబరునుండి 1935 ఏప్రిలువరకు సిలోనులోమన్యజ్వర మరణములనుగూర్చి ఏమియు తెలుపబడలేదని సర్ జుస్టిన్‌పులిస్టరుగారు కామన్సు సభలో ప్రత్యుత్తరంబిరి.

మన్యజ్వరనివారణ ప్రత్యేకసాధనములనుగూర్చి ప్రశ్నింపగా 27-8-35 న ఇచ్చిన ప్రత్యుత్తరమునే మరల నూహించిరి. అప్పటినుండి ప్రత్యేక ఉద్యోగి సిలోనుకు వచ్చి మన్యజ్వరనివారణవిషయమై విచారణసల్పుచుండెనని. (యూటరు)

బెజవాడ బజారుధరలు

(ప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, జూన్ 6:—

		నుండి	వరకు
బియ్యం బస్తా 1-కి పా. 246 తూ॥ రు.			రు.
రామసాగరాలు	పాతవి	11-12-0	12-0-0
,,	క్రొత్తవి	11-0-0	11-4-0
కుసుమలు	పాతవి	10-8-0	10-12-0
,,	క్రొత్తవి	10-0-0	10-4-0
కొణామణి	పాతవి	10-8-0	10-12-0
,,	క్రొత్తవి	10-0-0	10-4-0
సులాబిఅక్కుళ్లు	పాతవి	10-0-0	10-4-0
,,	క్రొత్తవి		
తెలుపుఅక్కుళ్లు-	పాతవి		
,,	క్రొత్తవి	10-4-0	10-6-0
ఢిల్లీభోగాలు	పాతవి		
,,	క్రొత్తవి	11-0-0	11-4-0
ఆకుసన్నాలు	పాతవి		
,,	క్రొత్తవి	11-4-0	11-6-0
నెం 24 రు	పాతవి	12-6-0	12-8-0
,,	క్రొత్తవి	11-14-0	12-0-0
పప్పు బస్తా 1-కి 166 పౌనులు చొ॥			
ఆట్రగడాలు	,,		4-14-0
కుసుమలు	,,	4-11-0	4-11-6
కొణామణి	,,	4-11-0	4-11-6
అక్కుళ్లు	,,	4-11-0	4-12-0
సన్నాలు	,,	5-0-0	5-2-0
అపరాలు బస్తా 1-కి 26 కుంచముల చొ॥			
కందులు	,,	7-8-0	7-12-0
పచ్చిపెసలు	,,	8-8-0	8-12-0
నల్లపెసలు	,,	9-10-0	9-12-0
శనగలు	,,	8-9-0	8-12-0
మినుములు	,,	9-6-0	9-8-0
జనుములు	,,	15-8-0	16-0-0
ఉలవలు	,,	9-8-0	10-4-0
జొన్నలు	,,	7-0-0	7-4-0
నువ్వులు	,,		15-0-0
దేశవాలిమిర్చి	మణుపు 1 కి	2-8-0

ఆర్థిక, వ్యాపార విషయములు

నోటీసు

విట్సన్ సెలవులు

శనివారము జూను 8 వ తేదీని విదేశపు మారకపు కార్యాలయములు తప్ప ఇంగ్లీషు మార్కెటులన్నియును మూయబడును. జూను 10 వ తేదీ సోమవారమునాడు ఇంగ్లీషు మార్కెటులన్నియును మూయబడును. ఇతర విదేశపు మార్కెటులన్నియును యథాప్రకారముగ విట్సన్ సెలవులలో తెరవబడి యుండబడును. (రూటరు)

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 7:—

పవరను 1-కి (టోకుధర)	22-13-6
పవరను 1-కి (చిల్లరధర)	22-13-9
వెండి తులము 100-కి	77-8-0
వెండి (వాయిదా)	77-6-0
వెండి తులము 1-కి	0-13-0
మింటుబార్ గోల్డు తులము 1-కి	34-15-0
,, (వాయిదా)	35-2-0
నూపా గోల్డు	34-9-0

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జూన్ 6 —

వెండి 100 తులములకు తయారు	77-15-0
మందటి వాయిదా (డ్యూటితో) మే	78-3-0
రెండవ వాయిదా ,, జూన్	78-13-0
బంగారు బంగారు తయారు తు 1-కి	35-1-9
మందటివాయిదా (డ్యూటితో) మే	35-3-9
రెండవవాయిదా	35-4-3
పవరము ఒకటికి	22-9-0

(రూటరు) లండను, జూన్ 6.—

	కడపటిధర	నేటిధర
వెండి బోజు	38-1/16	32-1/2
వాయిదా	38-5/16	32-3/4
బ్రిటిష్ డాలర్ బంగారు తూ. 7-1-2½		7-0-7

పేరు పెనగలు

చెన్నపురి, జూన్ 7:—

కోరమాండల్ మెషీన్ వర్క్సు ఫ్రెంచి క్రొత్త కేసుతంట	39-8-0 40-0-0
పొడా, పేరు పెనగవస్త్రం చేతితో తయారు కాబడినది రు 38-12-0	
పేరు పెనగమూసె (ఇంగ్లీషుకాండి 500 కొనుబంగలకి 1-కి) ఎక్సు పెల్లర్	స్టాకు లేదు
కచూరు	79-0-0
దానుగరకము	స్టాకు లేదు
కొరుదునగరు రకము	79-0-0
పొల్లాచిరకం	స్టాకు లేదు
వెంకాయమూసె శాచ్చిరకము కాండి 500 కొనులు గలది ఖరు 69-8-0	
తుప్పుమూసె (39½ కొనులు తూకము గల డబ్బా) తరంగల్ రకము	7-10-0
,, ఏలూరు ,,	స్టాకు లేదు
,, జానియంపాడి	6-12-0
,, ఈరోడు	రు. 6-12-0
అమదవము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లర్ ఫర్ ఇంగ్లీషుకాండి 500 కొనులకు గలది	76-0-0
సీం అమదపుగింజలు 164 పౌ॥ బి॥ 13 11-0-0	

(రూటరు) లండన్, జూన్ 6:—

కోరమాండల్ తీరపు	కడపటిధర	నేటిధర
పరు పనగ టన్ను 1-కి		
,, జూన్	15-2-6	15-1-3
	విక్రేతలు	చెల్లించినవి
,, జూలై	15-3-9	15-2-6
	విక్రేతలు	చెల్లించినవి

చక్కెరధరలు

చెన్నపురి, జూన్ 7 —

జావాపటి (3 పాండ్రడ్ పైట్లబస్తా 1-కి)

కృష్ణా కృష్ణపట్టణ పంచదార	26-2-9 26-8-9

(రూటరు) లండను, జూన్ 6 —

	కడపటిధర	నేటిధర
పాండ్రడ్ కియూబ్ టన్ను		
జావా చక్కెర, మంచి తెలుపు, డచ్ స్టాండర్డు ఇ॥ కి॥ రు॥ ఖరీదు		
చెప్పుదలు.		
జూన్-జూలై	6/8¼	6/8¼
బొంబాయి చెప్పుదల జూన్-జూలై	6/5¼ +	6/5¼ +
కరాచీ చెప్పుదల జూన్-జూలై	6/5¼ +	6/5¼ +

నామకము + విక్రేతలు

విశేష ధరలు

(రూటరు ప్రత్యేకసర్వీసు)

లండను స్టాకుమారకము

లండన్, జూన్ 6:—

	కడపటిధర	నేటిధర
జూపాయిపత్రములు 3½%	జూ 70/-	70/-
బాడ్ పోల్డు 2½%	జూ 86½	86½
కన్సల్డు లోను 2½%	జూ 107⅞	107⅞
యుద్ధపత్రములు 3½%	జూ 105⅞	105¾
కండింగు లోను 4%	జూ 117⅞	117⅞
ఫుట్ రేపత్రములు 4%	జూ 115¼	115⅛
అర్జెంటైనా బ్యాంకు ఇం. ఎ. అండ్ సి. 4½		14¾
సుడ్ఫరన్ బ్యాండు	జూ 5-5/8	6-5/8
జపాన్ హాంగ్ కాంగ్ బ్యాంకు	జూ 124¾	124¾
కేపనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	జూ 48¼	48¼

లండను మారకము

లండను, జూన్ 6.—

తంతివార్త	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.95-1/8	4.95-3/8
లండను-బ్యూనసుకు	75.19	75.26
లండను-బెర్లినుకు	12.21	12.24
లండను-మాడ్రిడ్‌కు	36.28	36.32
లండను-మాంట్రియల్‌కు	4.94 7/8	4.95 1/8
లండను-అమ్స్టర్‌డమ్‌కు	7.82 5/8	7.82 3/4
లండను-బ్రుస్సెల్సుకు	29.14	29.17 1/8
లండను-మిలానుకు	60.18	59.96
లండను-బరకుకు	15.19 1/2	15.20
లండను-బొంబాయికు	1/6-1/8	1/6-1/8
లండను-హాంగాయ్‌కు (కొ)	1/8 ½	1/7-7/16
లండను-హాంగాయ్‌కు (అ)	1/8 1/8 ½	1/7-15/16

½ నామకము

ఇండియా దూది

లివర్‌పూల్, జూన్ 6:—

	నిన్నటిధర	నేటిధర
బ్రోచ్ శ్రేష్ఠము (సుందరము)	5.64	5.63
,, అతిశ్రేష్ఠము ,,	5.79	5.78
,, మేలు రకము ,,	5.94	5.93
ఉప్రా శ్రేష్ఠము (నెం. 1 మిడ్లింగ్)	5.77	5.76
,, అతి శ్రేష్ఠము	5.92	5.91
,, మేలు రకము	6.07	6.06
బెంగాలు శ్రేష్ఠము	3.87	3.86
,, అతి శ్రేష్ఠము	3.97	3.96
,, మేలు రకము	4.07	4.06
సింధు అతి శ్రేష్ఠము	3.97	3.96
,, మేలు	4.07	4.06
,, అతి మేలు	4.17	4.16

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, జూన్ 6:—

		నిన్నటిధర	నేడు
జూన్	1935	6.35	6.32
జూలై	,,	6.27	6.24
ఆగస్టు	,,	6.16	6.13
సెప్టెంబరు	,,	6.07	6.04
అక్టోబరు	,,	5.99	5.96
నవంబరు	,,	5.95	5.92
డిసెంబరు	,,	5.95	5.92
జనవరి	1936	5.95	5.92
ఫిబ్రవరి	,,	5.95	5.92
మార్చి	,,	5.96	5.93
ఏప్రిల్	,,	5.95	5.92
మే	,,	5.95	5.92
జూన్	,,	5.94	5.91
జూలై	,,	5.93	5.90
అక్టోబరు	,,	5.83	5.81
డిసెంబరు	,,	5.81	5.79
మధ్యరకము హాజరు		6.79	6.77

పొగాకు దూది

లివర్‌పూల్, జూన్ 6:—

సాకల్లారిడిస్		నిన్నటిధర	నేటిధర
జూలై	1935	7.79	7.80
అక్టోబరు	,,	7.79	7.80
నవంబరు	,,	7.79	7.80
జనవరి	1936	7.79	7.79
మార్చి	,,	7.78	7.79
మే	,,	7.78	7.79
జూన్	,,	7.78	7.79
ఎఫ్. జి. ఎఫ్. హాజరు		7.99	8.01
ఎగుమతిరకం పరకు			
జూలై	1935	7.10	7.09
అక్టోబరు	,,	6.82	6.83
నవంబరు	,,	6.82	6.83
జనవరి	1936	6.80	6.81
మార్చి	,,	6.79	6.80
మే	,,	6.79	6.80
జూన్	,,	6.79	6.80
ఇతరవివరములు		7.28	7.2[illegible]

మార్కెటు నిలకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 6 —

		కడపటిధర	నేటిధర
జూలై	1935	11.44	11.55
అక్టోబరు		11.16	11.25
డిసెంబరు		11.19	11.28
మధ్యరకమహాజరు		11.80	11.90

అవిసినూనె

లండన్, జూన్ 6 —

	కడపటిధర	నేటిధర
పోట్టు తీసినది బలడన్-సాండ్రడ్ పైటు		
,, జూన్	21/6	21/6
	విక్రేతలు	చెల్లిం-విక్రేత
,, జూలై-ఆగస్టు	21/7½	21/6
	విక్రేతలు	చెల్లిం-విక్రేత

మార్కెటు నిలకడగ నున్నది.

లండను ధాన్యాదులు

(రూటరు) లండను, జూన్ 6 —

తేదీ, టోకియో	కడపటిధర	నేటిధర
టన్ను జూన్-జూలై	జూ 13-5-0	13-3-9
	నామకము	విక్రేతలు
లండను ఫుట్రేరకం	12-5-0	12-5-0
	విక్రేతలు	విక్రేతలు

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జూన్ 6 —

ఋణములమీద ఇండియా ఇంపీరియలు బ్యాంకు వడ్డీరేటు మారకుండా యుండెను. ప్రత్తి పండి, సెక్యూరిటీల మార్కెటు తక్కువధరలకు బొంబాయి స్టాకు ఎక్సుచేంజి సంచలనము లేకుండ యేకారణము గిరాకి తగ్గుచే ధరలు తగ్గెను. బర్మాలు మాత్రము నిలకడ ధరలు కలిగియుండెను. 3½% సామాన్యముగ ప్రారంభించి తరువాత కొంత ధర హెచ్చెను.

మారకము

తంతివార్త	ఫ్రా 1-6-1/8
తంతివార్త (తపూరు)	ఫ్రా 1-6-3/32
డిమాండు బ్యాంకి బిల్లు	ఫ్రా 1-6-1/16
మూడు నెలలదర్శనము వాయిదా	ఫ్రా 1-6-3/32
మూడు నెలల దర్శనము (అమ్మ)	ఫ్రా 1-6-3/16
న్యూయార్కు టి. టి.	268

ఎక్సుజి కక్షము హాజరు వడ్డీ 2¾%

గవర్నమెంటు సెక్యూరిటీలు

3% ఋణము 1941	101-1-0
3½% పేపర్	94-9-6
3½% ఋణము 1947/60	102-9-0
4% ఋణము 1943	107-0-0
4% ఋణము 1960/70	107-0-0
4½% ఋణము 1955/60	113-4-0
5% ఋణము 1935	103-9-0
5% ఋణము 1939/44	108-11-0
5% ఋణము 1940/43	109-13-0
5½% ఋణము 1938/40	108-7-0
5% ఋణము 1945/55	117-11-0
6½% బొంబాయి అభివృద్ధి ఋణము 1935	101-9-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అహ్మదీ	801-4-0
బొంబాయి కలంకారి	850-0-0
సెంట్రల్ ఇండియా	803-12-0
చందవర్	271-14-0
క్రాలా	140-0-0
గోకాక్	194-10-0
ఇండియన్ బ్లీచింగ్	130-0-0
ఇందోర్ మాల్వా	77-8-0
కోహినూర్	216-14-0
లక్ష్మి	680-0-0
మోరార్జీ	870-0-0
మైసూరు	110-0-0
ఫోనిక్స్	317-8-0
సోలాపూరు	2800-0-0
సింప్లిక్స్	81-0-0
స్వదేశీ	198-6-0
విష్ణు	1400-0-0

మిశ్రమములు

అలీ కాక్	170-0-0
బెలాపూర్ షుగర్	316-14-0
బొంబాయి, బర్మా ట్రేడింగు	357-8-0
,, క్రొత్తది	115-10-0
బొంబాయి స్టీం	605-0-0
బొంబాయి టెలిఫోన్	114-8-0
బొంబాయి ట్రామ్	137-4-0
ఇండియన్ లీడిలెరా (డి)	508-12-0
,, (అర్డినరీ)	495-0-0
స్కిండియా	12-1-0
న్యూ ఇండియా	43-14-0
అంధ్రవల్లి	1700-0-0
టాటా స్టీల్ మిల్సు (డిఫర్డు)	717-8-0
టాటా (అర్డినరీ)	148-12-0
టాటా కన్జ్యూమర్స్	84-12-0
టాటా హైడ్రో	179-10-0
టాటా పవర్	1626-0-0

సిమెంటు

బాండి సిమెంటు	40-0-0
ఇండియా సిమెంటు	450-0-0
కాల్సి (డిఫర్డు)	1415-0-0
కాల్సి (అర్డినరీ)	421-4-0
వంజారు ,,	29-4-0
పోర్టుబాండు	522-8-0
టాటాస్టీల్ 6% 1 వ ఋణము	173-12-0
తీజా 4½% 2 వ ఋణము	172-12-0

బ్యాంకుల వాటాలు

సెంట్రల్ బ్యాంకి	37-14-0
,, కొంతవరకు చెల్లించినది	1665-0-0
ఇంపీరియల్ బ్యాంకి (పూర్తిగా చెల్లించినది)	895-0-0
ఇండియా రిజర్వు బ్యాంకి	120-0-0
అడ్డీక్	11-0-0
బొంబాయి సబర్బన్	172-8-0

బొంబాయి ప్రత్తిగింజలు	బేరంచేసు	బేరంతీసు
తూకపుపల్లవి జూన్	6-7-6	6-6-0
	విక్రేతలు	విక్రేతలు
,, జూలైకు		
,, జూన్	5-17-6	5-15-0
	నామకము	నామకము

కాట్టి కరాచీ, లండను 29/6 మే నిర్ణయము నామకము లేదు

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడు ప్రెస్)

కలకత్తా, జూన్ 6:—

జనపనారల ధర నిలకడతోనుండి కొద్ది వ్యాపారము జరిగెను. మార్చుతేని ధరలతో బోర్డులు అమ్మకము జరిగెను. తేయాకుకు గిరాకి లేకుండెను మిశ్రమములలో నూతన లక్షణమేమియు లేకుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు సామాన్యముగ నుండెను. ముగింపు ధరలీక్రింది విధముగ నుండెను.

గవర్నమెంటు పత్రములు

3% గవర్నమెంటు ఋణము 1941	101-8-0
3½% ప్రభుత్వపత్రము పేపరు	94-11-0
3½% ఋణము 1947-50	102-9-0
4% ఋణము 1960-70	107-11-0
5% ఋణము 1945-55	117-6-0
5% ఋణములు 1939-44	108-10-0
5½% ఋణము 1938-40	108-6-0

బ్యాంకులు

సెంట్రల్	38-1-0
ఇంపీరియల్ (పూర్తిగా చెల్లించినది)	1578-8-0
రిజర్వు	120-0-0

రైల్వే వాటాలు

హోషియార్పూర్ డోబ్ బ్రాంచి	42-8-0

దూది వాటాలు

మండల్పూర్	6-8-0

బొగ్గుగనుల వాటాలు

రేవా కోల్ ఫీల్డ్సు	16-8-0
కాల్పేర్	1-1-0

నారమరల వాటాలు

అదంజీ	16-12-0
ఆంగ్లో ఇండియా	487-0-0
డిటో (ప్రి)	148-8-0
అక్లండు ,, (ప్రి)	287-8-0
బాల్లీ	219-8-0
బైర్గ్	1-13-0
ఫోర్టు గ్లోస్టర్	568-0-0
ఫోర్టు విలియం	324-0-0
మోహన్	54-8-0
కమర్హట్టి	563-0-0
నేషనల్	28-12-0
న్యూ సెంట్రల్	362-8-0
ఓరియంటు	201-8-0

మిశ్రమములు

బర్మా కార్పొరేషన్	6-12-0
బెంగాల్ టెలిఫోను అ	19-8-0
బెనారస్ యెలక్ట్రిక్	14-12-0
మీర్జాపూర్ ఎలక్ట్రిక్	6-0-0
బ్రిటిషు ఇండియా కార్పొరేషన్ (అ)	3-9-0
టిటఘర్ పేపర్	22-0-0
,, ,, (డి)	9-9-0

చక్కెర వాటాలు

బులాండు	11-14-0
కార్యా అండు కో	20-4-0

రేళ్ళ రాకపోకలు

(1935 ఏప్రిలు 1 వ తేది నుండి)

మద్రాసు సెంట్రలుస్టేషనునందు

అండ్ల పేరు	బయలు దేరుతేళ	వచ్చు తేళ
కలకత్తా మెయిలు రా	8 30	ఉ. 7 54
బాల్టేరు పాసెంజరు	—	ఉ. 10 20
బాల్టేరుఫోర్టుపాసెంజరు రా.	7 30	—
బాల్టేరు పాసెంజరు ఉ.	9 5	సా. 4 0
బొంబాయిమెయిలు రా.	8 40	ఉ. 8 50
బొంబాయి ఎక్స్‌ప్రెస్ ఉ.	8 30	సా. 5 0
బాలమూరు పాసెంజరు ఉ.	9 20	సా. 4 45
మంబాళ్యం లోకల్ ఉ.	8 15	సా. 1 40
రేణిగు పాసెంజరు	—	రా. 8 35
మెయిలూరు మెయిలు రా	9 30	ఉ. 6 18
మెయిలూరు ఎక్స్‌ప్రెస్ ఉ	1 0	ఉ. 2 10
మెయిలూరు పాసెంజరు రా	9 40	ఉ. 5 50
మెయిలూరు పాసెంజరు ఉ.	6 15	సా. 7 40
పోలాచ్చి పాసెంజరు ఉ.	12 45	సా. 3 6
సింగపూర్ ఎక్స్‌ప్రెస్ రా.	8 5	ఉ. 7 17
నీలగిరి ఎక్స్‌ప్రెస్ రా.	9 15	ఉ. 6 35
బ్రాండ్రుటంపేట ఎక్స్‌ప్రెస్ ఉ.	8 55	సా. 6 20
కాట్పాడి పాసెంజరు సా.	5 30	ఉ. 9 40 *
తిరుత్తణి పాసెంజరు సా.	6 30	—

* కాట్పాడి, రేణిగుంటనుండి

మదరాసు ఎగ్మూరు స్టేషనునందు

ఇండోసిలోను ఎక్స్‌ప్రె రా.	9 0	ఉ.	9 30
ధనుష్కోటి ఎక్స్‌ప్రెస్ ఉ.	11 5	ము	2 45
తిరుచెంద్రూరు ఎక్స్‌ప్రెస్ రా.	8 0	ఉ.	7 5
సెంట్రల్ పాసెంజరు ఉ	7 30	సా	3 30
పెరంబలూరు ఎక్స్‌ప్రె రా.	9 30	ము.	6 55
కడలూరు పాసెంజరు సా.	4 1	ము	11 25
తిరుచినాపల్లి ఎక్స్‌ప్రెస్ రా	10 20	ఉ.	5 35

చెన్నపురిధరలు

మద్రాసు, జూన్ 7:—

మారకము

బి. సి. రేటు తంతి	పె 16 1/16
బి. సి. రేటు దర్శనము	18 1/16
బ్యాంకు తంతిమారకము	18 3/32
అమ్మకము (అండనుకు)	18 3/32
బ్యాంకు దర్శనము, కొనుగోలు	18 7/32
బ్యాంకు (కొనుగోలు) 3 నెలల వాయిదా	పె. 18-1/4
,, 6 నెలల వాయిదా	పె. 18-5/16
ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము	145 ఫ్రాంకులు రు 100 కు
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము	85 మార్కులు రు 100 కు
అమెరికా సంయుక్త రాష్ట్రాల బ్యాంకుల (అమ్మకము) దర్శనము	రు 275 లు 100 డాలరుకు
అమెరికా సంయుక్త రాష్ట్రాల బ్యాంకు (కొనుగోలు) దర్శనము	రు 264 లు 100 డాలరుకు
సింగపూరు డాలర్ల బ్యాంకుల (అమ్మకము) దర్శనము	రు 157-0-0 లు 100 డాలరులకు
సింగపూరు డాలర్ల బ్యాంకుల (కొనుగోలు) దర్శనము	రు 150 లు 100 డాలరులకు
హాంకాంగ్ బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 175 లు 100 డాలరులకు
హాంగాయ్ బ్యాంకుల (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 125-0-0 లు 100 టేల్సుకు
జపాను బ్యాంకుల (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 100 యెన్ 81-0-0
జపాను బ్యాంకులు (కొనుగోలు) బిలములకు చూపుపద్ధతి మారకము	
జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 160 లకు 50 గిల్డర్
జావా బ్యాంకు (కొనుగోలు) తంతి మారకము	
స్టాకిన్ లండన్ క్రాస్ 75/28 ఫ్రాంకులు	కొనుట పౌండ్లింగులకు
లండన్ - న్యూయార్కులకు లండన్	4.94¾
	కొనుట పౌండ్లింగులకు

వడ్డీ రేటు

ఇంపీరియల్ బ్యాంకు వడ్డీరేటు	3½%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు	1½% (1-2-1934 నుండి)
బ్యాంకు ఆఫ్ ఫ్రాన్సు రేటు	6% (28-5-1935 నుండి)

గవర్నమెంటు పత్రములు

3% ఇండియా గవర్నమెంటు 1941 పత్రములు	రు 101-0-0 నుండి 101-8-0
3½% ఇండియా గవర్నమెంటు రూపాయి కాగితము	రు 94-5-0 నుండి 94-13-0
3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణములు	రు 102-4-0 నుండి 102-12-0
4% ఋణము 1943	106-11-0 నుండి 107-4-0
5% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణపత్రములు	రు 107-4-0 నుండి 107-12-0
5½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణపత్రములు	రు 113-0-0 నుండి 113-8-0
5% ఇండియా గవర్నమెంటు 1935 బాండ్లు	రు 100-4-0 నుండి 100-12-0
5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణములు	రు 108-10-0 నుండి 109-2-0
5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణములు	రు 109-12-0 నుండి 110-4-0
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు	రు 117-6-0 నుండి 117-14-0
5½% ఇండియా గవర్నమెంటు 1938-40 బాండ్లు	రు 108-6-0 నుండి 108-14-0
5½% గవర్నమెంటు ట్రెజరీ బాండ్లు 1935	రు 101-0-0 నుండి 101-8-0
3½% మైసూరు స్టేటు ఋణములు 1951-56	రు 101-8-0 నుండి 102-8-0
5% మైసూరు స్టేటు 1955-68 ఋణములు	రు 105-8-0 నుండి 106-8-0
5% మైసూరు ప్రభుత్వ 1933 ఋణము	రు 107-0-0 నుండి 108-0-0
3½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 115-0-0 నుండి 116-0-0
3½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము	119-0-0 నుండి 120-0-0

మద్రాసు మార్కెటు రిపోర్టు

(7-6-1935)

స్వదేశీ మిల్లునూలు ధరలు

60 నెం॥ నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్సు	రు. అ. పై 5-0-0
40 నెం॥ నూలు (10 పౌనులకట్ట) సుందర మిల్సు	7-2-0
,, కోయంబుత్తూరు మిల్సు	6-13-0
30 నెం॥ నూలు (5 పౌనుల కట్ట) సుందర మిల్సు	8-2-0
,, లాయల్ మిల్సు	8-0-0
20 నెం॥ నూలు (10 పౌనులకట్ట) సుందర మిల్సు	5-2-0
,, కోయంబుత్తూరు మిల్సు	5-0-0
,, లాయల్ మిల్సు	5-0-0
,, గోకాక్ మిల్సు	5-0-0

ఇత్తడి, రాగిరేకుల ధరలు

ఇత్తడిరేకులు (కొలత 1-కి)	
,, బి. పి. సి.	రు 187-0-0 188-0-0
,, జడిట్ మార్కు	రు 187-0-0 188-0-0
,, క్రూసారా	రు
రాగిరేకులు (కొలత 1-కి)	రు 162-0-0

సిమెంటు ధరలు

గిల్బర్టు ("కెయ్యిల్" బ్రాండు) సీసా 1-కి	9-0-0
,, 100 కొనుబస్తా 1-కి	2-8-0
కార్-మికార్ బ్రాండ్ పోర్టుకాస్టు సిమెంటు 112 కొనుబస్తా 1-కి	రు 2-4-0
సిమెంటు (జపాను "ఓకిబా" బ్రాండు)	8-0-0
,, పంచి 1-కి 112 కొనుబస్తా	2-8-0
నీలగిరి బ్రాండ్ కోయంబత్తూరు సిమెంటు మూట 112 కొనులు	2-8-0

పదునుచేసిన తోళ్ల ధరలు

అవుసోలు (8-8½) అస్ కలర్డ్రెస్	రు 0-7-3 టు 0-7-9
,, (తేలిక) ,,	రు 0-8-6 టు 0-9-0
,, (8-8½) పెంగుపూడు	రు 0-7-3 టు 0-8-0
,, (7-7½) ,,	రు 0-8-0 టు 0-8-6
,, (తేలిక) ,,	రు 0-9-0 టు 0-9-6
,, ఇజవాడ (7-7½)	రు 0-8-0 టు 0-8-6
,, (6¼-6½)	రు 0-8-6 టు 0-8-9
,, రాజమహేంద్రవరం (7-7½)	రు 0-8-0 టు 0-8-6
,, (6¼-6½)	రు 0-8-6 టు 0-8-9
,, (7-7½) తీజారు	0-8-0 టు 0-8-6
,, (6¼-6½)	రు 0-8-6 టు 0-8-9
గదతోలు (12 పౌ)	రు 0-6-0 టు 0-6-6
(తేలికరకం)	0-7-0 టు 0-7-0
గేదెమాడతోలు	రు 0-7-9 టు 0-8-6
ఆవుమాడతోలు	రు 0-14-0 టు 0-15-6
పేకతోలు మొదటిరకము	రు 1-7-0 టు 1-8-6
పదునుచేసిన పేకతోళ్లు మధ్య రకం	రు 1-4-6 నుండి 1-5-8 వరకు
తీజా పేకచర్మము తోళుపదునుచేసినవి	రు 0-12-0 టు 0-15-0
తీజా పొట్టా	రు 0-15-0 మొదలు 1-1-6 వరకు
ఉట్వాడ రకం పేక చర్మము	0-15-0 టు 1-1-0
బ్రైకెట్ రకం గొర్రె	1-8-0 టు 1-9-6
పదునుచేసిన గొర్రెతోళ్లు మధ్యరకం	రు 1-4-9 నుండి 1-7-0 వరకు
పదునుచేసిన గొర్రెతోళ్లు మామూలురకం తక్కువరకం	రు 1-2-0 నుండి 1-3-0 వరకు
పదునుచేసిన గొర్రెచర్మము తోళుపదునుచేసినవి	రు 0-14-6 టు 1-1-0
పదునుచేసిన గొర్రెచర్మము (నుట్వాడా)	రు 0-15-0 టు 1-0-6

శ్రీకృష్ణ నిల్సు యేజెన్సు నూలుధరలు

మదరాసు, జూన్ 7.—

నెం 12½	రు కృష్ణ	10 రతులు	రు. 4-1-0
20	,,	10 రతులు	5-1-0
30	,,	8 రతులు	3-2-6
40	,,	10 రతులు	7-0-0
50	,,	5 రతులు	4-3-0

సాగ్జనాగారిని అండమానుదీవులకు పోనీయకపోవుటకు కారణములు

ప్రభుత్వమువారితో జరిగిన ఉత్తరప్రత్యుత్తరములు ప్రకటింపబడుట

భారతశాసనసభ్యుల నెవ్వరిని అండమాన్ కారాగారముల చూడనీయరా?

సిమ్లా, జూను 1:—

నిష్కారణములకు శిక్షింపబడిన భారతీయులను ప్రభుత్వమువారు అండమానుదీవులలోని కారాగారములయం దుంచుచున్నారు. ఆకారాగారముల ఖయిదీల కష్టముల గురించి చాలమంది మొరపెట్టుచుండగా అచ్చటి పరిస్థితులను స్వయముగ జూచి వచ్చుటకు అనుమతి నొసగవలసినదని, భారతశాసన సభయందలి కాంగ్రెసుపక్ష సభ్యులలో నొకరగు మోహనలాలు సెక్సేనాగారు భారతప్రభుత్వమువారి అనుమతిని గోరియుండిరి. భారత ప్రభుత్వమువా రనుమతియొసగ నిరాకరించిరి. ఈ సంవర్తమున తనకును ప్రభుత్వమువారికిని జరిగిన ఉత్తరప్రత్యుత్తరములను సెక్సేనాగారు నేడు బహిరంగపరచిరి.

I

మార్చి మొదటివారమున, మోహనలాలు సెక్సేనాగారు, భారత ప్రభుత్వ, దేశీయాంగసభ్యునికి వ్రాసిన జాబులో ఇటులడెలిపిరి. పోర్టుబ్లెయిరునందలి కారాగారములం దుంచబడిన ఖయిదీ లనుభవించుచున్న హింసల గురించి, నేను భారతశాసన సభకు ఎన్నుకొన బడినప్పటినుండియు చాలమంది నాకు వ్రాయుచున్నారు. ఆకారాగారమునందలి పరిస్థితులను స్వయముగ పరీక్షించుటకు నాను, భారతశాసనసభయందలి అధికారేతర సభ్యులలో నెవరికైన విజటరుగ నియమించుట అవసరమని నాకుదోచుచున్నది. అధమము సంవత్సరమున కొకసారియైనను అతడు పోర్టుబ్లెయిరునకుబోయి, తనిఖీచేయునటు లేర్పాటు చేయవలయును. కాని ఈలోగా, నేనే ఒకసారి అండమానులకు వెళ్లి, అచ్చటిపరిస్థితులను చూచి రావలెననియున్నది. నేనచట పదిరోజు లుందును. అందు కవసరమగు అనుమతి నొసగవలెనని గోరుచున్నాను. ప్రభుత్వమువా రీవిషయమున నాకేమైన సదుపాయము లూనర్చెదరా ఒనర్చుచో ఎట్టిపద్ధతుపాయము లూనర్చెదరో తెలుపగోరెదను.

ఇట్లు

(సం) మోహన్‌లాలు సెక్సేనా.

II

హోంమెంబరుగారు మార్చి 29 వ తేదీన జబాబువ్రాసిరి. దానికి సెక్సేనాగారి క్రింది జబాబు నొసగిరి. "నాకువచ్చిన ఫిర్యాదులను తుదుపచేయుటకు నావద్ద నేవిధమగు సాక్ష్యము లేదు. అట్టిసాక్ష్యమును సంపాదించుట సాధ్యముగూడగాదు. ఖయిదీల బంధువులు, మిత్రులు, సాకావిషయముల దెలిపిరి. వానినిగురించి ప్రభుత్వమువారికి దెలిపి నివారింపవలెనని గోయుటకు ముందుగా, నేను స్వయముగ వెళ్లి చూచివచ్చుటు చితమని భావించితిని. విషయముల రూఢిగ దెలియకుండ, ఇపుడేప్రభుత్వమువారికి వ్రాయుట వలన నేమియు ప్రయోజనముండదు. అదినాయనభవమునుబట్టి దెలిసికొనిన విషయము. కనుక నేను పోర్టుబ్లెయిరునకు చూచివచ్చుటకు మీకేవిధమగ నాక్షేపణయు నుండదనియు నమ్మెదను. సాధ్యమైనంతత్వరలో మీరనుమతినొసగినయెడల, నేను ముందు కార్యక్రమమును నిర్ణయించుకొనుటకు అవకాశముగల్గును.

ఇట్లు విశ్వసనీయుడు

(సం) మోహన్‌లాలు సెక్సేనా.

III

క్రొత్తఢిల్లీ, ఏప్రిలు 7:—

శ్రీ మోహన్‌లాల్ సెక్సేనా (ఎం. ఎల్. ఎ.) గారికి 26 కానింగువీధి, ఢిల్లీ,

ఆర్యా,

నిన్న మీరొక జాబు వ్రాసిపంపితిరి. అండమానులకు వెళ్లుటకు అనుమతి నొసగు విషయమై, ప్రభుత్వమువారి ఉత్తరువులను ఒకటి రెండు రోజులలో ఉత్తరువుల గాంచెదరు. అపుడు తెలియజేసెదను.

ఇట్లు విశ్వసనీయుడు

(సం) హెచ్. డి. క్రెయిక్,

దేశీయాంగ సభ్యుడు.

IV

క్రొత్తఢిల్లీ, ఏప్రిలు 11:—

శ్రీ మోహన్‌లాల్ సెక్సేనాగారికి అమానుద్దౌలా పార్కు,

ఆర్యా,

మీరు మార్చి 29-వ తేదీ వ్రాసిన తుది జాబులో నుపయోగించిన వ్యవహారవిషయమున, పోర్టుబ్లెయిరునకు మిమ్మలను వెళ్లనిచ్చుటకు ప్రభుత్వమువా రనుమతింపజాలరని దెలుపుటకు చింతించుచున్నాను.

ఇట్లు విశ్వసనీయుడు

(సం) హెచ్. డి. క్రెయిక్,

దేశీయాంగ సభ్యుడు.

V

లక్నో, ఏప్రిలు 17:—

భారతప్రభుత్వ దేశీయాంగ సభ్యునకు క్రొత్తఢిల్లీ,

ఆర్యా!

మీరు 10 వ తేదీన వ్రాసిన జాబందినది. పోర్టుబ్లెయిరునకు నన్ను వెళ్లనిచ్చుటకు-అందులో ముఖ్యముగా, నేను స్వంతఖర్చుమీద వెళ్లుటకు సిద్ధముగ నున్నానని దెలిపినప్పుడుగూడ ప్రభుత్వమువా రనుమతి నొసగుట నాకు చాల ఆశ్చర్యమును కలుగజేసెను.

భారత శాసనసభలో ప్రశ్నోత్తరసమయమున మీరొసగిన సమాధానమును బట్టి, పోర్టుబ్లెయిరునందలి ఖయిదీలు నివసించు ప్రాంతమును, కారాగారమును చూచివచ్చుటకు అధికారేతర సభ్యులలో నెవరికైననుసరే, పరమానందముతో అనుమతి నొసగెదరనియు, అచ్చటి ఖయిదీలు పరిగ చూడబడుచున్నదియు లేనిదియు చూచివచ్చుటకు సరుపాయము లూపగెదరనియు భావించితిని. ప్రభుత్వమువా రిపు డీవిధముగ అనుమతిని నిరాకరించుట, చాల అపోహల కవకాశము నొసగునని పేరుగ చెప్పవలసినదే కదా.

ఏది ఎటులున్నను ప్రభుత్వమువారు నా కనుమతిని నిరాకరించుటకు గల కారణము లెవ్వియో దెలియగోరుటకు నాకధికారముగలదని నమ్మెదను. కనుక ఆకారణముల దెలుపగోరెదను.

ఇట్లు, విశ్వసనీయుడు,

(సం) మోహనలాలు సెక్సేనా.

VI

సిమ్లా, ఏప్రిలు 27:—

శ్రీ మోహనాలాల్ సెక్సేనా (ఎం.ఎల్.ఏ.) గారికి,

ఆర్యా,

మీరు 17 వ తేదీన వ్రాసిన జాబునందు, మిమ్మలిపోర్టుబ్లెయిరునకు పోనిచ్చుట కనుమతిని నిరాకరించుటకు గల కారణము దెలుపవలసినదని గోరితిరి. వానినీ క్రిందనుదాహరించు చున్నాను.

పోర్టుబ్లెయిరు నందలి ఖయిదీలను పరికించుట లేదనిచాల ఫిర్యాదులు వచ్చినవని మీరు మొదట వ్రాసిన జాబులో దెలిపియుంటిరి. వివరములను దెలుపవలసినదని గోరగా, మీరు మార్చి 29 తేదీన వ్రాసిన జాబులో, పదరు ఫిర్యాదుల స్వభావమును దెలుపుటకు వీలులేదని దెలిపితిరి. అవి యథార్థమైనవని రూఢిగ చెప్పుటకు మీవద్ద తగినంత పాక్ష్యము లేదని గూడ అంగీకరించితిరి. ఖయిదీల ఆదరణకు సంబంధించిన ఫిర్యాదులను విచారణచేయవలసిన బాధ్యత, ప్రభుత్వమువారిది. నిజమైన ఫిర్యాదులు గావింపబడినపుడు, వానిని విచారణచేయుటకు ప్రభుత్వమువా రెల్లపుడును సిద్ధముగనే యున్నారు. ఖయిదీల ఆదరణనుగురించిన ఫిర్యాదుల విచారణ చేయుటకుగాను - అందును, ఆయారోపణలు అస్పష్టముగ నున్నపుడు, ప్రతిపక్షమువారి పరోక్షమున గావింపబడినపుడు- అధికారేతర వ్యక్తుల నచటకు వెళ్లనిచ్చుట, కారాగారములలోని క్రమశిక్షణకు భంగకరము. అందువలన, ఖయిదీలలో అట్టిఫిర్యాదులనంపు అలవాటు హెచ్చిపోవును. కనుక, అట్టిపనికి, ప్రభుత్వమువా రేవ్యక్తికిని అనుమతి నొసగజాలరు.

ఇట్లు విశ్వసనీయుడు,

(సం) హెచ్. డి. క్రెయిక్,

దేశీయాంగసభ్యుడు.

VII

లక్నో, మే 6:—

భారతప్రభుత్వ దేశీయాంగసభ్యునికి, సిమ్లా

ఆర్యా,

మీరు ఏప్రిలు 27వ తేదీన వ్రాసిన జాబునకు కృతజ్ఞుడను.

అండమాను దీవులకు వెళ్లదలచుటలో నాయుద్దేశ్యమునుగురించి అపోహలు కలిగిన నటుల, మీ జాబులవల దెలియుచున్నది. ఖయిదీల ఆదరణను గురించిన ఫిర్యాదుల విచారణచేయవలసిన బాధ్యత ప్రభుత్వమువారిదే నను విషయమును నేనును అంగీకరించెదను. పోర్టుబ్లెయిరునకు వెళ్లుటలో నాయుద్దేశమదిగాదు. అచ్చటి పరిస్థితులనువ్యయముగ పరిశీలించి, ఏమైన లోపము లున్నయెడల, ప్రభుత్వమువారికి దెలిజేయు టొక్కటేనాయుద్దేశము. ఇతర కారాగారములకు పలెనే, పోర్టుబ్లెయిరునందలి కారాగారమునకును, ఖయిదీల పెట్టెల్మెంటునకును అధికారేతర ప్రేక్షకుల నియమించుట అవసరమనియు, అచ్చటి స్థితిగతుల స్వయముగా చూచుటకును, జైలుల క్రమశిక్షణ కేవిధమగునభంగమును గలుగకుండ, ఖయిదీలను వారి ఆదరణను గురించి ప్రశ్నించి తెలిసికొనుటకు అధికారేతర ప్రేక్షకుల కధికార మొసగవలెననియు, నాజాబునందు దెలిపి, నాకుగూడ అట్టి సౌకర్యముల నొసగవలసిన దని కోరియుంటిని. ఆవిషయములను ప్రభుత్వమువారు గూడ అంగీకరించెదరని నమ్ముచున్నాను. అధికారేతర సభ్యులు పోర్టుబ్లెయిరునకు వెళ్లిచూచి వచ్చుటకు అనుమతి నొసగినయెడల రెండువిధముల ప్రయోజనకారి యగును. ప్రభుత్వమువారి నైతికనిగురించి ప్రజలలో నమ్మకము గలుగును. కారాగారములందలి పరిస్థితుల నభివృద్ధిచేయుట కధికారేతరులసలహాలను గూడ తీసుకొనుట కవకాశము లభించును. ఈదేశమునందలి కారాగారముల కధికారేతర ప్రేక్షకుల నియమించినప్పటినుండియు అధికారేతర సభ్యులు కారాగారపాలన నభివృద్ధిపరచుటకు చాలమంచి సలహాల నొసగియున్న విషయమును, అందువలన కారాగార పరిపాలనకు చాల అభివృద్ధిచెందిన విషయమును ప్రభుత్వమువా రంగీకరించితిరెదరు. నాకుసంపబడిన ఆక్షేపణలను ఆరోపణలను మీకు తెలుపచేయదను విషయమునకు మీ రనవసర ప్రాధాన్యము నొసగినటులున్నది. నే నాయోగోపణలను మీకు దెలియజేయుటవా వాటిని గురించి నేనే స్వయముగ విచారణను సాగింపవలెనను నుద్దేశముతోగాదు. బంధువులు వచ్చినపుడు సంభాషించుట కనుమతి నొసగుటలో గలుగుచున్న చిక్కులు, చదువుకొనుటకు సరియగు సౌకర్యములు లేకుండుట కొట్లలో వంటచేసుకొనుటకు గల ఇబ్బందులు మొదలగు, ఆరోపణలను ప్రభుత్వమువారికి దెలియచేయుటవలన ప్రయోజనము లేదను భావముచే నేను తెలుపలేదు.

కారాగార క్రమశిక్షణకు భంగకరమగు నేవిధమగు పనినిగాని చేయునుద్దేశము నాకేమాత్రమును లేదని తిరిగి రూఢిగా దెలుపుచున్నాను.

కనుక, ప్రభుత్వమువారు తమ నిర్ణయమును మార్చుకొని, పోర్టుబ్లెయిరునకు వెళ్లి కారాగారముల చూచివచ్చుట కవసరమగు అనుమతిని, సౌకర్యములను ఒసగెదరని నమ్ముచున్నాను.

ఇట్లు విశ్వసనీయుడు,

(సం) మోహనలాల్ సెక్సేనా.

VIII

సిమ్లా, మే 11:—

శ్రీ మోహన్‌లాల్ సెక్సేనాగారికి

ఆర్యా,

మే నెల 6-వ తేదీన మీరు వ్రాసిన జాబు అందినది. మీరు పోర్టు బ్లెయిరునకు వెళ్లదలచినది, అచ్చటి ఖయిదీల గావించిన ఏవో కొన్ని ఆరోపణల గురించి విచారణ చేయుటకు గాదనియు, అచ్చటి పరిస్థితులను చూచి తెలిసికొనగోరు నుద్దేశముతో, అధికారేతర ప్రేక్షకుని హోదాలో జనదలచితిరనియు మీ జాబువలన దెలియుచున్నది. అధికారేతర ప్రేక్షకుల నియమించు పద్ధతి వలన గలుగు ప్రయోజనములు ప్రభుత్వమువారికి దెలియక బోలేదు. పోర్టు బ్లెయిరు నందలి కారాగారమునకు అధికారేతర ప్రేక్షకుల నియమించు నుద్దేశము ప్రభుత్వమువారికిని గలదు. కాని అట్టి ప్రేక్షకుల నియమించుటకు కొన్ని చిక్కులు గలవు. అందుచే ఇంతవరకును నియమింపలేదు. ఏనను నే నీవిషయమును తిరిగి ఆలోచనలోనికి దెచ్చి, ప్రేక్షకుల నియమించుట కేర్పాటు లొనర్చు విషయమును పరిశీలించు చున్నాను. కాని అట్టి అధికారేతర ప్రేక్షక వర్గమునకు సభ్యుల నియమించు కార్యము, ఆయా కారాగారము పరిపాలనకు బాధ్యులగు అధికారులదిగాని ఇతరులదిగాదు. అంతియగాని, తమకు తామే ప్రేక్షకులను నియమించుకొను వ్యక్తులందరకును ప్రభుత్వమువారు అనుమతి నొసగజాలరు. కనుక ఈ పరిస్థితులలో, పోర్టు బ్లెయిరునకు వెళ్లుటకు మీ కనుమతి నొసగరాదని ప్రభుత్వమువారు గావించుకొనిన నిశ్చయమును మార్చుకొనుటకు వీలులేదు.

ఇట్లు విశ్వసనీయుడు

(సం) హెచ్. డి. క్రెయిక్.

IX

అమీనుద్దౌలా పార్కు, లక్నో, మే 17:—

భారతప్రభుత్వ దేశీయాంగ సభ్యునకు

ఆర్యా!

మే నెల 11వ తేదీన మీరువ్రాసినజాబు అందినది. తుట్టతుదకు, మీరు నేను చెప్పినవిషయముల నాలోచించి, విషయమును పునరాలోచించుమన్నందుల కెంతయు సంతసించితిని. పోర్టుబ్లెయిరునందలి కారాగారమునకు, అచిరకాలములోనే, అధికారేతర ప్రేక్షకవర్గమును నియమించెదరని ఆశించుచున్నాను.

మీయెత్తిపొడుపునకు సంతసించితిని. కాని, అధికారేతరప్రేక్షకుడు కారాగారమును చూడగోరుచో నాపలె, మీప్రభుత్వమువారి అనుమతినకు గనక్కర లేదను విషయమును మీరు తెలిసికొనియుండవలసినది. నేను స్వంతఖర్చులమీద వెళ్లెదనంటిని. అధికారేతరప్రేక్షకు డైనచో, స్వంత ఖర్చుమీద వెళ్లడు.

మీఅభిప్రాయము అస్పష్టముగ నున్నయెడల దేశశ్రేయస్సు కొరకు అన్యవిధముగ నిషేధింపవలసివచ్చినచోట భారతప్రభుత్వమువారి పరిపాలన యంగున్న ప్రతిసంస్థను స్వయముగ చూచి, దాని వ్యవహారరహస్యములను స్వయముగదెలిసికొనుటకు, భారతశాసనసభయందలి ప్రతిసభ్యునికిని అధికారము గలదని నాయభిప్రాయము. అందువలన, ప్రతిసంస్థయొక్క వ్యవహారమును సభ్యులు దెలిసికొనుటకును, ఆసంస్థలకు సంబంధించిన విషయములు శాసనసభలో చర్చకువచ్చినపుడు, ఎక్కువ సమర్థతతో పరిష్కరించుటకును వీలగును. అంతియగాక, తాము స్వయముగా ప్రత్యక్షముగ చూచిన విషయములను శాసనసభవారియెదుట నుంచుటకువీలగును.

ఇట్టి అవకాశముల నొసగకున్నచో, శాసనసభ్యుల కనుభావమోసపుచ్చుట చాలనులభమను విషయము నిజమే. కానిఅట్టిఅవకాశములు కొసగుటవలన ప్రభుత్వసభ్యుల కార్యభారము తగ్గిగూడ చాలనులభసాధ్యమగును.

అస్పృశ్యతానివారణసంఘ, ధర్మపాఠశాల, పొందూరు, విశాఖపట్నంజిల్లా.

మెట్రోపోలిటన్ కమిషనరు

సర్ పిలిప్ గేము

లండన్, జూన్ 5:—

మెట్రోపోలిటన్ కమిషనరుగ నవంబరు నెండటి లేదీనుండి క్రైంబర్డుగారి స్థానమున సర్ పిలిప్ గేముగారు నియమింపబడును. గేముగారు న్యాయవుత్వేల్సు గవర్నరుగ నున్నపుడు ల్యాంగుగారితో తగాదా పెట్టుకొనిరి. ల్యాంగుగారు సోషలిస్టు ప్రధానామాత్యుడు. ల్యాంగుగారు ఫెడరలు ప్రభుత్వమును ధిక్కరించెను. ప్రభుత్వఋణములను కొన్నిటిని ఆపుచేసెను పన్నులకార్యాలయమును మూసివేసెను. ఆ కార్యాలయపు సిబ్బందిని పంపిచేసెను. ల్యాంగుగారు రాడీకాలు నీయవలెనని గేముగారు తత్తరపుచేసిరి. ల్యాంగుగారు ఆతరువాత ఎన్నికలలో ఓడిపోయెను.

మాంచెస్టరు ప్రభుత్వ శిక్షరద్దగుట

లండను, జూను 5:—

క్రిమినలు అపీలు కోర్టువారు మాంచెస్టరు ప్రభుని శిక్షను రద్దుచేసిరి. జ్యూరికి విచారణసల్పిన న్యాయమూర్తి దోషారోపణమును సరిగా తెలుపలేదనియు, మాంచెస్టరు ప్రభుని సమాధానము తృప్తికరముగ తోచుచు జూరి ప్రభుని విడుదల చేయవచ్చునని దెలుపలేదనియు, అపీలు విచారించిన న్యాయమూర్తి ఆక్షేపించెను. మోసము చేయు ఉద్దేశ్యము కలదాయను విషయమును నిర్ణయింపవలెననెను. చివరకు ముద్దాయిశిక్షను రద్దుచేసిరి.

స్పెయిను విప్లవములో పాల్గొన్నవారికి శిక్ష

మ్యాడ్రిడ్, జూన్ 5:—

విప్లవములోపాల్గొన్న 7 గురు క్యాటలాను ప్రభుత్వాధికారులపై విధించిన 30 సంవత్సరముల శిక్షను ప్రభుత్వమువారు ఆమోదించిరి. 40 మంది అనుకూలురుగను, కాన్‌స్టిట్యూషనులు గ్యారంటీ సంఘమువారు ఓటు చేసిరి. (రూటరు)

స్టాకుమారకము

లండన్, జూను 5:—

ప్రాంసు రాజకీయము చిక్కు లేర్పడినను స్టాకు మారకము నెమ్మదిగా నున్నది. అమెరికా ఆర్థిక పరిస్థితులుకూడ స్టాకుమారకమును తొందరను కలుగజేయలేదు. పెంచిరాజకీయములను భయముతో కనిపెట్టి చూచుచున్నారు. ప్రాంసు అదిని తగ్గినను తరువాత పూడుకొనెను. (రూటరు)

కీ॥ శే॥ వాన్ విస్సెంజెక్ సేనాని

బెర్లిన్, జూను 5:—

యూరపుమహాసంగ్రామ సమయమున జర్మను దక్షిణసేనాధిపతిగ నుండిన వాన్ విస్సెంజెకు సేనాని 85-వ ఏట చనిపోయెను. (రూటరు)

జర్మన్ మతగురువుల విడుదల

జర్మనీలో అరెస్టుచేయబడిన 18 మతగురువులు రీచిదేశీయమంత్రి ప్రభుగారిచే విడుదలచేయబడిరి. (రూటరు)

కనుక, పోర్టుబ్లెయిరునకు వెళ్లి అందలి కారాగారమును చూచివచ్చు టకు, భారతశాసనసభ్యులలో నెవ్వరికిని ప్రభుత్వమువా రనుమతి నొసగరనియే నేను భావింపవచ్చునా?

ఈ యుత్తరప్రత్యుత్తరముల బహిరంగ మొనర్చుటకు మీ కేమైన ఆక్షేపణ లున్నచో దెలుపగోరెదను.

ఇట్లు విశ్వసనీయుడు

(సం) మోహన్‌లాల్ సెక్సేనా.

జాబులను ప్రకటించుటకు తన కాక్షేపణ లేదని, హోంమెంబరుగారు, సిమ్లానుండి మే 29-వ తేదీన సెక్సేనాగారికి జాబు వ్రాసిరి.

సిమ్లా కొండలలో ఖద్దరు ఉద్యమము

దీనబంధు ఆండ్రూస్‌గారి ప్రశంస

ఉన్నిపరిశ్రమను అభివృద్ధిపరుపవలసిన యావశ్యకత

సిమ్లా (బహా), జూన్ 2:—

సిమ్లా ఖాది భాండారు మేనేజరగు శ్రీయుత గిరిధరలాల్ పూరీగారికి దీనబంధు సి. ఎఫ్. ఆండ్రూస్ గారు ఈ క్రింది సందేశము నొసంగిరి.

సిమ్లాయందలి అఖిలభారత చరఖా సంఘమువారి ఖాదీభాండారును చూచి నేను పరమానందభరితుడనైతిని. సిమ్లా కొండలలో ఖద్దరు ఉద్యమవ్యాప్తికై ఈసంస్థ అత్యంత ప్రశంసనీయమగుకృషి కావించుచున్నది. సిమ్లా కొండలలో రాట్నములమీద వడికి చేతిమగ్గముల మీద నేయువారింకను చాలమందికలరు. మిల్లు బట్టలవలన ఈపరిశ్రమ నాశము కాకముందే దానిని అభివృద్ధి పరుచుట అత్యవసరము. రాట్నములపై వడుకుటయు, చేనుగ్గములమీద నేయుటయు లాభదాయకమగు విషయమును ప్రభుత్వ కేంద్రస్థానమగు సిమ్లాలో మనము స్పష్టపరుపవలెను. ఖద్దరు ఉద్యమమునకును రాజకీయములకును సంబంధము లేదనికూడ స్పష్టముచేయుట యావశ్యకము. ఈ రెండు విషయములలో జరుగుచుండినకృషి ప్రయోజనకారి యయ్యెనని నాయభిప్రాయము. నేను ఇదివరలో వచ్చిచూచినప్పటికిని యిప్పటికిని చాల అభివృద్ధి కనబడుచున్నది. అప్పటికంటె యిప్పుడు రకములు హెచ్చినవి. చలికాలములో సూట్లకు పనికివచ్చు వస్త్రములు యెక్కువైనవి. దీనిలో చాల భాగము కొండలలో మారుమూలస్థలములయందు తయారుచేయబడినది.

సిమ్లా ఖద్దరునిలయము అతివిశాలమగు కొండప్రాంతమునకు కేంద్రముగా నుండవలెనని నాకు స్పష్టమగుచున్నది. శాంతిసైనికులు చాలమంది దొరకుచో వారు కొండలలోని మారుమూలప్రదేశములకుబోయి అచ్చట భండారములను స్థాపించి అమ్మకమునకై గుడ్డను జను చేయవచ్చును. భారతదేశమునకు రాజధానినగరమగుబిల్లాలో ఖద్దరు ధరించువారు చాల తక్కువగా నున్నందుకు నాకు దుఃఖముగా నున్నది. ఖద్దరును ధరించుట దేశసేవచేయుట యనుభావము ప్రజలలో మెల్లమెల్లగాగాని వ్యాపింపదు. మ్యూనిసిపాలిటీలో పనిచేయుచున్నవారిని ఖద్దరు ధరించునట్లు ప్రోత్సహించియు, ప్రాథమిక పాఠశాలలో వడుకుట, నేయుట నేర్పియు సిమ్లా మునిసిపాలిటీవారు ఖద్దరుఉద్యమమునకు తోడ్పడవచ్చును.

భారతదేశమును ఒకఖండముగా నేను విచారించునప్పుడు ఒక విషయము నాసమాటిమాటికి స్ఫురించుచున్నది. మైదానములలో వడుకువారి, నేయువారి సంఖ్యకంటె కొండప్రదేశములలో వడుకునట్టియు, నేయునట్టియు వారి సంఖ్య చాలహెచ్చు. ఆసాములోను, సిమ్లాకు ఆవల కొండజిల్లాలలోను, ఇతర కొండప్రదేశములలోను ఈ విషయమును నేను గమనించితిని. హరిజనుల స్థితిని అభివృద్ధిపరుప జూచుచున్నట్లే ఈ కొండప్రజల ఆర్థికస్థితిని బాగుపరుచుటకు ప్రయత్నములు జరుగవలెను. ఆయా కొండప్రాంతములకు దగ్గరగా ఖాదీనిలయము లేక ఆశ్రమము స్థాపింపబడవలెను. ఇట్లు జరిగినచో కొండప్రజలు తయారుచేసిన గుడ్డమీద గ్రహింపబడి, వాని నమ్ముటకు యెక్కువ అవకాశములు కలుగును. మైదానప్రదేశములలో ప్రత్తి పడికించుటకు చేసిన కృషి కొండలలోనున్ని విషయమై చేయవచ్చును.

ఉత్తర హిందూస్థానమునందు చలియెక్కువ గనుక ముతక ప్రత్తి వస్త్రముల కంటె ఉన్ని ఉడుపులు చాల ఆరోగ్యకరమైనవి. వానిని సులభముగా సమృద్ధముచేసికొనవచ్చును. ఇంకా అనేక సుగుణములు ఉన్ని బట్టలకు కలవు. భారతదేశములో చలికాలమునకు కావలసిన ఉన్ని ఉడుపులన్నిటిని ఉత్తర హిందూస్థానమునందలి కొండ ప్రదేశములు తయారుచేసుకొనగలిగియుండవలెను. వ్యయసాయము సాగని దీర్ఘహేమంతమాసములలో ఉన్ని ఉడుపులను తయారు చేయుచో కొండజాతుల ఆర్థికస్థితి చాలవరకు బాగుపడగలదు. (అ. ప్రె.)

జపాను వైమానికుడు

కట్సుటోరనోగారు

రంగూన్, జూన్ 5:—

జపాను వైమానికుడు కట్సుటోరనోగారు బంగుకాక్‌కు విమానములో ప్రయాణము సాగించుచుండిరి. దారిలో టావాయిలో మకాము చేయుటకు క్రిందికి వాలుచుండగా విమానము చెడినది. వీరు నేలు రంగూను చేరిరి. విమానము మరమ్మతుచేయించుకొని మరలప్రయాణముసాగించెదరట. స్థానిక ప్రభుత్వమువారు జపాన్‌కాన్సలుకు తమ పరితాపమును తెలియజేసిరి. (అ. ప్రె.)

రివాల్వరుదొంగ పట్టునడుట

మద్రిపూరు, జూన్ 5:—

రివాల్వరు దొంగిలించి, పరారియైనయువకుని పోలీసువారు అరెస్టుచేసిరి. యువకుడు చెప్పిన ప్రకారమునుబట్టి అదనిలో నెవరగా భూమిలో రివాల్వరు దొరికినది. ఈ సందర్భమున 10 మందిని నిర్బంధమునందుంచిరి. (అ. ప్రె.)

సి. కేశవన్‌గారిపై రాజద్రోహనేరము

అరెస్టుచేయుటకు తిరువాన్కూరు సంస్థానమువారి అనుమతి

తిరువనంతపురము, జూన్ 6:—

యస్. యన్. పి. పి. యోగం కార్యదర్శి అగు సి. కేశవన్ బి. ఏ. బి. ఎల్. గారు తిరువాన్కూరు సంస్థానములోని బోడేజ్ చేరిలో యీమధ్య రాజద్రోహమును ప్రేరేపించునుపన్యసించి రనునేరము ఆరోపింపబడెను. వీరిని అరెస్టుచేయుటకు సంస్థానమువారు అనుమతి యొసంగిరి. క్విలన్ జిల్లా మేజిస్ట్రేటు విచారణ సలిపెదరు. (అ. ప్రె.)

మహామహోపాధ్యాయ అనంతకృష్ణ శాస్త్రిగారు

తిరుపతి దేవస్థాన కమిటీ 11,000 దావా

కలకత్తా, జూన్ 5:—

మహా మహోపాధ్యాయ అనంతకృష్ణశాస్త్రిగారు తిరుపతి దేవస్థానం కమిటీవారి కోరికనుపరించి సంస్కృత పుస్తకమును హిందీలోనికి తర్జుమా చేసిరి. ఇందులకు కమిటీ వారు శాస్త్రిగారికి రు 1000 మాత్రము యొసంగిరి. శాస్త్రిగారు కమిటీపై రు 11000 దావా చేసిరి. న్యాయమూర్తి రు 6500 లకు డిక్రీ యొసంగిరి. (అ. ప్రె. స్పె.)

తిరువాన్కూరు మహారాజుగారికి అభినందనములు

తిరువనంతపురము, జూన్ 6:—

తిరువాన్కూరు మహారాజుగారికి జి. సి. ఐ. ఇ. బిరుదు లభించినందున సంస్థానములోని ప్రముఖులు స్త్రీ పురుషు లనేకులు బహిరంగ సభలో అభినందన సందేశములు పంపిరి. భారతదేశమున వివిధ ప్రాంతముల నుండి మహారాజుగారికి అభినందనములు చేరినవి. 10 వ తేది ఉత్సవములు జరుపుటకు తగుసన్నాహము చేయుచున్నారు. (అ. ప్రె.)

విద్యుచ్ఛక్తితీగెల దొంగతనము

కలకత్తా, జూను 6:—

విద్యుచ్ఛక్తితీగెలను దొంగిలించిన నేరమునకు వైలేంద్రనాథ ముఖర్జీకి 2 సం॥, బాబూలాల్ చౌఖానికి 1 సం॥ల కఠినఖయిదు, రు 1000 లు జరిమానా లేక 6 నెలలు కఠినఖయిదు విధించిరి. మరి ఆరుగురికి మూడునెలలు మొదలు 12 నెలల వరకు కఠినఖయిదు విధించిరి. నలుగురిని విడుదల చేసిరి. (అ. ప్రె.)

మద్రాసుశాసనసభ ఆగస్టుసమావేశము

ఊదకమండలము, జూన్ 5:—

మద్రాసు శాసనసభ ఆగస్టు 5వ తేది ప్రారంభమగును. అనధికారతీర్మానమునకు జూలై 22 తేది చిత్తుచట్టములకు 29 తేది బాలెట్ వేయుదురు. అనధికారతీర్మానములను చిత్తుచట్టములను చర్చించుటకు గవర్నరు కొన్నిదినములను ప్రత్యేకించెదరు. మద్రాసు నగర మునిసిపలు చిత్తుచట్టముపై సెలెక్టు కమిటీవారి రిపోర్టు సభవారి కందజేయబడినచో సుమారు 15 దినములు దీనిపై చర్చ జరుగునని తెలియుచున్నది. (స్వ. వి.)

ఉద్యోగమార్పులు

ఊదకమండలము, జూన్ 6:—

తాలిద్దారు యం. యస్. జగన్నాయకులు నాయుడుగారిని నెల్లూరు తాలూకాకు డిప్యూటీ కలెక్టరుగా నియమించిరి. మహమ్మదు హుసేయిన్ సాహెబుగారిని తంజావూరు కలెక్టరు ఆంతరంగిక సహాయునిగా నియమించిరి. యస్. జి. గ్రిజ్‌గారిని రామ్నాడు డిప్యూటీ కలెక్టరుగా నియమించిరి.

వల్లపల్లిరావు, పి. వి. కృష్ణయ్యచౌదరి, సి. కన్‌హిరామన్, అలమేలు మంగతాయారమ్మాల్ గార్లతో గవర్నరు సంభాషించిరి. (స్వ. వి.)

బ్రిటిషుమంత్రివర్గపు తేర్పాటు

హోరుగారు విదేశాంగమంత్రి?

ఇండియామంత్రి జెట్లాండుప్రభువు?

లండన్, జూన్ 5:—

ఇటీవల విదేశాంగకార్యవహారములందు హోరుగారు శ్రేష్ఠమగ ఆసక్తిని వెల్లడించిరి. అందుచేతనే గాబోలు విదేశాంగమంత్రిగ సైమనుగారి స్థానమున హోరుగారును హోరుగారి స్థానమున జెట్లాండుప్రభువు ఇండియామంత్రిగ నియమించబడుదురనుకొనుచున్నారు. ఈడెన్‌గారు ముఖ్యస్థానమునే ఆక్రమించెదరట. కాని అదేదియో ఇంతవరకు తెలియదు. (రూటరు)

Printed & Published by K. Nageswara Rao, at Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, G. T., Madras:— EditorK. Nageswara Rao.